# మేడ గదిలోనున్న వారి హృదయాల స్థితి వలే మాకు కూడా ప్రార్థించుట నేర్పించండి - ప్రభువా (3వ అధ్యా॥)

***లూకా: 11: 1-8 ఆయన యొక చోట ప్రార్థన చేయుచుండెను. ప్రార్థిన చాలించిన తరువాత ఆయన శిష్యులలో ఒకడు ప్రభువా, యోహాను తన శిష్యులకు నేర్పినట్టుగా మాకును ప్రార్థనచేయ నేర్పుమని ఆయన నడిగెను. అందుకాయన - మీరు ప్రార్థన చేయునప్పుడు- తండ్రీ, నీ నామము పరిశుద్ధపరచబడును గాక, నీ రాజ్యము వచ్చును గాక, మాకు కావలసిన అనుదినాహారము దినదినము మాకు దయచేయుము; మేము మాకచ్చియున్న ప్రతి వానిని క్షమించుచున్నాము గనుక మా పాపములను క్షమించుము; మమ్మును శోధనలోనికి తేకుము అని పలుకుడని వారితో చెప్పెను.***

మరియు ఆయన వారితో ఇట్లనెను- మీలో ఎవనికైన ఒక స్నేహితుండగా అతడు అర్ధరాత్రి వేళ ఆ స్నేహితుని యొద్దకు వెళ్లి- స్నేహితుడా, నాకు మూడు రొట్టెలు బదులిమ్ము; నా స్నేహితుడు ప్రయాణము చేయుచు మార్గములో నా యొద్దకు వచ్చియున్నాడు; అతనికి పెట్టుటకు నా యొద్ద ఏమియు లేదని అతనితో చెప్పిన యెడల

అదియే వీడని పట్టుదల, ఎందుచేతననగా అడుగుటలో మనం విసుగక ఉన్నచో, అతడు లేచి, అవసరతలోనున్న వారికి ఇస్తాడు.

***లూకా: 11: 9-13 అలువలె మీరును అడుగుడి, మీ కియ్యబడును; వెదకుడి మీకు దొరుకును; తట్టుడి, మీకు తీయబడును. అడుగు ప్రతివానికియ్యబడును, వెదకువానికి దొరకును, తట్టువానికి తీయబడునని మీతో చెప్పుచున్నాను. మీలో తండ్రియైనవాడు తన కుమారుడు చేపనడిగితే చేపకు ప్రతిగా పాము నిచ్చునా? గుడ్డునడిగితే తేలు నిచ్చునా? కాబట్టి మీరు చెడ్డవారైయుండియు, మీ పిల్లలకు మంచి యీవులనియ్య నెరిగియుండగా పరలోకమందున్న మీ తండ్రి తన్ను అడుగువారికి పరిశుద్ధాత్మను ఎంతో నిశ్చయముగా అనుగ్రహించుననెను.***

## సరియైన వైఖరి: కుమ్మరింపును పొందుకొనుటకు నిరాశ

ఇప్పుడు మీరు వినబోవుచున్నదేమనగా, ఇది మేడగదిలోనున్న వారి యొక్క హృదయాల స్థితి లాంటి వర్తమానమునే వినబోవుచున్నారు. ప్రతీ ఒక్క వ్యక్తి యొక్క హృదయం కూడా అటువంటి మేడగదిలోని స్థితిలోనికే వెళ్లి (ఆత్మ సంబంధముగా) ఆ యొక్క పరిశుద్ధాత్మ యొక్క గొప్ప కుమ్మరింపును పొందుకొనవల్సియున్నది.

అపొ॥ కార్యములు 2వ॥ అధ్యా॥ లో లేఖనము చెప్పుచున్నదేమనగా మేడగదిలోనున్న వారంతా ఏక హృదయం, ఏక మనస్సుతోనే వుంటుండగా వారు పరిశుద్ధాత్మ యొక్క కుమ్మరింపును పొందుకొని యున్నారు.

అపొ॥ 2వ అధ్యాయంలో లేఖనము చెప్పుచున్నదేమనగా వారందరూ ఏక మనస్సుతో, ఏక హృదయంతో ఉన్నారని. పిమ్మట వారి యొక్క ఐక్యత పరిశుద్ధాత్మ కుమ్మరింపునకు దోహదపడినది. వారు పరిపూర్ణ ఐక్యతతో ప్రభువుకు లోబడ్డారు. ఆ మేడగదిలోనికి అందరూ వెళ్లి వారికి వాగ్దానం చేయబడిన ఆ శక్తిని గూర్చి, దీవెనను గూర్చి అది వచ్చు వరకు విశ్వాసముతో దేవుని స్తుతిస్తూ వచ్చారు. నీవును అదే రీతిగా నీ యొక్క ఆశీర్వాదం కొరకు మరియు నీ యొక్క స్వస్థత కొరకు లేదా ప్రభువుతో మీ యొక్క విన్నపము కొరకు అది నెరవేరు వరకు దేవునిని ఆ రీతిగా అడుగవల్సియున్నావు.

అయితే మనకొక గొప్ప వాగ్దానం ఉన్నది, ఈ యొక్క చిన్న పాఠము, నేను నిరీక్షిస్తున్నది ఏమనగా మనము ప్రభువుని ఏ రీతిగా సమీపించవలెనో ఈ చిన్న పాఠము మనకు సామాన్యముగానైనా బోధిస్తుందని ఆశిస్తున్నాను. ఈ యొక్క చిన్న ప్రోత్సాహము అనేది మీరు పరిశుద్ధాత్మ కుమ్మరింపును పొందుకొనటానికి ప్రభువును ఏ రీతిగా సరైన వైఖరితో వ్యవహరించవలెనో దోహదం చేస్తుంది. అయితే మనకు ఇప్పుడు ఇవ్వబడిన ఈ యొక్క కొంచెము పరిశుద్ధాత్మ మీదకు అతి త్వరలో వారి కంటే ఎక్కువ కొలతలో మరి యొక పరిశుద్ధాత్మ కుమ్మరింపు ద్వారా రాబోవుచున్నది.

పరిశుద్ధాత్మ యొక్క కుమ్మరింపు అని నేను చెప్పుచున్నప్పుడు దాని యొక్క అర్థమేమనగా తల రాయిని గూర్చి నేను మాట్లాడుచున్నానని. <u>మీరు మీ యొక్క పరిపూర్ణ మానవుని స్వరూపము అనే వర్తమానమును ఒక్కసారి పరిశీలించండి. అచ్చట ప్రవక్త తలరాయి వద్ద "ప్రేమ, పరిశుద్ధాత్మ, యేసు" అనే మాటలను ఉంచాడు.</u> అదియే దేవుని యొక్క సర్వ

సంపూర్ణత మన మీదకి రాబోవుచున్నది. ఎందుచేతననగా ప్రవక్త దానిని ఒక బస్సు టికెట్‌తో పోల్చారు. అదియే గురుతు అని చెప్పారు. పిమ్మట ఆ గురుతు అనగా రక్తము అని చెప్పారు. పిమ్మట ఆ గురుతే పరిశుద్ధాత్మ అని చెప్పుచూ ముగించాడు. ఆ గురుతు అనే వర్తమానము ఉదయకాలమున బోధించిన పిమ్మట అదే రోజు సాయంకాలమున నిరాశ/నిస్పృహ అనే వర్తమానమును బోధించాడు. ఆ వర్తమానమును బోధించుటలో గల ప్రవక్త యొక్క ఉద్దేశ్యం ఏమనగా నిరాశతో మనమంతా ఆ యొక్క గురుతు లేక ఆనవాలను పొందుకొనవలెనని.

ఆ విషయమును గూర్చి యేసు కూడా ఒక ఉపమానము ద్వారా చెప్పారు. ఆ యొక్క విషయమును ఆయన ప్రభువు నేర్పిన ప్రార్థనలో ఇలా ఇమిడ్చారు. గమనించారా. ఎందుకనగా ప్రభువు నేర్పిన ప్రార్థనలో మొదటిలోనే “నీ రాజ్యం వచ్చును గాక” అనే విషయాన్ని చెప్పారు. అయితే ఇచ్చట కూర్చొని దేవుని వాక్యం వినుచున్న మనమందరమూ దేవుని రాజ్యము అనగా వారు పెంతుకోస్తు దినమున పొందుకున్న పరిశుద్ధాత్మ కుమ్మరింపే అని ఒప్పించబడ్డాము.

## దేవుని రాజ్యము పెంతుకోస్తు వద్ద శక్తితో వచ్చిన పరిశుద్ధాత్మ బాప్తిస్మము:

**ప్రవక్త మాట:** 187- 293, ఆయన చెప్పెను “ నీవు సీమోనువు మరియు నేను నీకు పరలోకపు రాజ్యపు తాళపు చెవులను ఇచ్చెదను. పరలోక రాజ్యము అనగా ఏమిటి? పరిశుద్ధాత్మయే. బైబిలు చెప్పినదేమనగా “దేవుని రాజ్యము మీలోనే ఉన్నది”... నా భావము ఏమనగా దేవుని రాజ్యము, ఇప్పుడు ఆయన చెప్పెను ఇచ్చట నిల్చొన్న వారిలో కొంతమంది దేవుని రాజ్యము శక్తితో వచ్చినంత వరకు మరణించరని మీతో చెప్పుచున్నాను. అనగా అప్పటి నుండి కొన్ని దినములు తర్వాత పెంతుకోస్తు వరకు. చూచారా?... చెప్పెను, దేవుని రాజ్యము శక్తితో వచ్చు వరకు ఇచ్చట ఉన్న మీలో కొంతమంది మరణము చూడరని ఆయన చెప్పెను... ఇప్పుడు ఆయన చెప్పెను, “పేతురు, నేను నీకు దేవుని రాజ్యపు తాళపు చెవులను ఇచ్చెదను.” మరో మాటలో చెప్పాలంటే పరిశుద్ధాత్మను అని అర్ధం. నీవు భూమి మీద దేనిని బంధించెదవో నేను దానిని పరలోకంలో బంధించెదను... ఆయన శిలువ వేయబడ్డారు, మరణించారు, తిరిగి లేచారు, భూమి మీద 40 దినములు మనుష్యులకు కనిపించారు మరియు పరలోకమునకు ఆరోహణమయ్యారు, వెళ్లే ముందుగా పైనుండి శక్తి పొందువరకు మీరు వేచి ఉ ఒడండి అని చెప్పి వెళ్లారు; ఆ సమయంలో తండ్రి వారికి ఆత్మ సంబంధమై రాజ్యమును పునరుద్ధరించబోవుచున్నాడు గనుక. పిమ్మట వారు 10 రాత్రులు మరియు 10 పగళ్లు వేచియున్నారు. అప్పుడు ఒకరోజు ఆకస్మాత్తుగా పరిశుద్ధాత్మ బాప్తిస్మము (దేవుని రాజ్యము) వారి మీదకి శక్తితో వచ్చినది. అది నిజమేనా? (మృగము యొక్క ముద్ర ప్ర&జ 54-05-15).

## రాజ్యము పెంతుకోస్తు దినమున శక్తి యొక్క సంపూర్ణతతో దిగివచ్చినది:

**ప్రవక్త మాట:** E- 96 నేను నమ్ముచున్నదేమనగా యేసు క్రీస్తు మత్తయి సువార్త 16వ అధ్యాయములో ఇలా చెప్పాడు, “పరలోక రాజ్యమునకు తాళపు చెవులు నేను నీకు ఇచ్చెదను”... అదియే పెంతుకోస్తు దినము దేవుని యొక్క రాజ్యము దాని యొక్క శక్తి మరియు సంపూర్ణతతో రావటం... మీరు దానిని నమ్ముచున్నారా? (ఆయన స్వరమును వినుడి, 58-10-05 ఉ॥).

ప్రభువు యొక్క ప్రార్థన గూర్చి యేసు శిష్యులకు ఎలా ప్రార్థించాలో నేర్పించిన పిమ్మట ఈ యొక్క ఉపమానము ఆయన వారికి బోధించెను. కావున ఈ యొక్క ఉపమానము (లూకా 11: 1-8) అనేది ఆ యొక్క ప్రార్థనతో ముడిపడి ఉన్నది. అవునండీ, ఆ యొక్క చిన్న ఉపమానమును ఉంచిన తీరును నేను ఎంతో ప్రేమిస్తున్నాను. మధ్య రాత్రిలో వచ్చి తలుపు తట్టుచున్న ఒక అతిథిని గూర్చి మాట్లాడుచున్నాడు. అతని ముందు ఏమీ ఉంచుకొనక ఆ అతిథి ఆ రాత్రి వేళ సమయంలో తన వేరే స్నేహితుని వద్దకు వెళ్లి, ఆయన ఇలా చెప్పుచున్నాడు, “అయ్యా, నా మాట వినండి, చాలా సుదూరం నుండి వచ్చిన ఒక స్నేహితుడు నాకున్నాడు. ఆయన ముందు నేను ఏమీ ఉంచలేదు. అయితే నీవు లేచి దయచేసి నాకు మూడు రొట్టెలు ఇమ్ము. అయితే ఆ లోపల వ్యక్తి తన దుప్పటి లోపలికి తన కాలు ముడుచుకొని ఇలా చెప్పెను. అయ్యా, నా పరుపు మీద నా పిల్లలు పండుకొని యున్నారు! నేను ఎలా అచ్చటకు వచ్చి నీకు ఇవ్వగలను?

అయితే అచ్చట యేసు చెప్పినదేమనగా ఆ లోపల వ్యక్తి లేచి, వచ్చి రొట్టెలు ఇవ్వకపోయినప్పటికీ ఆ బయట వ్యక్తి ప్రతీ సారీ వీడని పట్టుదలతో తలుపు తడుతూ అతనిని నిద్ర పోనియ్యకుండుట చేత అయినా సరే అతడు లేచి ఇచ్చును గదా. ప్రియులారా అచ్చట నేను ఊహిస్తున్నదేమనగా ఆ మనిషి బయట నిలువబడి ఇలా అడిగి ఉండేవాడు “నీ వద్ద ఆహారం ఉన్నదని నేనెరుగుదును! నా వద్ద లేదు అని అవతల వ్యక్తి చెప్పినప్పటికీ అతడు తన తలను ఊపి మరల మరలా

ఇలా అనేవాడు. "స్నేహితుడా నేను ఇచ్చట వేచియున్నాను, నాకు రొట్టెలు ఇమ్ము." చూచారా ఆ యొక్క మనిషి ఎంత పట్టుదలతో యున్నాడు!

ఆ యొక్క చిన్న ఉపమానమును చెప్పుటలో యేసు ఉద్ధేశ్యం ఏమనగా మనమంతా ఆయన యొక్క పరిశుద్ధాత్మ గూర్చి విసుగక, పట్టుదలతో అడుగవలెనని అర్ధం. కావున ఈ యొక్క విషయము దేవుని ప్రవక్త చెప్పిన నిరాశ లేక నిస్పృహ అనే వర్తమానమునకు ఎంతగా సరిపోవుచున్నదో చూచారా!

**<u>ప్రవక్త మాట:</u> "మనము నిరాశలోనికి వెళ్లాలి లేనిచో నశిస్తాము!" (నిరాశ 63-09-01 సా॥).**

ప్రవక్త బ్రాన్‌హాం గారి కంటే ముందుగానే "నిరాశ" అనే వర్తమానమును యేసు బోధించాడు. ఎందుకనగా ఆయొక్క ఉపమానంలో ఆయన చెప్పుచున్నది ఏమనగా, "మీకు పరిశుద్ధాత్మ కావాలన్నచో అప్పుడు మీరు నిరాశతో అడుగవల్సియున్నారు! "అవునండీ, దాని యొక్క మొత్తం భావం అదే. ఆ యొక్క దేవుని రాజ్యం నీకు కావాలన్నచో దాని కొరకు నీవు నిరాశపడి అడుగవల్సియున్నావు. దాని కొరకు నీవు వీడని పట్టుదల కల్గియుండాలి. లూకా 11: 9-13లో దీనిని గూర్చి మరియొక ఉపమానము యేసు బోధించాడు అదేమనగా పరిశుద్ధాత్మ కొరకు, నిత్యజీవము కొరకు మీరు తట్టుడి అది మీకు తీయబడును. వెదుకుడి మీకు దొరుకును "అడుగుడి మీకు ఇవ్వబడును." మరో మాటలో చెప్పాలంటే "నేను పాపము లేని దేవుని కుమారుడును, మీరు చెడ్డవారు. మీరు బాప్తిస్మము తీసుకున్నప్పటికీ మీరు చెడ్డవారు. మీరు మంచి క్రైస్తవ జీవితం జీవించటానికి ప్రయత్నించుచున్నప్పటికీ మీరు చెడ్డవారు కావున మీ యొక్క కుమారుడు మిమ్ములను రొట్టెను అడిగితే మీరు రాతిని తెచ్చి మరియు ఆ రాతిని భోజన బల్లపై ఉంచి వెన్నతో ఈ రాతిని తిను అని చెప్తారా? NO! మీ పిల్లవాడు మిమ్ములను ఒక చేపకోసం అడిగితే మీరు ఒక పామును తీసుకుని భోజనపు బల్లపైన ఉంచి దానిని తిను అని చెప్పెదరా?". ఆయన చెప్పెను, మీరు అలా చేయరు. మీ పిల్లవాడు మిమ్ములను ఒక గుడ్డు అడిగితే మీరు తేలును ఇస్తారా? కావున యేసు చెప్పినదేమనగా మీరు చెడ్డవారై ఉండియూ మీ పిల్లలకు చెడ్డవాటిని ఇవ్వనపుడు, మీ పరలోకపు తండ్రి ఎంతో మంచివాడై యుండి మీకు మంచి దానిని అనగా పరిశుద్ధాత్మను అడిగినపుడు ఆయన ఎంతో నిశ్చయముగా దానిని మీకు అనుగ్రహించును గదా.

కావున నేను ఇప్పుడు మీకు చెప్పాలనుకుంటున్న విషయమేమనగా, మనము గోడ మీద కుండీలో ఉన్న పుష్పములు వలె అలా ఉండి, మంచిది, ఆ గురుతు వచ్చుచున్నది అని అనుకున్నచో... లేదా, అది నా మీదకు రాకపోయినచో బహుశా నేను ఎన్నికలో లేనేమో, కావున ఆ గురుతు నా మీదకు రాలేదు అని మీరు ఆలోచించినచో, స్నేహితులారా, దేవుని సంఘములో అటువంటి వైఖరితో కూర్చున్నచో అప్పుడు అది మీలోనున్న వైఖరి అని మీకు తెలియునా? ఎందుచేతననగా నీవు ఇచ్చటకు వచ్చినప్పుడు నీవు ఒక దేవుని కుమారుడువు మరియు కుమార్తెవు అని రావలయును. మరియు నీవు నీ యొక్క తండ్రియొద్దకు వచ్చుచున్నానని భావించవలెను. ఎందుకనగా యేసు ఈ ఉపమానంలో చెప్పుచున్నది ఏమనగా భౌతికమైన తండ్రిని ఆత్మ సంబంధమైన తండ్రికి పోల్చుచున్నాడు.

ఈ ఉపమాన భావమేమనగా మనము మన యొక్క పరలోకపు తండ్రిని గురుతు (పరిశుద్ధాత్మ కుమ్మరింపు)ను కావలెనని అడిగినచో మన పరలోకపు తండ్రి దానికి బదులుగా ఒక రాతిని ఇస్తారా? మనం మన తండ్రిని పరిశుద్ధాత్మను ఇమ్మని అడిగితే ఆయన మనకొక సర్పమును ఇస్తారా? కావున కుమ్మరింపును గూర్చి ఆయనను అడిగినపుడు అతడు మనకు తేలును ఇవ్వడు గదా. ఆయన నీకు తేలును ఇస్తాడా అని ఎవరైనా అనుకొనుచున్నారా? అయితే చూడండి, కొంతమంది ప్రజలు దేవుని సంఘములో కూర్చొని తేలు వచ్చి వారిని కుట్టి చంపుతుందేమోనని కూడా ఆశించేవారున్నారు. అవునండీ, వారు ఆ గురుతును పొందుకొనలేరనే నిశ్చయతను కల్గియున్నారు. ప్రభువు యొక్క ఆశీర్వాదమును పొందుకొనుటకు కూడా వారు ఎంతో దుష్టులుగా నున్నారని వారికి తెలియును అది ఒక చెడ్డ ప్రవర్తన వైఖరి. కొంతమంది దేవుని సంఘములోనే కూర్చుంటూ వారు బుద్ధిలేని కన్యకలు అని వారికి వారే తలంచుకొనుచున్నారు.

స్నేహితులారా, ప్రభువు మన యొక్క విశ్వాసమును ఇచ్చట ప్రోత్సాహించుచున్నారు. ఆ ప్రభువు ఈ మాదిరిలన్నియు చెప్పుటలోగల ఒకే ఒక ఉద్దేశ్యం మనము ప్రభువును గురుతు (పరిశుద్ధాత్మ)ను అడిగినచో ఖచ్చితముగా దానిని పొందుకుంటాము. మీరు నిత్యజీవము కొరకు ప్రభువుని అడిగినచో దానిని మీరు పొందుకొంటారు. ప్రత్యక్షత కోసం ప్రభువుని మీరు అడిగినచో దానిని మీరు పొందుకుంటారు. స్వస్థత కోసం మీరు ప్రభువుని అడిగినచో దానిని మీరు పొందుకుంటారు! అది అంతే, ఓ, నిజమండీ! ఎంతమంది దానిని ఇష్టపడతారు? నేను దానిని ప్రేమిస్తాను!

## <u>ప్రభువు నేర్పిన ప్రార్ధన కుమ్మరింపుతోను మరియు దేవుని రాజ్యంతోను ముడిపడియున్నది.</u>

ఓ, ప్రభువు ఈ విషయమును చాలా సామాన్యముగాను, చాలా లోతుగా బోధించుచున్నారు! ప్రభువు తాను నేర్పించిన ప్రార్ధనను ఆ యొక్క ఉపమానముతో ముడిపెట్టినట్లుగా శిష్యులు బహుశా గ్రహించివుండవచ్చును. పరలోక ప్రార్ధన గూర్చి చెప్పిన వెంటనే ప్రభువు ఆ ఉపమానమును ఎందుకు చెప్పాడు? ఎందుకనగా అది దానితో ముడిపడి ఉన్నది. ఆయన చెప్పినదేమనగా మీరు ప్రార్ధించినచో దానిని పొందుకుంటారు. అని చెప్పెను, తట్టుడి అది తీయబడును. నేను చెప్పిన ప్రార్ధనను మీరు చెప్పండి. అనగా కేవలం ప్రార్ధన చేయండి అది మీకు అనుగ్రహింపబడును అని ఆయన చెప్పాడు.

ప్రార్ధన అనగా ప్రభువుకు ఒక దానిని విన్నవించుట. నేను మీకు విన్నవిస్తున్నాను కావున నాకు అది ఇవ్వండి లేక ఇది ఇవ్వండి అని కొంతమంది అడుగుట మీరు వింటూ ఉంటారు. నేను నీకు విన్నవిస్తున్నాను అనగా ఒక విజ్ఞాపన. కావున ప్రభువుకు మనము చేయు ప్రార్ధన ఒక విన్నపముగానున్నది. అయితే ఆరాధన మరియు స్తుతులు- అనేవి ఆయన చేసిన మేలులకు కృతజ్ఞతా స్తుతులు చెల్లించటం అని అర్ధము. కొన్నిసార్లు ఎంతోకాలం క్రిందట మీరు విన్నపించిన దానిని తర్వాత పొందుకుంటారు. అటు తర్వాత స్తుతులు మరియు వందనాలు చెల్లిస్తుంటారు. అయితే అదే రీతిగా మేడగదిలోనున్న వారు కూడా వారంతా గురుతు అదే దీవెన కొరకు ఇది ఇంకా వారి మీదకి రానప్పటికీ వారు దేవునిని స్తుతిస్తూ ఉన్నారు. పిమ్మట వారు దానిని పొందుకున్నారు. అది ఎలా ఉన్నదనగా, ***"విశ్వాసము అనునది నిరీక్షింపబడు వాటి యొక్క నిజ స్వరూపము అదృశ్యమైనవి ఉన్నవనుటకు ఋజువైయున్నది".*** కావున నీవు ఒక దీవెన కొరకు నిరీక్షిస్తున్నాను. ఆ దీవెన దేవుని నుండి ఇంకా రాలేదు గానీ నీకు అది ఇది వరకే వచ్చినదని అనుకున్నట్లుగా భావిస్తూ దేవునిని స్తుతించాలి. అప్పుడు ప్రభువు ఆ యొక్క విశ్వాసమును గౌరవిస్తాడు.

ఈ కథ లూకా 11వ అధ్యా॥లో ప్రారంభమగుచున్నది. ప్రభువు ఇచ్చట ఒక ప్రార్ధన చేసారు. మరియు నేను ఊహిస్తున్నదేమనగా ప్రభువు చేసిన ప్రార్ధన ఆత్మావేశముగా ఉండుట చేత శిష్యులలో ఒక శిష్యుడు ప్రభువు వైపు తిరిగి ప్రభువా ప్రార్ధించుట ఎలా మాకు నేర్పుము అని అడిగాడు అది అద్భుతముగా లేదా? "యోహాను తన శిష్యుడికి ఏ రీతిగానైతే బోధించాడో, ప్రార్ధించుట ఎలాగో మాకు నేర్పించండి ప్రభువా." అయితే ఇప్పుడు అది ఒక పరిహాస్యపు ప్రశ్న కాదు. ప్రేక్షకులలో కొందరు ఎలా ప్రార్ధన చేయాలో నాకు తెలియదు గనుక సహో॥ బ్రూస్ గారు నాకు ప్రార్ధన నేర్పించండి. అని అడుగుతుంటారు. అయితే అది ఎగతాళి ప్రశ్న అని నేను అనుకోవటం లేదు. ఎందుకనగా ఆ ప్రశ్న కోసం యేసు ఆ మనిషిని గద్దించలేదు, లేదండి. వెనువెంటనే యేసు వెళ్లి ప్రార్ధించుట ఎలానో నేర్పించాడు. కావున ప్రార్ధించుటకు సరైన మార్గం ఉన్నది మరియు తప్పుడు మార్గమున్నది. సరిగ్గా సమీపించుచున్నది మరియు తప్పుగా సమీపించుటున్నది. ఒక వేళ మీరు తప్పుగా సమీపిస్తూ మీరు వెదుకచున్న దాని గూర్చి అడిగినచో అప్పుడు మీరు దానిని పొందుకొనలేరు. ఎందుకనగా మీరు తప్పుగా దేవునిని సమీపించారు గనుక.

ఇప్పుడు, అది దేవుని ప్రవక్త యొక్క జీవితంలో నెరవేరినది. అతడు ఒక చోట, ఒక సారి ఒక అమ్మాయిని కలిసాడు. బహుశ ఆమె వేరే దేశస్థురాలు అని నేననుకుంటున్నాను. అయితే ఈ దేశంలో అది సరిగానే ఉండవచ్చు. అయితే ఆ కథ తర్వాత మనము తెలుసుకొనినది ఏమనగా ఆమె ఒక అనాధ, బీదరాలు మరియు నిత్యజీవము గూర్చి ఏమీ తెలియని వ్యక్తి, సువార్త ఎరుగని వ్యక్తి. అయితే ప్రవక్త ఆమెకు ప్రార్ధించుట నేర్పించాడు. ఆమెకు ప్రవక్త నేర్పించిన ప్రార్ధన ఏమిటో మీకు తెలుసా? "ప్రభువా నన్ను రక్షించండి అని" అది మాత్రమే. "ప్రభువా నన్ను రక్షించండి" అయితే సహో॥ బ్రాన్‌హాం గారు మరల కొన్ని దినములు అయిన తర్వాత అచ్చటకు వెళ్లినప్పుడు ఆమె రక్షించబడినది!

మన పిల్లలకు నేర్పించుటకు అది ఒక అద్భుతమైన ప్రార్ధన కాదా? ఎందుకనగా ఇచ్చట మనము చెప్పుచున్న అన్ని విషయాలు వారికి అర్ధంకాకపోవచ్చు. ఎందుకనగా కొన్నిసార్లు వారి మనసులు అనేవి ఆటలు, పాటలు మీద ఉంటాయి. మరి కొంతమంది పిల్లలు అయితే ఎల్లప్పుడూ ఆటలు గూర్చే ఆలోచిస్తూ ఉంటారు. కొంతమంది పిల్లలు ఎళ్లవేళలా ఉదయం నుండి రాత్రి వరకు ఆటలు గూర్చే ఆలోచిస్తుంటారు. అయితే మీరు దానిని గమనించవలసియున్నారు (లేక నియంత్రణ చేయవలసియున్నారు) మీరు వారికి కొన్ని విషయములను బోధించవలసియున్నారు. ఎందుకనగా వారు దేవుని గృహంలో కూర్చున్నప్పుడు కూడా, వారి యొక్క మనసులు ఎల్లప్పుడూ ఆటల మీదే ఉంటాయి, మరియు వారి దేవుని

యొక్క జీవ వాక్యములు అప్పుడు వారికి తెలియజేయాలి, ఆ యొక్క చిన్న ప్రార్థనను మీ పిల్లలకు నేర్పించటానికి మీరు కొంత సమయాన్ని కేటాయించవలసియున్నారు ఎందుకనగా మహా గొప్ప ఏలియా ప్రవక్తే (WMB) ఆ విధముగా చేసాడు. "ప్రభువా, నన్ను రక్షించు" అనే ఆ యొక్క చిన్న విషయమును మన పిల్లల హృదయములోనికి మనము ప్రవేశపెట్టినచో అది ఎంత సామాన్యముగా ఉంటుంది. ఇది ఒక చిన్నపిల్లవాడు అర్థం చేసుకొనలేడా మరియు ఒక చిన్న బిడ్డ ఎలా ఆలోచిస్తుంది? అవును, ఎందుచేతననగా ఒక సుదీర్ఘ ప్రార్థన చేసినచో, మధ్యలోనే ఒక కన్ను తెరుస్తారు. ఒకవేళ అతడు ఒక కన్ను తెరవనిచో తన యొక్క చేతివేళ్ల గుండానైనా తొంగిచూస్తాడు.

దేవుని యొక్క ప్రవక్త చెప్పినదేమనగా, ఒక చిన్న పాప ఒక చిన్న ప్రార్థనను చేయగలదు మరియు, "ప్రభువా, నన్ను రక్షించు" అనే విషయమును గుర్తుంచుకోగలదు. కొంతకాలము తరువాత ఆ చిన్న పాప రక్షింపబడుతుంది ఎందుచేతననగా ఆమె ఆ యొక్క ప్రార్థనను ప్రభువు ముందు యథార్థముగా మరియు నిజాయితీగా చేసియున్నది గనుక ఆమె దానిని నమ్మియున్నది. ఆమె ఆ యొక్క ప్రార్థనను ఎంతకాలము కొనసాగించినదో నాకు తెలియదు గాని దేవుని ప్రవక్త చెప్పినదేమనగా, ఆయన అచ్చట నుండి వెళ్లిపోయిన తరువాత ఆమె రక్షించబడినదని! అది ఎంతో అద్భుతమని నేను మీకు చెప్పుచున్నాను; అది చాలా మధురమైనది! అది ఎచ్చట చదివానో నాకు గుర్తులేదుగాని, బహుశా దానిని నేను సహో॥ బ్రాన్‌హాం గారితో తిరిగిన ఒక సేవకుని ద్వారా వినినట్లున్నాను అయితే ఆ కథను నేను నమ్ముచున్నాను.

నేను ఒక చిన్న అమ్మాయిని ఒకసారి కలిసాను, అయితే ఆమె తల్లి, తండ్రి లేని వ్యక్తి. నేననుకున్నాను, "దీనిని ఇప్పుడు నేను ప్రయత్నిస్తాను". ఈ అమ్మాయి ఒక అన్యురాలు మరియు ఆమె పనిచేయుచున్న చోటికి నేను వెళ్లటం తటస్థించినది. ఆమె పద్నాలుగు సంవత్సరముల బాలిక. ఆ చిన్న పాప రక్షింపబడవలెనని నేను ఆశించాను ఎందుచేతననగా ఆమెకు తల్లి మరియు తండ్రి లేరు గనుక. కావున నేను ఆమెతో ప్రభువును గూర్చి మాట్లాడటం ప్రారంభించాను మరియు ఆమెకు ఇదే ప్రార్థన చెప్పాను. నేను ఆమెకు చెప్పాను, "నీవు ప్రార్థన చేసినప్పుడు, ప్రభువైన యేసూ నన్ను రక్షించు" అని చెప్పాను. మరియు మీకు తెలుసా, అనేక సంవత్సరములు అది ఆమె చుట్టూ తిరిగినది. పిమ్మట ఆ అమ్మాయి యేసుక్రీస్తు నామములో బాప్తిస్మము తీసుకొనెను. నేను మీకు చెప్పుచున్నదేమనగా అది పనిచేస్తుందండి! ఎందుకనగా పిల్లల హృదయాలలో యదార్థత, నిజాయితీ మరియు వినయము ఉంటుందని మీకు తెలుసా? అది గొప్పది. వారి హృదయములలోనికి, మీరు దానిని చొప్పించినచో అనగా వారికొక ఆత్మ ఉన్నదని, మరియు ఆ యొక్క ఆత్మ నరకమునకు లేక పరలోకమునకు పోగలదని మరియు ప్రభువు వారి యొక్క ప్రార్థనను వినగలడని చెప్పినచో. ఆ యొక్క బిడ్డ ఎంత చిన్నదైనా అనవసరం గాని **ప్రార్థించుటకు పిల్లలకు మీరు నేర్పించండి. అవును.**

ఈ యొక్క శిష్యులు ప్రభువు నేర్పిన ప్రార్థన ద్వారా చాలా కదిలింపబడ్డారు. ఆయన ఎట్టి ప్రార్థన చేసాడో నాకు తెలియదు గాని యేసు చాలా ఎక్కువ ప్రార్థన చేసాడు. బైబిలు చెప్పుచున్నదేమనగా, ఆయన కొండ ఎక్కి రాత్రంతా ప్రార్థనలో గడిపాడు ఆయన ఒక ప్రార్థనాపరుడు. పిమ్మట ఈ శిష్యులు కూడా ఆయన యొక్క నిజాయితీ మరియు యదార్థతను విని పిమ్మట వారు కూడా దేవునికి గౌరవమిచ్చుట ప్రారంభించారు. (ఆ యొక్క ప్రార్థన ద్వారా బోధించియున్నాడు). యేసు చెప్పిన ప్రార్థన చూసిన పిమ్మట శిష్యులు కదిలింపబడి ఇలా అడిగారు "ప్రభువా, మాకు ప్రార్థన నేర్పించండి" అది ఒక అద్భుతమైన విషయము కాదా? ఒకవేళ వారు ఈ యొక్క ప్రశ్నను ఆయనను అడగనిచో, ఇచ్చట మనము ఈ యొక్క ప్రభువు ప్రార్థనను కలిగియుండేవారము కాదు. ఎచ్చటో ఒక చోట అడిగిన ఒక చిన్న ప్రశ్న అనేది సమస్త ప్రపంచానికి ఆశీర్వాదము! "ప్రభువా, మాకు ప్రార్థన చేయడం నేర్పించండి". కావున దేవుడు వారికి ఆ యొక్క ప్రార్థనను ఇచ్చాడు.

ఇప్పుడు, పరిశుద్ధగ్రంథములోనున్న అన్ని ప్రార్థనలకన్నను ప్రభువు నేర్పిన ఈ ప్రార్థన అతి గొప్ప ప్రార్థన ఎందుకనగా అది ప్రభువు యొక్క ప్రార్థన గనుక ప్రభువు యొక్క ప్రార్థన కన్నా బైబిలులో పరిపూర్ణమైన ప్రార్థన ఇంకొకటి ఉన్నదని నేననుకొనుటలేదు చాలామంది మనుష్యులు ఆదికాండము నుండి ప్రార్థిస్తూ వచ్చారు. అబ్రహాము మంచి ప్రార్థనను చేసాడు. దానియేలు ప్రార్థించాడు. అవును, యోహాను తన శిష్యులకు ప్రార్థించుట నేర్పించాడు; అయితే అది పరిశుద్ధ లేఖనాలలో అది నమోదుచేయబడలేదు బైబిలు మొత్తంగుండా, మనుషులు ప్రార్థించినట్లుగా మనము చూస్తున్నాము అయితే ఏ వ్యక్తియైనను, చేసే ఏ ప్రార్థన కన్నను అత్యంత పరిపూర్ణమైన ప్రార్థన ప్రభువు యొక్క ప్రార్థన.

# పరిపూర్ణమైన ప్రార్థన-సరియైన హృదయ స్థితి- రాజ్యపు కుమ్మరింపు

ఇది ఎందుకు పరిపూర్ణమైనదో నేను మీకు చెప్పెదను. ఎందుచేతననగా, కొన్ని మాటలలోనే భౌతికమైన విషయాలను గూర్చి మనము ఆత్మ సంబంధమైన విషయంలను గూర్చి నిత్యరాజ్యము యొక్క నిరీక్షణను గూర్చి ప్రభువుకు ఎలా విన్నపము చేయవలెనో ఆయన తన శిష్యులకు నేర్పించాడు. ఇచ్చట దానిని నేను, అనగా ఆ యొక్క ప్రార్థనను ఈ ఘడియకు సంబంధించిన వాగ్దానముగా ముడిపెట్టుచున్నాను (అనగా పరిశుద్ధాత్మ యొక్క కుమ్మరింపు) మరియు "దేవుని యొక్క రాజ్యము" అనే పదజాలమును కూడా దీనికి వాడుచున్నాను. ఇది భౌతికమైన మరియు ఆత్మ సంబంధమైన దానికిని కూడా సరిపోవుచున్నది ఆ యొక్క ప్రార్థన అనేది ప్రభువు ఇచ్చిన సంపూర్ణ ప్రార్థన; దేవుడు మాత్రమే అలా ప్రార్థించగలడు. అచ్చట శిష్యులు దీనిలో ఉన్న కొంత విని ఉండవలసియున్నది ఎందుచేతననగా ప్రభువు ఏ రీతిగా ప్రార్థించాడో, అది శిష్యులను ఆకర్షించినది. ఈ యొక్క కొన్ని విషయములకు మీ యొక్క శ్రద్ధ పెట్టవలసిందిగా కోరుచున్నాను.

అట్టి ప్రార్థన చేయుటకు మీ యొక్క హృదయము ఒక ప్రత్యేకమైన స్థితిలో ఉండవలసియున్నది లేనిచో నీవు ఆ యొక్క ప్రార్థనను తప్పుగా చేస్తావు. నేడు లక్షల కొలది మంది ఈ యొక్క ప్రభువు నేర్పిన ప్రార్థనను తప్పుగా చేస్తున్నారు. మై! కొంతవరకు మీ మనసులను స్థిరపరుచుటకు, ఈ ప్రార్థన అనేది మనము ఏ రీతిగైతే మన యొక్క సహోదరుని లేక సహోదరిని లేక మనతో అభ్యంతరములు ఉన్నవారిని, రక్షింపబడినవారిని లేక రక్షణ లేని వారిని ఏ రీతిగైతే మనము క్షమించామో అదే రీతిగా ప్రభువు కూడా మన యొక్క పాపములు క్షమించమని. ఇప్పుడు, అది నీ యొక్క జీవితంలో జరగనిచో, అనగా అచ్చట ఉన్న అవతల వ్యక్తిని నీవు క్షమించకున్నా పిమ్మట ఇచ్చటకు వచ్చి ఆ ప్రార్థనను నీవు చెప్పుచూ, "నేను నా యొక్క సహచరుని క్షమించాను గనుక నన్ను క్షమించండి" అని చెప్పినచో నీవు అబద్ధమాడుచున్నావు. రండి, మీరు పంక్తుల మధ్య చదువుచున్నారని నేను నమ్ముచున్నాను అప్పుడు నీవు వేషధారిగా ఆ ప్రార్థనను చెప్పుచున్నావు. అప్పుడు ఆ ప్రార్థన అంగీకరించబడదు. కావున ప్రభువు యొక్క ప్రార్థనను నీవు వాస్తవముగా చెప్పుటకు నీవు ఒక ప్రత్యేకమైన హృదయస్థితిని కలిగియున్నావు.

ఈ యొక్క ప్రార్థనకు ఇప్పుడు, కొంతమంది ముందుగా చేసిన వారున్నారు. "ప్రభువా, ప్రార్థించుట మాకు నేర్పించండి" అని మనము చేసినప్పుడు మన యొక్క అభ్యంతరములను గూర్చి ప్రభువు మనలను హెచ్చరిస్తున్నాడు. అయితే ప్రభువు వేరొక స్థలములో అనగా మత్తయి 6వ అధ్యాయము, 5, 6 వచనాలలో దీనిని గూర్చి చెప్పియున్నారు.

< ***మరియు మీరు ప్రార్థించునప్పుడు మీరు వేషదారుల వలె ఉండవద్దు...*** > స్నేహితులారా, మీరు మొట్టమొదటిగా ఈ యొక్క ప్రార్థనను వేషధారివలె చెప్పలేరు. వినండి, ఈ యొక్క ప్రార్థన అనేది ఒక వేషధారి ప్రార్థన కాదు. ఇది ఒక మేడగది ప్రార్థన. నేను మీకు చెప్పుచున్నది చాలా సామాన్యమైనది చెప్పుచున్నాను అచ్చట ప్రభువు ఏదైతే బోధించాడో అది చాలా సామాన్యమైనది మరియు ఇది మేడగదితో సంబంధము ఉన్నటువంటిది, నీ యొక్క జీవితమును సరిచేయుచున్నది, నీవు వాస్తవముగా, నీ యొక్క హృదయము నుండి, పరిశుద్ధాత్మ కుమ్మరింపు కొరకు నీ కొరకు మరియు నీ యొక్క కుటుంబము కొరకు ఆ యొక్క ప్రమాణమునకు ఎదగవలసియున్నది. ఈ సందర్భముగా యేసు హెచ్చరించిన రెండు మూడు విషయాలను నేను మీకు చూపిస్తాను.

< ***మత్తయి: 6: 5-15 మరియు మీరు ప్రార్థనచేయునప్పుడు వేషధారులవలె ఉండవద్దు; మనుష్యులకు కనబడవలెనని సమాజ మందిరములలోను వీధుల మూలలోను నిలిచి ప్రార్థన చేయుట వారికిష్టము; వారు తమ ఫలము పొందియున్నారని నిశ్చయముగా మీతో చెప్పుచున్నాను. నీవు ప్రార్థన చేయునప్పుడు, నీ గదిలోనికి వెళ్లి తలుపు వేసి, రహస్యమందున్న నీ తండ్రికి ప్రార్థన చేయుము; అప్పుడు రహస్యమందు చూచు నీ తండ్రి నీకు ప్రతి ఫలమిచ్చును. మరియు మీరు ప్రార్థన చేయునప్పుడు అన్యజనుల వలె వ్యర్థమైన మాటలు వచింపవద్దు; విస్తరించి మాటలాడుట వలన తమ మనవి వినబడునని వారు తలంచుచున్నారు; మీరు వారి వలె ఉండకుడి. మీరు మీ తండ్రిని అడుగక మునుపే మీకు అక్కరగా నున్నవేవో ఆయనకు తెలియును; కాబట్టి మీరిలాగు ప్రార్థనచేయుడి, పరలోకమందున్న మా తండ్రీ, నీ నామము పరిశుద్ధ పరచబడునుగాక; నీ రాజ్యము వచ్చుగాక; నీ చిత్తము పరలోకమందు నెరవేరుచున్నట్లు భూమి యందును నెరవేరును గాక, మా అనుదినాహారము నేడు మాకు దయచేయుము. మా ఋణస్తులను మేము క్షమించియున్న ప్రకారము మా ఋణములు క్షమించుము. మమ్మును శోధనలోకి తేక దుష్టుని నుండి మమ్మును***

***తప్పించుము. మనుష్యుల అపరాధములను మీరు క్షమించిన ఎడల, మీ పరలోకపు తండ్రియు మీ అపరాధములను క్షమించును. మీరు మనుష్యుల అపరాధములను క్షమింపక పోయినయెడల మీ తండ్రియు మీ అపరాధములను క్షమింపడు.>***

ఎన్నడైనూ నీవు ప్రార్ధనకు వెళ్లినప్పుడు, నీవు ఒక వేషధారిగా ఉండవద్దు. ఈ ప్రార్ధన అనేది ఒక వేషధారి కొరకు కాదు; ఇది కేవలం శిష్యుల కొరకే. ఆ యొక్క శిష్యులు ఆయనను ప్రార్థించుట మాకు నేర్పించండి అని ఆయనను అడిగారు ఇది ఒక హాలీవుడ్ వ్యక్తివలె, వేషధారి కొరకు మాత్రము కాదు, ఇది ఒక నటించు వ్యక్తి కొరకు కాదు, నటించు క్రైస్తవుని కొరకు కాదు ఒక సాధారణ సంఘ సభ్యుని కొరకు కాదు. ఇది పోపు కొరకు కాదు; ఇది కార్డినల్స్ కొరకు కాదు; రేడియో మరియు టి.విలలో ప్రసంగిస్తూ, ప్రజల యొక్క డబ్బును దండుకొనుచున్నటువంటి సువార్తికులకొరకు కాదు. ఇది నిజ శిష్యుల యొక్క ప్రార్ధన మాత్రమే.

***<... మత్తయి: 6:5 మరియు మీరు ప్రార్ధన చేయునప్పుడు వేషధారుల వలె ఉండవద్దు; మనుష్యులకు కనబడవలెనని సమాజ మందిరములలోను వీధుల మూలలలోను నిలిచి ప్రార్ధన చేయుట వారికిష్టము; వారు తమ ఫలము పొందియున్నారని నిశ్చయముగా మీతో చెప్పుచున్నాను.>***

ఇప్పుడు, వారు ఆ యొక్క వీధిలో నిల్చొని, అతి బిగ్గరగా ప్రార్థిస్తారు, (ఆ యొక్క కొంతమంది వ్యక్తులు గట్టిగా చేసిన ప్రార్థన మీరు వినినట్లుగా) మరియు అచ్చట ఉన్న ప్రతీ ఒక్కరు వారిని చూసి, "అతడు ఒక భక్తిపరుడు, అతడు ఒక పునీత!" అని వారు చెప్తారు. పోపు చేసే ప్రార్థనను అనగా అతడు తన యొక్క భవనము నుండి అనగా St. Peter's Square నుండి చేసే ప్రార్థనను సర్వ ప్రపంచము వింటుంది. అయితే దానికి గాను అతడు తన ఫలాన్ని పొందుకుంటాడు. దీనిని నేను ఇప్పుడు మరికొద్దిగా విశదీకరిస్తాను. యేసు చెప్పినది ఏమనగా, "మీరు ప్రార్థించునప్పుడు, మీ హృదయంలో <u>గర్వంతో</u> రావద్దు" ఇది అచ్చట గర్వము అనే దానిని చూపిస్తున్నది. దానిని గూర్చి పరిశుద్ధ గ్రంథము ఇలా చెప్పుచున్నది.

***< యాకోబు: 4:6 అందుచేత దేవుడు అహంకారులను ఎదిరించి దీనులకు కృప అనుగ్రహించును.>***

*<... మత్తయి: 6:6 నీవు ప్రార్ధన చేయునప్పుడు, నీ గదిలోనికి వెళ్లి తలుపువేసి, రహస్యమందున్న నీ తండ్రికి ప్రార్ధన చేయుము;....>*

మరి పిమ్మట వ్యర్ధమైన మాటలను ప్రార్ధనలో ఉపయోగించటం గూర్చి కూడా యేసు మనలను హెచ్చరించెను. దీనిని గూర్చి ఆయన చెప్పినదేమనగా,

***<.... మత్తయి: 6:7, మరియు మీరు ప్రార్ధన చేయునప్పుడు అన్యజనుల వలె వ్యర్ధమైన మాటలను వచింపవద్దు; విస్తరించి మాటలాడుట వలన తమ మనవి వినబడునని వారు తలంచుచున్నారు.>*** వ్యర్ధమైన మాటలు ఎవరో ఒకరు ఆ యొక్క సంఘంలో ఉండి, ప్రార్ధనా వరుసలో ఉండి, "దేవుని తల్లియైన మరియా నీకు వందనములు!" అవి వ్యర్ధమైన మాటలు ఆ యొక్క జపమాల చివరలో (నీవు ఎన్ని లెక్కపెట్టావో నాకు తెలియదు) ప్రభువు నీ యొక్క ప్రార్ధన వినలేదు. ఎందుకనగా నీవు వ్యర్ధమైన మాటలు ఉచ్చరిస్తూ మరియకు ప్రార్థించావు.

పెంతుకోస్తు సంఘశాఖల వారు కూడా తప్పుడు మనసును కలిగి ఉన్నారు ఎందుకనగా వారు, "దేవునికి స్తోత్రము, దేవునికి స్తోత్రము, దేవునికి స్తోత్రము, హల్లెలూయ, హల్లెలూయ, హల్లెలూయ, దేవుని స్తోత్రము, దేవుని స్తోత్రము!" అనే మాటలు ఉపయోగించటం ద్వారా వారు తప్పుచేసిన భావనతో ఉన్నారు ఎందుకనగా అవి వ్యర్ధమైన మాటలు! దేవునికి స్తోత్రములు మరియు హల్లెలూయ అని ప్రతీ సారి పలుకుట మూలముగా, దేవుడు వారి యొక్క ప్రార్ధనను వింటాడని వారి యొక్క భావన, లేదండీ, దాని కన్ననూ ఒక జపమాల పట్టుకొని పూసలు లెక్కించడమే మేలు అనగా దేవునికి స్తోత్రము మరియు దేవునికి స్తోత్రము అని చెప్పేదాని కన్నా పూసలు లెక్కించటమే మేలు. (నా ఉద్దేశ్యము జపమాల లెక్కించమని కాదండీ) అయితే అతి త్వరలో ఈ పెంతుకోస్తు వారు కూడా ఆ జపమాలలు వీరి సంఘములోనికి ప్రవేశపెట్ట వచ్చు. ఆయన మనకి ఈ యొక్క హెచ్చరికలను ఇచ్చి పిమ్మట ప్రార్థించుట ఎలా అనేది వారికి బోధించాడు.

***< మత్తయి 6:8 మీరు వారివలె ఉండకుడి మీరు మీ తండ్రిని అడుగకమునుపే మీకు అక్కరగానున్నవేవో ఆయనకు తెలియును.>***

మీరు ప్రార్ధనకు సమీపించునపుడు, మీరు దేనిని గూర్చి అడగబోతున్నారో అనే విషయము మీరు అడుగక మునుపే ఆయనకు తెలుసు అనే విషయము ఎల్లప్పుడూ జ్ఞాపకముంచుకొనండి. కొన్ని సార్లు నేను ప్రభువును అడుగుటకు వచ్చునప్పుడు

నా ఆలోచనలలో నేను మిశ్రితమై, నా యొక్క మాటలలో తడబడి నేను ఏమడుగుచున్నానో తడబడతాను పిమ్మట చాలా మృదువుగా సామాన్యముగా ఇలా చెప్తాను," ప్రభువా, నేను దేనిని అడుగుచున్నానో మీకు తెలుసు." మీరు ప్రార్థన చేయునప్పుడు, కొన్ని మీ మనస్సులలో మత్తుపట్టినట్లుగా లేక అటువంటి భావన కలిగియుంటారు. మంచిది, ఆ మార్గములో నేను చేస్తుంటాను. నేను అప్పుడు ఇలా చెప్తుంటాను," ప్రభువా, నేను ఏమి అడుగుచున్నానో అని కాదు గాని, నీవు నా హృదయం వైపు చూస్తున్నావు మరియు నాకు ఏమి కావాలో నీకు తెలియును; అది నాకు మంచిది కానిచో, అది నాకు వద్దు. ఒక వేళ అది, నేను వాగ్దానమును పొందుకొనకుండా నన్ను అడ్డగించినచో, నిత్యజీవం పొందుకోకుండా నన్ను ఆపుచేసినచో, అప్పుడు నాకు అది అవసరం లేదు ప్రభువా. అది ఎంత కష్టముగా ఉన్నా సరే అది నాకు అవసరం లేదు; ఎందుకనగా నీ చిత్తమే సిద్ధించును గాక." **కావున, మనము ఎలా ఆయనను ప్రార్థనలో సమీపిస్తున్నామో అనేదే ప్రాముఖ్యమైన విషయము.**

ఈ ప్రార్థన అనేది వేషధారి కొరకు కాదు అని మీరు చూస్తున్నారా? ఈ ప్రార్థన అనేది ఒక సినిమా నటుడు కొరకు కాదు; ఈ ప్రార్థన అనేది అలవాటుగా సంఘమునకు వెళ్లే సభ్యుని కొరకు కాదు; ఈ ప్రార్థన అనేది ప్రపంచము కొరకు కాదు; ఈ ప్రార్థన అనేది సంఘశాఖ కొరకు కాదు, దీనిని వారు ఎక్కువగా చెప్పినప్పటికీ ఈ ప్రార్థన అనేది దూరముగా మరియు విశాలముగా వెళ్లుచున్నది. **ఈ ప్రార్థన అనేది పాఠశాల ప్రార్థన కాదు.** ఈ ప్రార్థన అనేది మేడగదితో ముడిపడి ఉన్న ప్రార్థన; ఇది పరిశుద్ధాత్మతో చేయవలసిన ప్రార్థన; "గురుతు" అని మనము పిలిచే దానితో సంబంధము కలిగిన ప్రార్థన. ఈ ప్రార్థనను నీవు చెప్పుటకు ముందుగా నీవు ఒక ప్రత్యేకమైన స్థితిలోనికి రావలెను ఇది యదార్థముగా మారగలదు; అప్పుడు ఇది ప్రభావవంతముగా మారగలదు; అప్పుడు మాత్రమే దీని కొరకు ప్రార్థించవలెనని ప్రభువు నిన్ను కోరియున్నాడో, దానిని ప్రార్థించగలవు. ఆ ప్రార్థన వైపు సరిగ్గా చూడండి మరియు ప్రభువు దానిని ఎంత అద్భుతముగా తెచ్చారో మీరు దానిని గ్రహించగలరు.

ప్రభువు యొక్క ప్రార్థన అనేది గొప్ప ప్రార్థన. ఇది భౌతికమైన మరియు ఆత్మ సంబంధమైన విషయములకు చాలినటువంటిది. ఇది క్రైస్తవ సంఘమునకు నిరీక్షణను ఇస్తుంది. పిమ్మట ఈ యొక్క ప్రార్థనను మీరు బాగా పరిశీలించినచో, మీరు ఈ యొక్క ప్రార్థనకు సమీపించిపుడు మీకు ఒక ప్రత్యేకమైన వైఖరి, ఒక ప్రత్యేకమైన ఒప్పుకోలు మరియు ఈ ప్రార్థనకు సమీపించుటకు ముందుగా మీరు చేయవలసిన కొన్ని విషయాలను గూర్చి యేసు సూచించాడు. ఈ యొక్క ప్రార్థన చేయుటకు ముందుగా నీయొక్క హృదయపు స్థితి సరిగ్గా ఉండవలసియున్నది. నీ హృదయము ఖాళీగా ఉండాలి; అది లోబడవలసియున్నది. మరియు దానిని మనము మరికొద్ది సేపటిలో పరీక్షిద్దాము. ఈ యొక్క ప్రార్థన దానిని చెప్పుచున్నదో లేదో దానిని చూద్దాము.

ఇది మేడ గది ప్రార్థనకు సంబంధము కలిగియున్నది. స్నేహితుడా ఇది నిజము. ఈ రాత్రి నేను ఏమి చెప్పుచున్నానో నీకు అర్థము కానిచో, మరియు మీరు ఈ యొక్క సత్యములో స్థాపించబడనిచో, అప్పుడు గురుతు కొరకు ఎలా సమీపించవలెనో మీరెరుగరు. అప్పుడు ఇది ప్రాముఖ్యమైనదా? ఇది ఒక ప్రాముఖ్యమైనదని నమ్ముచున్నాను. నీవు ఖాళీగా ఉండవలసియున్నావు ఖాళీ అనే పదమును మనము ఉపయోగిద్దాము. ఈ ప్రార్థన చేసే ముందుగా, నీవు ఖాళీగా యుండవలసియున్నావు, నీవు గర్వము ద్వారా సమీపించలేవు, నీవు స్వార్థము ద్వారా సమీపించలేవు, నీవు డంబము ద్వారా సమీపించలేవు, నీవు ప్రభువును పిలుచుట కొరకు మంత్రాలు ఉచ్చరించటమువలె సమీపించలేవు. ఆ యొక్క ఉచ్చరణలు అనేవి పరిశుద్ధాత్మను పిలుచుట కొరకు ప్రయత్నించేవే అయితే పరిశుద్ధాత్మ అలా రాదు; దుష్ట ఆత్మలు మాత్రమే అలా వస్తాయి; అదే రీతిగా మంత్రాలు ఉచ్చరించి, దయ్యపు ఆత్మలను పిలుస్తారు. కావున అదే పద్ధతి ద్వారా దేవుని వద్దకు కూడా వచ్చి దేవునిని బుద్ధిహీనునిగా చెయ్యాలని ప్రయత్నిస్తారు. "దేవా, నీవెంతో మంచివాడవు; అవును, నీవు నిజముగా చాలా మంచివాడవు." "దేవుడు నిజముగా మంచివాడు!" అని ఓరల్ రాబర్ట్స్ చెప్తూ ఉంటాడు. అవును, ఆయన మంచివాడు మరియు న్యాయాధిపతి కూడాను! ప్రజలు భావించుచున్నదేమనగా, ప్రభువును బాగా పొగిడినచో, అప్పుడు ప్రభువు వారితో," ఇదిగో ఇది ప్రసాదిస్తున్నాను తీసుకుపో" అని అంటాడని భావిస్తూన్నారు. ఇది ఆ మార్గములో అలా జరుగదు స్నేహితుడా. కలుసుకొనుటకు యేసు మనకు ఒక ప్రత్యేకమైన మృదయపు స్థితిని కలిగియుండమని చెప్పాడు మరియు నేను మరలా ఇచ్చట నొక్కివొక్కానించి చెప్పుచున్నదేమనగా హృదయపు పరిస్థితి అనేది మేడ గది అనుభవానికి ముడిపడి ఉన్నది. పరిశుద్ధాత్మను ఎలా పొందుకోవాలో అనే దానితో ఇది సంబంధము కలిగియున్నది. నీవు ఒక ప్రత్యేకమైన హృదయస్థితిని కలిగియుండవలసియున్నావు.

# గౌరవం

***మత్తయి: 6:9 < కాబట్టి మీరిలాగు ప్రార్థన చేయుడి >***

ఈ విధానంలో నీవు ప్రార్థన చేయవల్సియున్నావు. పిల్లలారా, గ్రేస్ కవనెంట్ చర్చి, చిన్న బిడ్డలారా, సహోదరి, సహోదరులారా, "ప్రార్థించుట మాకు నేర్పించండి", ఈ రీతిగా మనము ప్రార్థించవలిసియున్నాము. ప్రార్థించుట ఎట్లో, నేను మీకు బోధించినచో, నేను ఈ యొక్క గొప్ప ప్రార్థననే ఉపయోగిస్తాను. మరియు ప్రభువు మనకు దానినే బోధించాడు. మనము అదే వాగ్దానం కొరకు ఎదురుచూస్తున్నాము.

***మత్తయి: 6:9... < పరలోకమందున్న మా యొక్క తండ్రీ, నీ నామము పరిశుద్ధపరచబడుగాక >***

ఇది ఒక అద్భుతం కాదా? "పరిశుద్ధపరచబడుగాక" అనేదానిలో "పరిశుద్ధత" అనే పదం ఉన్నది. ఇంకోమాటలో చెప్పాలంటే, < ప్రభువా, నేను దేవునిని సమీపిస్తున్నాను, అని నేను సంపూర్ణ గ్రహణశక్తిలో వున్నాను. అనగా దేవుడు పాపాన్ని కలిగిలేడు. అతడు పరిశుద్ధుడు మరియు నీతిమంతుడు >**.** < నీ నామము పరిశుద్ధపరచబడుగాక >

అది ఒక గౌరవప్రథముగా లేదా? పాఠశాలలో చేస్తున్నరీతిగా గాక నీవు ఎవరిని సమీపిస్తున్నావో అనే విషయము నీవు గ్రహణశక్తిని కలిగియుండవలసియున్నావు. ఇచ్చట గల అనేకమైన పాఠశాలలు ఆ యొక్క ప్రార్థనను చేయుచున్నవి. ఇది ఇంకా కరేబియన్ దీవులలోనికి మరియు ప్రపంచములో గల అనేక భాగాలకు వెళ్లుచున్నది. ఆ యొక్క పిల్లలు వారి యొక్క పని ప్రారంభించుటకు ముందుగా పదిహేను నిముషముల వరకు ఆ యొక్క ప్రార్థనను ధ్యానించవలసియున్నది. దాని కొరకు దేవునికి వందనములు, వారు భోజనము చేయుటకు ముందుగా ఆ యొక్క ప్రార్థనను చేయవలసియున్నారు; మరియు వారు లోపలికి వచ్చుముందుగా, వారి యొక్క ప్రార్థనలు చేయవలసియున్నారు అయితే వారు చేయుచున్న భోజనము కొరకు దేవునికి వందనములు మరియు సాయంకాలము మరలా వారి యొక్క గృహాలకు వెళ్లుముందుగా, సంరక్షణ కొరకు మరియు మార్గదర్శకత్వము కొరకు ఆ ప్రార్థన చేయవలసియున్నారు. మన దేశంలో ఇప్పటికి అటువంటి ఆచారములను కలిగియున్నాము. పాఠశాలలో చేస్తున్న ఆ యొక్క ప్రార్థనల ద్వారా, అనేకమంది అన్యులు కూడా యేసును గూర్చి తెలుసుకున్నారు. దానినుండి, నాకు నేనుగా కూడా, ప్రభావితమైనాను.

***< పరలోకమందున్న మా యొక్క తండ్రీ, నీ నామము పరిశుద్ధపరచబడుగాక!>***

స్నేహితులారా, ఇంకో మాటలో చెప్పాలంటే, మీరు ఎంతో గౌరవభావంతో చేరువకావాలి (సమీపించాలి) మర్యాదగా, గౌరవముగా, ఆరాధనా భావంతో, ఎవరిని నీవు సమీపిస్తున్నావో, మరియు ఎవరితో నీవు మాట్లాడుచున్నావో ఎరిగి సమీపించాలి. మరియు ఎవరితో నీవు మాట్లాడుచున్నావో ఎరిగి సమీపించాలి. నీవు ఈ ప్రార్థనను చేయునప్పుడు త్రాగుటకు తినుటకు ముందు వేగిరపడు చిన్నపిల్లలు చేయునట్లు చేయరాదు. మనము ఆ రీతిగా దానితో తొందరపడుచుంటాము. ఎందుచేతననగా, మనము దానిని సరిగ్గా అర్థం చేసుకొనలేకపోయాము. మనము మన ఆహారాన్ని తిని, నమిలి తిరిగి ఇంటికి వెళ్లిపోవాలి. నీవు వెళ్లి మరియు అచ్చట కూర్చో; అది అర్థం, పర్థం లేదు, మనము పాపులము; ఆ ప్రార్థనలు, మనకు సంబంధించినవి కావు.

ఈ ప్రార్థన గౌరవమును గూర్చి మాట్లాడుచున్నది; దేవుని సంఘమునకు మనము వచ్చునపుడు, మనము గౌరవముగానుండాలి. మనము ఎంతో గౌరముగానుండాలి. మన మనస్సులోనికి సమస్తమును తెచ్చుకోకూడదు. భౌతికమైన విషయాలు, పని, సమస్యలు, తగాదాలు, అభ్యంతరములు మొ॥ వాటిని. ఆ ప్రార్థన చేయుటకు ముందుగా నీవు దాని భావాన్ని గుర్తెరగాలి. అవును.

< ***మీ నామము పరిశుద్ధపరచబడుగాక*** > అనగా మీ నామము పవిత్రం. ఇంకోమాటలో చెప్పాలంటే "ప్రభువా, మీరు పరిశుద్ధులు". సహో॥ పౌలు గారు సంఘమునకు ఇలా సూచనలిస్తూ వున్నారు.

***తిమోతి 2:8 <. కోపమును, సంశయమును లేనివారై, పవిత్రమైన చేతులెత్తి ప్రార్థన చేయవలెనని కోరుచున్నాను.*** >

ఇప్పుడు మీరు చూడండి, అది ఇచ్చట ప్రభువు యొక్క ప్రార్థనకు ముడిపడియున్నది. యేసు కూడా అదే విషయమును వారికి బోధించాడు. ఆయన చెప్పినదేమనగా, "మీరు ప్రభువు వద్దకు వచ్చునప్పుడు, గౌరవభావముతో ఆయనను సమీపించుడి, మర్యాదతో, పూజాభావంతో, ఆయన పరిశుద్ధ దేవుడని, అతి పరిశుద్ధ దేవుడని ఎరిగి" మీరు ఆ యొక్క మిగతా లేఖనములను నెరవేర్చకన్నా ఆయన గర్వము మరియు స్వార్థము మరియు అట్టివాటిని కలిగి యుండి దేవునిని వెఱ్ఱివాడిగా చేయాలనుకున్నచో

అప్పుడు మీరు ప్రభువుని అట్టి గౌరవభావముతోను మరియు పరిశుద్ధతతోను ఎలా సమీపించగలరు? మీరు ఈ ప్రార్థనను ఎలా చేయగలరు? ప్రభువును సమీపించుటకు, అచ్చట ఒక హృదయపు స్థితి ఉండవలసియున్నది. < ***మీ నామము పరిశుద్ధపరచబడు గాక*** >

సహోదరీ, సహోదరులారా, దేవునితో మనము ఈ రాత్రి మరియు రేపు రాత్రి మరియు ఇతర రాత్రులు మాట్లాడవలెనని కోరుకొనుచుండగా మనము ఎట్టి రకమైన స్త్రీలుగా మరియ పురుషులుగా ఉండవలసినవారమై ఉన్నామో? ఇచ్చటకు ఎట్టిరకమైన గౌరవభావముతో రావలసియున్నామో? ఇది దీనిని వివరించగలదు. "కాగా మరియు అవిశ్వాసము లేకుండా" అని పరిశుద్ధగ్రంథము సెలవిస్తున్నది. "నేను దేవునితో మట్లాడుచున్నాను", అని యెరిగి నీవు ఇచ్చటకు గౌరవముతో రావలసియున్నావు. ఎందుకనగా ఆయన ఇచ్చటకు (సంఘములోనికి) మనలను కలుసుకోవటానికి వస్తాడు; ఆయన ఈ భవనములో జీవిస్తాడని అర్థము కాదుగానీ, **మనతో సహవాసము చేయుటకు ఇచ్చటకు వస్తాడు.** ఆయన ఈ యొక్క కట్టెల గృహములో జీవించడు. లేదు, స్నేహితులారా, ఆయన మట్టి పాత్రలలో జీవిస్తాడు (మానవులలో). అయితే ఆయన చెప్పాడు, "ఎక్కడైతే ఇద్దరు లేక ముగ్గురు నా నామమున కూడి ఉంటారో నేను వారి మధ్యన ఉంటాను" మత్తయి 18:20. ఇందుచేతనే నేను ఆ రాత్రి అలా చెప్పాను, ఎందుచేతననగా ఆయన యొక్క పిల్లలు ఇచ్చటికి కూడివస్తారు గనుక ఆయన నీ యొక్క భనములోనికి వస్తాడు.

ఇప్పుడు, అది ఒక "సంఘ క్రమమునకు" సంబంధించిన విషయమని మీకు తెలియునా మరియు మనము ఇచ్చట చేయుచున్న ప్రతీ అభ్యాసము అనగా "మీ నామము పరిశుద్ధపరచబడుగాక" ఎందుచేతననగా మనము ప్రార్థించినపుడు ప్రభువుకు ఎంతో గౌరవముగా ఉండవలసియున్నాము, మనము బోధించినపుడు, ప్రభువు యొక్క మందిరములోనికి వచ్చినపుడు కూడా అంతే. ఈ గుడారము యొక్క ద్వారముల గుండా వచ్చునపుడు మనము అట్టి రకమైన గౌరవభావముతో సమీపించవలసియున్నది. ఇప్పుడు ఆ యొక్క వాక్యము, ఆ భావము ఎలా కలిగియున్నదో మీరు గమనించారా?

మన ప్రభువు ఉపయోగించిన మొట్టమొదటి మాటలను చూడండి, "పరలోకమందున్న మా యొక్క తండ్రీ, నీ నామం పరిశుద్ధపరచబడుగాక" మత్తయి 6:9. అది ఒక ప్రేమగా లేదా? స్నేహితులారా, అది ఒక గౌరవముగా లేదా? అది ఆరాధనా భావముతోను మరియు దీనత్వముతోను లేదా? మొట్టమొదటి ప్రార్థనలోనే ఆయన తన శిష్యులకు చెప్పియున్నాడు. మీరు ప్రార్థన చేయునప్పుడెల్లా దేవుడు ఏమైయున్నాడో ఆయనకు తెలియచేయండి, అనగా ఆయన పరిశుద్ధ దేవుడని మరియు నీతిమంతుడని. మీరు కేవలం ఒక మనిషితో మట్లాడుట లేదు. మీరు సహో॥ బ్రూస్ గారిని లేక పాస్టర్: మఫీ గారిని ఏదో అడుగుటకు ఇచ్చటకు రాలేదు కదా. మీ యొక్క సహచరుని ఏదో అడుగుటకు ఇచ్చటకు మీరు రాలేదు. కావున ఇచ్చట గౌరవముతో నుండండి. మీరు మోకరించుటకు ప్రేరేపింపబడినచో మోకరించండి. నిలబడుటకు ప్రేరణ కలిగినచో నిలబడండి, మరియు ఆయనకు మీ చేతులను ఎత్తవలెనని ప్రేరేపింపబడినచో ఎత్తండి. ఎందుకనగా దేవుని వాక్యము అలా చెప్పుచున్నది, "... మీరు నిలువబడి ప్రార్థనచేయునప్పుడెల్లను..." (మార్కు11:25) కావున మీరు గౌరవ భావముతో ఉండవలసియున్నారు.

## నీ యొక్క రాజ్యము- గురుతు అనే కుమ్మరింపు వచ్చుట

ఈ ప్రార్ధన యొక్క విస్తారతను గమనించండి. వెనువెంటనే ప్రభువు ఆ యొక్క తరువాత వాక్యమునకు వెళ్లియున్నారు. ***"నీ రాజ్యము వచ్చును గాక" మత్తయి 6: 9-10,*** అదియే క్రైస్తవ సంఘము యొక్క నిరీక్షణ: ఆ యొక్క రాజ్యము అనగా ఇచ్చట నుండి భవిష్యత్తులో రాబోవు శాశ్వత రాజ్యము అని అర్థము. ఈ యొక్క రాజ్యము అనేది రాబోవుచున్న అనగా మనము క్రీస్తుతో సహ వెయ్యేండ్ల రాజ్యమేలే ఆ యొక్క రాబోవుచున్న రాజ్యమునకు సూచిస్తున్నది. పిమ్మట మనము వేరే ప్రపంచములో జీవిస్తాము. స్నేహితుడా, ఈ యొక్క దేవుని రాజ్యము అనగా రాబోవుచున్న పరిశుద్ధాత్మ కుమ్మరింపు అని అర్థము. మరో మాటలో చెప్పాలంటే, పరిశుద్ధాత్మను ఎలా పొందుకొనవలెనో, పరిశుద్ధాత్మ వద్దకు ఎలా సమీపింపవలెనో ఈ వాగ్దానము కొరకు ఎలా చేరువ కావాలో అని యేసు తన శిష్యులకు బోధించుచున్నాడు. అనగా అది మీ మీదకి వస్తున్నదని ఆయన చెప్పెను.

***లూకా 24:49, "ఇదిగో నా తండ్రి వాగ్దానము చేసినది మీ మీదకి పంపుచున్నాను; మీరు పై నుంచి శక్తి పొందు వరకు పట్టణములో నిలిచియుండుడని వారితో చెప్పెను".***

ఇది ఒక వాగ్దానము. ఈ యొక్క విషయమును ఎలా సమీపించవలెనో ఇచ్చట ఆయన వారికి చెప్పుచున్నాడు. **"నీ రాజ్యము వచ్చుగాక"** ఈ యొక్క పరిశుద్ధాత్మ కుమ్మరింపు కొరకు మీరు ఎలా ప్రార్థిస్తారు? నీవు ఒక స్పష్టమైన దర్శనాన్ని కలిగిలేకున్నా మరియు అది ఏమిటో నీకు అర్థముకాకున్నా ఆయొక్క గొప్ప ఆశీర్వాదము నీ మీదకి రమ్మని నీవు ఎలా ప్రార్థించగలవు? ఆ యొక్క కుమ్మరింపులో ఎత్తబాటు కూడా ముడిపడి ఉన్నది, పునరుత్థానము కూడా ముడిపడి ఉన్నది, మూడవ లాగుడు పరిచర్య కూడా ముడిపడి ఉన్నది, మరియు శరీర రూపాంతరము కూడా ముడిపడి ఉన్నది. అది రానిచో. ఏమియు సంభవించదని మీరు చూచుట లేదా? ఎత్తబాటు జరుగదు, రంగము మీదకి దేవుని ప్రత్యక్షపరచబడిన కుమారులు రాలేరు. లేదండి, కుమ్మరింపు లేనిచో సమస్తమును ఎక్కడికక్కడే మిగిలిపోతుంది. సర్వ ప్రపంచ వ్యాప్తముగా వధువు చెదిరిపోయి అలాగే ఉండిపోతుంది. ఆమెను కలిసికట్టుగా ఐక్యము చేయాలంటే, కేవలం కుమ్మరింపు ద్వారా మాత్రమే సాధ్యం.

## రాజ్యపు కుమ్మరింపు ద్వారా దేవుని యొక్క చిత్తము

ప్రభువు ఈ యొక్క ప్రార్థనలో ఉంచిన ఒక మొట్టమొదటి విన్నపమేమనగా, "నీ రాజ్యము వచ్చుగాక" అనగా మీ యొక్క కుమ్మరింపు వచ్చుగాక, మీ యొక్క గురుతు వచ్చుగాక, మీ యొక్క సంపూర్ణత వచ్చుగాక అని అర్థము. ఇప్పుడు దీనిని వినండి, "నీ చిత్తము పరలోకమందు నెరవేరుచున్నట్లు భూమియందును నెరవేరును గాక" అచ్చట ఒక్క నిమిషము నేను ఆగవలెనని కోరుచున్నాను. దాని యొక్క సామాన్య అర్థమేమనగా, *"దేవుని యొక్క పరిపూర్ణ చిత్తం" అనేది పరిశుద్ధాత్మ కుమ్మరింపు వచ్చినపుడు మాత్రమే నెరవేర్చబడి, సాధ్యమవుతుంది.* దేవుడు తన సంఘము కొరకు మరియు జగత్తు పునాది వేయబడినప్పటి నుండి ఆయన దేని కొరకైతే ప్రణాళిక వేసాడో అవన్నియూ కుమ్మరింపు వచ్చుట ద్వారా మాత్రమే పరిపూర్ణమై నెరవేర్చబడతాయి.

ఇది పాతనిబంధన గుండా వచ్చినది మరియు యేసుని సిలువకు పంపినది మరియు ఇచ్చట అంత్యకాలంలోనికి కూడా వచ్చినది. ఆయన తనయొక్క మనసులో గొప్ప ప్రణాళిక కలిగియున్నాడు మరియు ప్రభువైన యేసు దానిని ఎరుగును. కావున ఆ ప్రణాళిక కొరకు ఆయన ప్రార్థనచేస్తూ ఉండేవాడు, "నీ రాజ్యము వచ్చుగాక, నీ చిత్తము పరలోకమందు ఏలాగు నెరవేరునో భూమి మీదను ఆలాగుననే నెరవేరును" ఇదియే ఆయన తన శిష్యులకు చెప్తూ ఉండేవాడు. ఆ యొక్క పరిశుద్ధాత్మ కుమ్మరింపు లేకున్నా దేవుని చిత్తము నెరవేర్చబడజాలదు, అదేమనగా జగత్తుపునాది వేయబడకమునుపే దానిని గూర్చి ఆయన ప్రణాళిక వేసాడు. అదే ఆయన చిత్తము యొక్క మర్మము, ఆయన చిత్తమును గూర్చి ముందుగా నిర్ణయించబడిన మర్మము అదియే.

ఎఫెసీ: 1:5,9" ఎట్లనగా తన ప్రియునియందు తాను ఉచితముగా మనకనుగ్రహించిన తన కృపామహిమకు కీర్తి కలుగునట్లు, తన చిత్త ప్రకారమైన దయా సంకల్పము చొప్పున, యేసుక్రీస్తు ద్వారా తనకు కుమారులునుగా స్వీకరించుటకై, మనలను ముందుగా తన కోసము నిర్ణంచుకుని తన చిత్తమును గూర్చిన మర్మమును మనకు తెలియజేసి, మనకు సంపూర్ణమైన జ్ఞాన వివేచన కలుగుటకు ఆ కృపను మన యెడల విస్తరింపజేసెను.

మీరు దానిని అచ్చట ముడి పెట్టగలరా? దేవుని యొక్క ముందుగా నిర్ణయించబడిన చిత్తము యొక్క మర్మమును యేసు ముందుగానే ఎరిగియుండెను మరియు అది క్రీస్తులోయుండెను. ఇచ్చట యేసు ఆ యొక్క ప్రార్థనేచేయుచున్నాడు మరియు దానిని గూర్చియే ఆయన మాట్లాడుచున్నాడు. దేవుని యొక్క చిత్తము యొక్క ముందుగా ఏర్పాటు చేయబడిన మర్మము అనేది కేవలము ఆయన యొక్క రాజ్యము వచ్చునపుడు మాత్రమే నెరవేరుతుంది. అది మేడగదిలో సంభంవించియున్నది మరియు దేవుని యొక్క చిత్తము జరుగుటకు అది ఇంకొకసారి సంభవింపబోవుచున్నది.

నిన్ను ఎత్తబాటు చేయటమే నేడు దేవుని యొక్క చిత్తము. ప్రత్యక్షపరచబడిన దేవుని కుమారులను రంగము మీదకి తీసుకుని రావటమే దేవుని యొక్క చిత్తము. మంచిది, దేవుని యొక్క కుమ్మరింపు దానిని చేయును. ఆయనతో వెయ్యి సంవత్సరములు కలిసి పరిపాలన చెయ్యటమే నీ కొరకు దేవుని యొక్క చిత్తము. పరిశుద్ధాత్మ యొక్క కుమ్మరింపు రానిచో అది జరగనే జరగదు. ఆయన కొరకు హతసాక్షులైన వారందరినీ సమాధులలో నుండి బయటకు తీసుకుని రావటమే ఆయన యొక్క చిత్తము. దేవుని రాజ్యము వచ్చునపుడు మాత్రమే అది సాధ్యము.

ఇప్పుడు చూడండి, దేవుని యొక్క చిత్తమే నీ చిత్తము కానిచో, నీవు ఈ యొక్క ప్రార్థనను ఎలా చేయగలవు? దానిని గురించి ఆలోచించండి. నేను దేనిని గూర్చి చెప్పుచున్నానో దానిని గూర్చి ఆలోచించండి **"నీ రాజ్యము వచ్చును గాక, నీ**

**చిత్తము భూమి మీదను నెరవేరును గాక" (మత్తయి: 6:10)** సంఘమునకు ఆయన రాజ్యము రావటమే ప్రభువు యొక్క చిత్తము. ఆ యొక్క కుమ్మరింపు వచ్చునపుడు, వారు దేవుని యొక్క ముందుగా నిర్ణయించబడిన చిత్తము యొక్క మర్మమును చేయుదురు. ఇప్పుడు, స్నేహితులారా, నేడు సంఘమునకు అత్యంత ప్రాముఖ్యమైన, రాబోవుచున్న ఈ యొక్క రాజ్యమును చూచుటకు దేవుని వలె నీకు కూడా అదే ఉద్దేశ్యము లేనిచో, అప్పుడు నీవు దేవుని యొక్క చిత్తమునకు అవతలనున్నావు.

ఇచ్చట సంఘము ఎలా ప్రార్ధన చేయవలెనో నేను మీకు బోధిస్తున్నాను అయితే నన్ను భూమిమీద నున్న ప్రతీ బోధకునికి సవాలు చేయనివ్వండి. ఈ యొక్క అంత్యకాలంలో వధువు కొరకు పరిశుద్ధాత్మ యొక్క కుమ్మరింపును నీవు ప్రసంగించనిచో అప్పుడు ఓ బోధకుడా, నీవు దేవుని యొక్క చిత్తమునకు అవతలనున్నావు.

***"మత్తయి: 6:10 నీ నామము పరిశుద్ధపరచబడుగాక; నీ రాజ్యము వచ్చుగాక; నీ చిత్తము పరలోకమందు నెరవేరుచున్నట్లు భూమియందును నెరవేరును గాక"***

దేవుని యొక్క చిత్తముగా రాబోవుచున్నటువంటి పరిశుద్ధాత్మ యొక్క కుమ్మరింపును గూర్చి ఏ ఒక్క బోధకుడైనా ఉన్నతము చేయనిచో మరియు.   ఆయన యొక్క ముందుగా నిర్ణయించబడిన ప్రణాళికను గూర్చి ఏ బోధకుడైనా బోధించనచో అతడు దేవుని చిత్తమునకు అవతలనున్నాడు.

స్నేహితులారా, ఇప్పుడు నేను మీ భావాలను గాయపరచటం లేదు గాని ఈ రాత్రి ఇచ్చట మీరు కూర్చొనియుండి, అది వచ్చునపుడు, ఎత్తబాటులోనికి వెళ్లటానికి ఆ యొక్క కుమ్మరింపును పొందుకొనుటయే నీ యొక్క ఉద్దేశ్యము కానిచో, అప్పుడు నీవు నీ సమయాన్ని వృధాచేసుకుంటున్నావు. నీవు దేవుని యొక్క చిత్తమునకు ఆవలనున్నావు. అదియే నీ యొక్క ఉద్దేశ్యమైయుండవలసియున్నది. చిన్నపిల్లలారా, సహోదరులారా, సహోదరిలారా, అందమైనవారలారా, అందవిహీనులారా, పెద్దలారా, బలవంతులారా, ముదుసలి మరియు యవ్వనస్తులారా సహో॥ బ్రూస్ గారు చెప్పుచున్న దానిని వినండి. ***"పరలోకమందున్న మా యొక్క తండ్రీ... నీ రాజ్యము వచ్చుగాక, నీ చిత్తము నెరవేరుగాక..."*** అనే ఈ ప్రార్ధనను చెప్పుటకు ముందుగా అది భూమి మీద మాత్రమే నెరవేరుట కాదు గాని నీ యొక్క వ్యక్తిగత జీవితంలో నెరవేరవలసియున్నది.

ఇప్పుడు, ఈయొక్క పరిశుద్ధాత్మ కుమ్మరింపును మీ యొక్క జీవితములో మొట్ట మొదటి స్థానముగా మీరు కలిగి ఉండనిచో, అప్పుడు దేవుని యొక్క చిత్తము మీ యొక్క జీవితములో ఎలా నెరవేరుతుంది? అదియే నా యొక్క గమ్యము: ఎత్తబాటు, గురుతు మరియు నిత్యజీవము! నీవు లోకము యొక్క పెద్ద పెద్ద కోరికలు కలిగి ఉండి ఈ యొక్క ప్రార్ధనను ఎలా చేయగలవు? దీనిని ఎలా చేయగలవు? కావున నీవు, "నా చిత్తమే సిద్ధించునుగాక" అని ప్రార్ధించునట్లుగా ఉన్నది కదా. రండి, అది చాలా సామాన్యమైనది. "నాకు గొప్ప విశ్వవిధ్యాలయపు విధ్య  కావాలి మరియు పాస్టరు కెన్నీ గారు ఏమి చెప్పుచున్నారో నాకనవసరం (లేక) సహో॥ బ్రూస్ గారు ఏమి చెప్పుచున్నారో నాకు ఖాతరాలేదు అని నీవు చెప్పినచో, అప్పుడు నీవు ఏమి కలిగియున్నావో అర్ధమగుచున్నది. ఇప్పుడు, నన్ను బాగా అర్ధం చేసుకొనండి. స్నేహితులారా, ఒక వ్యక్తి యొక్క సమస్త జీవితము కూడా ఈ యొక్క పరిశుద్ధాత్మ కుమ్మరింపుతో చుట్టబడినచో మరియు ఎత్తబాటుతో చుట్టబడినచో అప్పుడు ఈ ప్రపంచపు విషయాలతో గడుపుటకు నీకు ఒక గది ఉండదు. ఎందుకనగా పరిశుద్ధగ్రంథము నీకు ఆ రీతిగా చెప్పుచున్నది.

***1యోహాను: 2:15-16 "ఈ లోకమునైనను లోకములో ఉన్నవాటినైనను ప్రేమింపకుడి. ఎవడైనను లోకమును ప్రేమించిన యెడల తండ్రి ప్రేమ వానిలోనుండదు. లోకములో ఉన్నదంతయు, అనగా శరీరాశయు నేత్రాశయు జీవడంబమును తండ్రి వలన పుట్టినవి కావు; అవి లోక సంబంధమైనవే."***

నీ యొక్క హృదయములో గర్వమును కలిగి ఉండి ఈ యొక్క ప్రార్ధనను చేయలేవు, నీవు చిన్నపిల్లవాడిగా ఉన్నప్పటినుండి, ఇచ్చట కూర్చొని, దేవుని యొక్క వాక్యము వినిన తర్వాత కూడా నాకు ఇది కావాలి, నాకు అది కావాలి అని నీవు చెప్పినచో, అప్పుడు ఈ ప్రార్ధన చేయలేవు. అవును. నీవు నీ యొక్క మనసును అట్టి దిశగా తీసుకుని వెళ్లలేవు అనగా దేవుని యొక్క వాక్యము వినిన పిమ్మట మరియు గురుతును గూర్చి నీకు ప్రసంగింపబడిన మీదట నీవు ఇంకా విశ్వవిధ్యాలయపు విధ్య కోరుకొనినచో నేను నీకు ఒక విషయము చెప్పెదను అదేమనగా, "నీయొక్క మెదడు అనేకమైన విషయములను స్వీకరించిన పిమ్మట, లోకము యొక్క విషయాలతో అది నిండిపోయిన పిమ్మట, దేవుని యొక్క వాక్యము కొరకు దానిలో స్థలము ఉండదు" స్నేహితులారా, నేనేమి చెప్పుచున్నానో దానిమీద మీరు ధ్యానముంచండి.

# పరిశుద్ధాత్మ కుమ్మరింపు ద్వారా దేవుని చిత్తము VS ఉన్నత విద్య

***"నీ రాజ్యము వచ్చుగాక, నీయొక్క చిత్తము భూమి మీద నెరవేరునుగాక*** అని మనము ప్రార్థన చేసినపుడు, భూమి మీదను, నీయొక్క జీవితములోను, నీ యొక్క కుటుంబ జీవతములోను మరియు నీ యొక్క పిల్లల జీవితములోను దేవుని యొక్క చిత్తము నెరవేరుట మీరు చూచుటకు ఎంతో ఉత్సాహము కలిగియుండివలసియున్నది ఏ ఒక్క తల్లిదండ్రులైనా అట్టి అధిక విద్యను గూర్చి వారి యొక్క పిల్లల జీవితాలలో, అట్టి అధిక వాంఛను పెట్టినచో, అప్పుడు వారిని మీరు మోసం చేసిన వారవుతారు మీ యొక్క తల ఆ యొక్క విశ్వ విద్యాలయపు విద్యతో కలిసి ఎక్కువగా పనిచేయలేదు. (మరియు బహుశా మీరు మీ యొక్క అమ్మాయిలను, అబ్బాయిలు చదివే కొన్ని చదువులనకు పంపిస్తున్నారు: ఆమెను ఒక బండినడుపుటకు పంపిస్తున్నారు, మెకానిక్ నేర్చేకోవడానికి పంపిస్తున్నారు, కారు క్రింద దూరుటకు మరియు గోడ ఎక్కి పని చేయుటకు పంపిస్తున్నారు, మేడలమీదికి మెట్లెక్కి మరియు ఇంజనీర్లుగా బిల్డింగులు కట్టే చదువులకు పంపిస్తున్నారు. స్నేహితులారా, అట్టి ప్రజలు దేవుని వాక్యమును వినిన వారు కాదు. (మరియు వినినను అర్ధము చేసికొనిన వారు కాదు.) ఆ యొక్క లోకసంబంధమైన గౌరవ ప్రతిష్ఠతలను మీ యొక్క యవ్వన అమ్మాయిలకు, యవ్వన అబ్బాయిలకు ఆ పాదించుకొనవలెనని కోరుకొనుచున్నారు అయితే అది తప్పు. బైబిలు చెప్పుచున్నదేమనగా, ***"1తిమోతి: 6:7,8 మన మీ లోకములోనికి ఏమియు తేలేదు, దీనిలో నుండి ఏమియు తీసుకొని పోలేము. కాగా అన్న వస్త్రములు గలవారమైయుండి వాటితో తృప్తి పొందియుందము."***

***"1యోహాను: 2:17 లోకమును దాని ఆశయుగతించిపోవుచున్నది గాని, దేవుని చిత్తమును జరిగించువాడు నిరంతరము నిలుచును."***

ఓ, అవును! స్నేహితులారా, ఇప్పుడు నన్ను మీరు సరిగ్గా అర్థంచేసుకొనండి ఒక తండ్రి తన యొక్క కుమార్తెను లేక కుమారుని ఒక తప్పుడు పరిసరాలకు పంపించవలసిన అవసరం ఏమిటి? ఎందుకనగా ఆ కుమార్తె లేక కుమారుడు ఇది వరకే పంపాలనుకున్నచో వారు వెళ్లి సగము రొట్టె కొరకు పని చేసి, పిమ్మట గురుతును పొందుకొనగలరు. సహోదరుడా, వారు సగము రొట్టెను తిని, త్రాగి మరియు కొన్ని వస్త్రాలనే కలిగిఉండనివ్వండి, పిమ్మట గురుతును పొందుకొననివ్వండి, అది ఒక ఇంగిత జ్ఞానమని నేను నమ్ముచున్నాను. మీరు దేవుని వాక్యము క్రింద కూర్చొనిన పిమ్మట అది మీకు భేదాన్ని కలుగజేస్తుంది. ఇప్పుడు దానిని మనము ఎవరైతే ఒక ప్రత్యేకమైన సమాజమునుండి ఇచ్చటకు వచ్చియున్నారో వారికే విడిచిపెడదాం. అయితే ఇచ్చటికి కొంతమంది ప్రజలు ఇది వరకే విద్యను పూర్చి చేసివచ్చారు. వారు విశ్వవిద్యాలయ పట్ట భద్రులుగా ఇచ్చటకు వచ్చారు. (ఇచ్చటకు అనగా ఈ సంఘమునకు) దాని కొరకు దేవునికి వందనములు!

***"1 కొరింధీ: 1:26 సహోదరులారా, మిమ్మును పిలిచిన పిలుపును చూడుడి. మీలో లోకరీతిని జ్ఞానులైనను, ఘణులైనను, గొప్ప వంశము వారైనను అనేకులు పిలువబడలేదు గాని.........."***

అయితే దేవుడు వారిలో కొంతమందిని పిలిచియున్నాడు మరియు వారు ఒక ప్రత్యేకమైన కార్యక్రమమును కలిగియున్నారు అదేమనగా వారిపిల్లలు కళాశాలకు గాని విశ్వవిద్యాలయమునకు గాని వెళ్లుట. అట్టి కుటుంబమును, మనము ఇచ్చట గల సంఘమునకు తీసుకువచ్చి వారిని మన యొక్క సంఘ అవగాహనకు ఒప్పింపజేయగలమని నేను ఆశించుట లేదు. అట్టి వారిని నేను తీసుకుని, ప్రభువు యొక్క హస్తాలలోనికే అప్పగించాలనుకొనుచున్నాను. అవును. వారు వచ్చినన్ను అడిగినచో "నా యొక్క కుమార్తె విశ్వవిద్యాలయంలో మొదటి సంవత్సరము చదువుచున్నది, బోధకుడా, ఇప్పుడు నేను ఏమి చేయాలి?" నేను వారి భాషలోనే మాట్లాడుతాను ఎందుకనగా నేను దేనినైతే చెప్పుటకు ప్రయత్నించుచున్నానో ఆ వ్యక్తికి అర్థము కాలేదు గనుక. కావున నా యొక్క సలహాలలో నేను అనుకూలముగాను ఇస్తాను మరియు ప్రతికూలముగాను ఇస్తాను. నీవు ఈ మార్గమున వెళ్లినచో ఇలా జరుగుతుంది, మరియు ఈ యొక్క బిడ్డ తన యొక్క ఆత్మను కోల్పోవచ్చు, కావున నీవు ఇంకొక మార్గమున వెళ్లినచో ఇది మంచిది అని నేను చూపిస్తాను మరియు ఆ యొక్క కుటుంబమే దానిని గూర్చి నిర్ణయము తీసుకోమని నేను మీకు చెప్తాను. అయితే కొన్ని విదేశాలలో, వర్తమాన విశ్వాసులకు విశ్వవిద్యాలయ విద్య మూలముగా తమ ఆత్మలకు నష్టము లేనిచో మరియు University Education లేకుండగా వారికి ఉద్యోగాలు రానిచో, అప్పుడు అది వేరే విషయము లెండి. అట్టి వారిపైన దేవుడు కృప చూపును గాక.

అయితే దేవుని గృహంలోనే ఉండి పెరిగిన విశ్వాసులు కొరకు మాత్రము ఇది ప్రత్యేకమైనది. మీరు ఇచ్చట పది, ఇరవై, ముప్పై సంవత్సరములుగా ఉండి పిమ్మట మీ యొక్క కుమార్తెను మరియు కుమారుని విశ్వవిద్యాలయానికి పంపిచినచో అప్పుడు మీరొక అవిశ్వాసి, అవిధేయులు మరియు మీరు మీ సొంత చిత్తమును కలిగియున్నారు. మీరు మీ సొంత ప్రణాళిక

కలిగియున్నారు. దేవుని గృహంలో మీ సొంత ప్రణాళికను మీ సొంత స్థానమును కలిగియుండుటకు వీలులేదు! **మీరు ఆయొక్క చిన్న అమ్మాయి ఆత్మ కొరకు భాద్యత వహించవలసియున్నారు** మరియు ఆ యొక్క చిన్న అబ్బాయి ఆత్మ కొరకు కూడా! వారి కొరకు దేవుడు మిమ్మును లెక్క అడుగుతాడు.

ఈ ఘడియలో అనేకమంది ప్రజలు దాని కొరకు అధిక వాంఛ కలిగి ఉన్నట్లుగా దానిని మీకు చెప్పుచున్నాను. అది ఒక లోకాశ అని మీకు తెలియునా దేవుని యొక్క వాక్యమును వినలేని గొప్ప అధిక వాంఛను వారు కలిగియున్నప్పుడు, నేను వారికి ఇలా చెప్తాను, "మీరు ఆ పాపను అచ్చటకు పంపించారు మరియు అయితే ఆ అమ్మాయి ఇచ్చట కల్మషము అయిపోవుట మీరు కనుగొనగలరు కావున ఇప్పుడు నాచేతులు శుభ్రముగా ఉన్నాయి( నాకు సంబంధము లేదు) అని మీరు తెలుసుకొనవలెను. తీర్పు దినమున ఆ బిడ్డ కొరకు మీరు లెక్కచెప్పవలసియున్నారు!" వారు దేవుని వాక్యమును విడిచిపెట్టుట నేను చూచాను వేరే దీవి (వేరే రాష్ట్రము లేక వేరే దేశము) నకు వారిని పంపించారు. పిమ్మట వారు కళాశాలల నుండి గర్భిణీలుగా రావటం జరిగినది ఓ, అవును! నేను అట్టివారితో మాట్లాడవలసియున్నాను.

ఒక వ్యక్తి అధిక వాంఛను కలిగి, ఆమె బీరు త్రాగుతూ ఒక పురుషుని మోసము చేయాలని చూసినది, అది జరుగక మునుపే నేను వారిని హెచ్చరించాను పిమ్మట నేను చెప్పాను, "మంచిది, ఇప్పుడు మీరు దేవుని సంఘం నుండి బయటికి పోవలసియున్నారు." దేవుడు ఆ యొక్క యవ్వన స్త్రీపై కృప చూపియున్నాడు; పిమ్మట ఆమె వేదిక వద్దకు వచ్చి, ఆమె ఇలా చెప్పినది, "నేను నిజముగా అవిధేయత చూపించాను మరియు ఒక **యవ్వన అమ్మాయికి University అనేది మంచిది కాదు అని గ్రహించాను.** మీరు ఒక యవ్వన అమ్మాయిగా అచ్చట జీవించలేరు; ఎందుకనగా ఇచ్చట పరిసరాలు చాలా భయంకరమైనవి నేను మారుమనస్సు పొందుచున్నాను! నేను ప్రభువును సేవించాలని కోరుకొనుచున్నాను." ఆమె మరలా సంఘములోనికి చేరియున్నది.

మీరు చూచారా, మీరు ప్రజలకు సహాయము చేయుటకు ప్రయత్నించినపుడు మరియు వారికి సరియైన మార్గమును చూపించినపుడు వారు సేవకునికి వ్యతిరేకముగా తిరుగుబాటు చేస్తారు. వారి యొక్క పిల్లలను, వారి ఆశల నుండి దేవుని సేవకుడు క్రిందికి నెట్టుచున్నాడని భావిస్తారు. ప్రియులారా మీకు ఒక విషయం చెప్పనివ్వండి, మీరు ఈ సువార్తను లోక వాంఛలతో కలగలుపు చేయలేరు. లోకాశ అనేటువంటిది దయ్యపు సంబంధమైనది, మీరు ఏమి చెప్పినా దానిని నేను లెక్క చెయ్యను. అవునండీ!

***1 యోహాను: 2:16 లోకములో ఉన్నదంతయు, అనగా శరీరాశయు, నేత్రాశయు జీవపుడంబమును తండ్రి వలన పుట్టినవి కావు; అవి లోక సంబంధమైనవే."*** నీవెందుకు ఆ యొక్క విశ్వవిద్యాలయానికి వెళ్లాలనుకొనుచున్నావు? నీవెందుకు ఆ యొక్క విశ్వవిద్యాలయానికి వెళ్లాలనుకుంటున్నావు? జీవపుడంబము! నీవు నీయొక్క సొంత కార్యక్రమమును కలిగియున్నావు. ప్రజలు అచ్చట కూర్చొని మరియు వారికి ఒక కాపరి ఉన్నాడని చెప్తారు అయితే వారు ఆ కుటుంబానికి కాపరత్వము చేస్తారు మరియు వీరు ఆ యొక్క నిందను ఒక రక్షింపబడని బంధువులపైన లేక రక్షింపబడని స్నేహితునిపైన లేక వేరే పొరుగువాని మీద లేదా ఆ అమ్మాయిమీదకు త్రోసేస్తారు. అవును. కొన్ని అలా జరుగుతూ ఉంటాయి. నేనైతే ఆ యవ్వనస్తులను పిలిచి ఇలా చెప్తాను. "నీవు దేవుని వాక్యమును విన్నావు, ఇప్పుడు కూడా, ఆయొక్క తప్పుడు పరిసరానికి వెళ్లాలనుకొనుచున్నావా? **మరి నీయొక్క ఆత్మ సంగతేమిటి?** నేను నీతో వ్యవహరిస్తున్నాను. మీ యొక్క తల్లిదండ్రులతో మాట్లాడవలసిన పని నాకు లేదు. నేను నీతో మాట్లాడుచున్నాను. దీనిని గూర్చి ఏమిచేస్తావు? మీకు అయితే సంఘము కావాలి లేనిచో లోకము కావాలి ఎందుచేతననగా నీవు ఎచ్చటకు వెళ్లుచున్నావో నేను చూడగలను."

మీరు మేడగదికి అర్హత సాధించే దానిని గూర్చి మాట్లాడుచున్నాను. ఇది చాలా ప్రాముఖ్యమైనది. సహోదరి సహోదరులారా, మీరు దీనిని కోల్పోయినచో, మరి దీనిని మీరు విననిచో మీరు తప్పిపోతారు. ఖాళీ చేసుకోవటం దేవుడు కోరతాడు. ఇప్పుడు, నేను చెప్పినది వినండి మీరు ఈయొక్క ప్రార్ధన చేసేముందుగా మరియు గురుతు కొరకు ప్రభువుని అడుగుటకు ముందుగా, మీ యొక్క చిత్తము అనేది దేవునికి లోబడాల్సియున్నది. "నీ చిత్తమే సిద్ధించుగాక" అని నీవు చెప్పుచున్నావు, అయితే నీవు వర్తమానమునకు ఎంతగా విధేయత చూపిస్తున్నావు?

నిన్ను నిత్యజీవమునకు నడిపించుటకు ప్రయత్నిస్తున్న పాస్టర్ గారికి నీవెంతగా విధేయత చూపిస్తున్నావు? ఆ ఫలానా విషయము నీకు మంచిది కాదు అని నీకు సలహానిస్తున్నాడు, " ఒక క్రైస్తవునిగా నీ యొక్క బలము నాకు తెలుసు." నీ మీద పర్యవేక్షకునిగా అచ్చట ఆ కాపరి నియమించబడ్డాడు. **"మరియు నాయొక్క అంచనా ప్రకారముగా నీవు ఆ యొక్క**

**నిత్యజీవమును ఆ యొక్క విశ్వవిద్యాలయము ద్వారా గానీ లేక ఆ యొక్క ఉద్యోగము ద్వారా గానీ సంపాదించుకొనలేవు."**

అనేకమంది నా దగ్గరకు వచ్చి ఇలా అడుగుతారు, " నేను వెళ్లి ఒక టాక్సీ కారును నడుపుకొనవచ్చునా? (నేను వారికి ఏమి చెప్పుచున్నానో వారికి అర్థమగుట లేదు.") నేను చెప్తాను, "వెళ్లవద్దు" అని. మరియొక వ్యక్తి వచ్చి నేను టాక్సీని డ్రైవ్ చేసుకొనవచ్చా లేదా నడిపించుకోవచ్చా? అని అడుగుతాడు నేను చెప్తాను, "వెళ్లుము" అని. దానిని గూర్చి మీకు వివరించడానికి నా వద్ద ఏమియూ లేదు. నేను మీకు చెప్పినచో నీవు కలవరపడతావు. అవును. మరియొక వ్యక్తి నన్ను ఇలా అడుగుతాడు, "నేను వెళ్లి ఈ యొక్క పెద్ద మొత్తమును ఇచ్చట పెట్టవచ్చా?" మంచిది, వద్దు అని చెప్తాను మంచిది సహో॥ బ్రూస్ గారు, మీరు ఆ యొక్క వ్యక్తికి అనుమతిని ఇచ్చి, అదే అనుమతి నాకెందుకు ఇవ్వలేదో నాకు ఆశ్చర్యంగా ఉంది. ఎందుచేతననగా నీకు ధనాత్మ ఉన్నది మరియు ఆ ధన దయ్యము నిన్ను జయంచేస్తుంది ఎందుకనగా నీవు లోకము యొక్క విషయాలకు చాలా లోభిగాయున్నావు. ఆయన యొక్క స్వార్థము బయటకు రావలసియున్నది.

ఇప్పుడు నేను ఈ యొక్క ఒక్క వాక్యము మీద ఎక్కువగా మాట్లాడదలచుకొనుచున్నాను, "నీ చిత్తమే సిద్ధించును గాక" ఇప్పుడు, నీ యొక్క మనసు దేవుని వాక్యమునకు విరుద్ధముగా ఉండి నా జీవితములో నీ చిత్తమే సిద్ధించునుగాక అని ఎలా చెప్పగలవు? నీవు ఈ ప్రార్థన చేయగలవా? ఒక మనిషి **తన ఇష్టమును గూర్చి, తన మనస్సును ముందుగా సిద్ధము చేసుకుని ఈ ప్రార్థన చేయగలడా?** "వాక్యము దీనిని చేయవద్దని చెప్పుట నాకు తెలుసు అయితే నేను దానిని చేస్తాను ఎందుకనగా సహో॥ బ్రూస్ చెప్పినది నా కనవసరం, పెద్దలు చెప్పినది నాకనవసరం, నేను ఒక అవకాశం కొరకు ఎదురుచూస్తున్నాను కావున నేను జారత్వము చేస్తాను. నేను వ్యభిచారంలో జీవించాలనుకుంటున్నాను. ఈ యొక్క బిగుతైన వస్త్రములును నేను ఇష్టపడుచున్నాను మరియు వీటినే ధరిస్తాను. ఇలా నీవు చేస్తూ నీ చిత్తమే సిద్ధించుగాక? లేదు, దానికన్నా నా చిత్తమే జరుగును గాక అని చెప్పుట మంచిది. "పరలోకమందున్న మా యొక్క తండ్రీ, నీ నామము పరిశుద్ధపరచబడునుగాక, నీ రాజ్యము వచ్చుగాక, నీ చిత్తము పరలోకమందు ఏలాగునో ఆలాగుననే <u>నా చిత్తము నెరవేరును గాక"</u> నీవు దీనిని మార్చుకొనుట మంచిది లేనిచో నా చిత్తము నెరవేరున గాక అని నీవు చెప్పుట ద్వారా గురుతును నీవెన్నడై పొందుకొనలేవు. నీవు ఈ మాటలు ప్రతీ సారి చెప్పవచ్చును గానీ ఇచ్చట, దేవుని యొక్క వాక్యానికి వ్యతిరేకముగా నీ యొక్క హృదయంలో ఏదో ఉన్నది అదేమనగా, నీ యొక్క చిత్తము నెరవేరుట అంతేగానీ ప్రభువు యొక్క చిత్తము నెరవేరుట కాదు.

నేను ఇచ్చట ఇక విషయాన్ని గట్టిగా చెప్పుచున్నాను. నేను మీతో తర్కిస్తున్నాను. నేను వివరిస్తూ మరియు ఇచ్చట గల ఈ చిన్న ప్రార్థనను విశదీకరిస్తున్నాను. ప్రభువుకు ఇది అభ్యంతరము కానిచో విశదీకరిస్తున్నాను. అయితే స్నేహితుడా, ఈ ప్రార్థనలో ప్రభువు యొక్క భావమేమిటో మీకు చూపించాలనేదే నా తపన. "నీ రాజ్యము వచ్చుగాక, నీచిత్తము నెరవేరుగాక" నీవు ప్రభువును సమీపిస్తున్నప్పుడు మరియు నీవు గురుతు కొరకు సిద్ధమగుచున్నప్పుడు నిన్ను నీవు మొదట ఖాళీ చేసుకోవలసియున్నది. నీకు నీవుగా ఖాళీ చేసుకోవాలి నీ ఇష్టాన్ని ఖాళీ చేసుకోవాలి; లోకము యొక్క కోరికలకు నీవు ఖాళీ చేసుకోవాలి; నీయొక్క వాంఛలకు నీవు ఖాళీ చేసుకోవాలి. లేనిచో అది పనిచేయదు స్నేహితులారా. ఈ ప్రపంచము యొక్క భాగమును నీవు ఆశిస్తూ అదే సమయములో గురుతును ఆశించినచో దానిని నీవు పొందుకొనలేవు సుమా!

"నాకు ఆ ఆస్తులన్నియూ కావలయును. నాకు ఈ భూములన్నియు కావలయును; నేను కొన్ని పథకాలకు దూరినా పరవాలేదు, నేను వ్యాపారంలోనున్నాను కావున నాకు ఈ డబ్బంతయూ కావాలి, నేను ఒక చిన్న తీగను లాగి కొద్దిపాటి యధార్థత లేకుండా ఉంటాను." స్నేహితులారా, గురతును మీరు అలా పొందుకొనలేరు. దేవుని చిత్తమే సిద్ధించునుగాక. నీవు దేనినైతే కలిగియుండవలసియున్నావో, ప్రభువు దానిని నీకు ఇవ్వబోవుచున్నాడు అయితే నీవు, "నీ చిత్తమే నెరవేరును గాక" అని ఖాళీ హృదయముతో చెప్పవలసియున్నావు.

ఇప్పుడు నీవు నీ యొక్క స్వంత మార్గము కలిగియుండినచో, ప్రభువుతో ఈ విషయములు నీవు మాట్లాడుటకు వెళ్లునపుడు, నీవు ఒప్పించబడవలసియున్నావు. కావున ఇప్పుడు నీవు దేవునితో, నీ చిత్తమే నెరవేరును గాక అని చెప్పుచూ నీ భార్యకన్నా ఇంకొక స్త్రీని బయట నీవు కలిగియున్నావు. నీ భర్తకన్నా వేరే పురుషునిపైన నీ కళ్లను నీవు కలిగియున్నావు మరియు నీ చిత్తమే సిద్ధించును గాక అని నీవు ప్రార్థన చేస్తున్నావు! లేదు, అది నీయొక్క స్వంత చిత్తము, కావున ఇది ఎక్కడికి సంబంధము కలిగియున్నదో చూస్తున్నావా స్నేహితుడా. నీవు ఖాళీగా యుండవలసియున్నావు. లోకము యొక్క విషయాలను పట్టుకుని నీవు ఉండజాలవు. నీవు ఖాళీగాయుండవలసియున్నావు.

ఒక ఖాళీ హృదయము కొరకు దేవునికి వందనములు. స్నేహితులారా అది మాత్రమే కాదు గాని నేను ఈ సువార్తను

అంగీకరించిన నుండి నా యొక్క జీవితములో ఈ ప్రపంచములోనున్న ఏదియూ ప్రియమైనదిగా లేదు. వెనుక నా యొక్క దర్శనమనేది నిత్యజీవమే మరియు నేను బలహీనమగుటకు బదులుగా బలము పొందుకుంటూ ఉంటాను. ఈ రాత్రి ఇచ్చట అనేకమంది ఇదే రకమైన సాక్ష్యమును కలిగిఉన్నారని నేను నమ్ముచున్నాను. ఓ, అవును! ఒకే గమ్యము, ఒకే కోరిక అదేమనగా నీ జీవతములో దేవుని యొక్క చిత్తాన్ని కలిగియుండుట. పరలోకమందు ఏలాగునో, ఆలాగుననే ఇచ్చట భూమిమీద కూడా ఆయన చిత్తము నెరవేరునుగాక.

ఒక సారి పరలోకంలో ఒక వ్యక్తి ఉన్నాడు, అతడు తన యొక్క సొంత చిత్తమును నెరవేర్చుకొనుటకు చూసాడు. (అతనిని మీకు తెలుసా?) అప్పుడు మిఖాయేలు పరలోకమును శుభ్రపరచవలసి వచ్చి ఆ రాజ్యమునుండి వానిని తన్ని త్రోసి వేసియున్నాడు ఎందుచేతననగా అతడు తన యొక్క సొంత చిత్తమునకు చొప్పించుటకు ప్రయత్నించాడు. వాడి పేరే లూసిఫర్. యేసు చాలా కాలము తర్వాత ఇప్పుడు కూడా అదే ప్రార్థన చేయగలుగుచున్నాడు, ***"నీ రాజ్యము వచ్చుగాక, నీచిత్తము పరలోకమందు ఏలాగునో ఆలాగుననే భూమిమీదను నెరవేరును గాక." మత్తయి: 6:10*** పరలోకము శుభ్రమైనదని ఇది చెప్పుచున్నది మరియు అప్పటినుండి అచ్చట దేవుని యొక్క చిత్తమునకు వ్యతిరేకముగా ఆలోచించువారు ఎవరునూలేరు.

నీవెన్నడైననూ, దేవునియొక్క చిత్తమునకు వ్యతిరేకముగా ఆశించినచో లూసిఫర్‌ను తన్నివేసినట్లుగా నిన్ను కూడా ఆయన తన్నివేస్తాడు. వినండి, నేను విద్యను గూర్చో లేక మరి దేనిని గూర్చో మాట్లాడుట లేదు గాని దేవుని వాక్యమునకు విరుద్ధముగానున్న ప్రతి చిన్న విషయమును గూర్చి మాట్లాడుచున్నాను. నీవు ఏదో ఒక దుష్టకార్యమును లేక పడక గదిలో ఒక విషయమును లేక ఒక చిన్న డబ్బును ఆత్మను కలిగియున్నావు అయితే నీవు గురుతును పొందుకొనలేవు.

చిట్ట చివరిగా, నీవు దేవునికి లోబడలేదుగనుక అది నిన్ను శుద్ధీకరణ కొరకు శ్రమల కాలమునకు పంపిస్తుంది. స్నేహితులారా, అటువంటి శ్రమ కాలమునకు వెళ్లవలెనని నేను ఆశించుట లేదు. నా యొక్క శుద్ధీకరణ ఇచ్చటే కావలయునని నేను కోరుచున్నాను. అచ్చట ఉన్న ఓ యవ్వనస్తులారా, మీలో ఎంతమంది దీనికి ఆమేన్ అని చెప్పెదరు? మీ యొక్క శు ద్ధీకరణను ఇచ్చటే కోరుకొనరా? మిమ్ములను ఏ విషయమైనను ఈ విషయములో కలవర పరిచినచో, ఆ విషయమును ఇక్కడే త్యాగం చెయ్యండి: శరీరాశ, నేత్రాశ, ఒక స్నేహితుని ద్వారా తిరుగట. ఎవరో ఒక గొప్ప స్నేహితుని నీవు కలిగియుండి, ఆయనను వెండబడిస్తూ వెళ్లటం మరియు అతనితో తప్పుడు పనులు చేయటం మొ॥ ఆ స్నేహితున్ని మీరు త్యాగం చెయ్యండి (విడిచిపెట్టండి)! యేసు చెప్పినది ఏమనగా నీ కుడి చెయ్యి నిన్ను అభ్యంతర పరిచినచో దానిని పెరికి వేయుము (మత్తయి : 5:30) దీని అర్థమేమనగా ఆ స్నేహితుని నుండి నీవు వేరుకమ్ము. అవును ***"నీ యొక్క కుడికాలు నిన్ను అభ్యంతర పరిచినచో దానిని నరికివేయుము." (మత్తయి: 5:29)*** స్నేహ సంబంధము లేక బంధుత్వ సంబంధము లేక ఇరుగు పొరుగు సంబంధ ప్రభావము అనే బుద్ధిహీన విషయాలను త్యాగం చెయ్యాలి. అట్టి విషయాలను నరికి వేయుము! అవును. మనము అచ్చటనున్నాము.

***"నీ రాజ్యము వచ్చును గాక, నీ చిత్తము భూమియందును నెరవేరును గాక."*** మరియు ఇప్పుడు ఆ తరువాత దానిని వినండి, ***"మా అనుదినాహారము నేడు మాకు దయచేయుము" మత్తయి: 6:11*** ప్రియులారా, యేసయ్య ఒక ఆత్మ సంబంధ వ్యక్తి అయితే అచ్చట ఆయన భౌతికమైన రొట్టె మరియు వెన్నను గూర్చి మాట్లాడుట లేదు అయితే అచ్చట ఆయన గట్టిగా చెప్పుచున్నదేమనగా, "నన్ను జీవాహారముతో పోషించండి ఎందుచేతననగా నేను సరిగ్గా పోషించబడే వరకు ఆ యొక్క గురుతును పొందుకొనలేను." పరిశుద్ధాత్మ కుమ్మరింపులోనికి ప్రవేశించుటకు నీవు సరిగ్గా పోషించబడాలి. అందుచేతనే వాటినన్నిటిని శుభ్రపరుచుటకు EODH అనేది బయటకు వెళ్లినది ఎందుచేతననగా ***"వారి బల్లలన్నియు వాంతితోను కల్మషములతోను నిండియున్నవి, అవి లేని చోటు లేదు." (యెషయా 28:8)*** ఈ యొక్క EODH చెప్పుచున్నదేమనగా, "అది వాంతి ఇది వాంతి, అది వాంతి, ఇది వాంతి" అని. అవునయ్యా, "మరియు ఈ యొక్క EODH అనేది జీవాహారమైయున్నది."

***1 యోహాను: 2:15 "ఈ లోకమును ప్రేమించవద్దు....."***

అవును, స్నేహితుడా, నేను ఈ లోకమును ద్వేషిస్తాను. మీరు ఇంకా అచ్చటికి వెళ్లి, ఆయొక్క దిగంబర స్త్రీలను చూస్తూ, ఆనందిస్తూ మరియు అచ్చట గల ఈ లోకపు సంగీతమును ఆనందించెదరా? దానిని గూర్చి ఒక సహోదరుడు ఇలా చెప్పాడు, "ఆ యొక్క సంగీతము నాకు జబ్బు చేస్తుంటుంది సహో॥ బ్రూన్" అవును, ఆ విషయం విని నేను సంతోషపడ్డాను. నేను ఎప్పుడూ చెప్పుచున్నదేమనగా, "ప్రభువు కొరకు ఇట్టివి త్యాగం చేసిన కొంతమంది ఉన్నారు" అద్భుతమైన

సహోదరుడు దేవుడు ఆయన హృదయంను దీవించును గాక.

ప్రభువు ఈ యొక్క ప్రార్ధనను ఇంకా కొనసాగిస్తున్నారు. ఆయన ఈ యొక్క అన్ని సంవత్సరముల గుండా, నీకు నీ యొక్క ప్రతిదినపు ఆహారాన్ని అనుగ్రహించాడు. నేడు ఇచ్చటనున్న ఈ యొక్క ఆహారము కొరకు వందనములు. అది ఏమి వ్యక్తీకరిస్తుందో మీకు తెలుసా? అది విశ్వాసమును వ్యక్తీకరిస్తుంది. ***"మా అనుదినాహారము నేడు మాకు దయచేయండి"*** విశ్వాస వ్యక్తీకరణ. ఈ మాటలో విశ్వాసమును చూచుట లేదా? విశ్వాసము లేకుండా..." ప్రభువా, మా యొక్క సంవత్సరిక అవసరములన్నియు అనుగ్రహించండి! " అని చెప్పలేవు.

ఆనాడు వారు అరణ్యంలో దినదినము వారి యొక్క ఆహారమును సేకరించుకునేవారు. లేదు, ఆయన, "మంచిది, దానిని నేను మీకు ఇప్పుడు మూడువందల అరవై ఐదు రోజులకు సరిపడా ఆహారమును ఈ రోజే కుమ్మరిస్తాను అని చెప్పలేదు." ఆయన చెప్పెను, "మా అనుదినాహారము నేడు మాకు దయచేయండి" ఇది విశ్వాసమును వ్యక్తీకరిస్తున్నది. ఆ యొక్క పదకొండవ అధ్యాయము చెప్పుచున్నదేమనగా, "అనుదినము మా ఆహారమును ఇవ్వండి" అని. ప్రతిదినము ఆహారమును  మాకు ప్రసాదించండి అని. మీరు గ్రహించారా? "నీతిమంతుడు విశ్వాసమూలముగా జీవించును" రోమా : 1:7.

అయితే కొంతమంది ప్రజలు భవిష్యత్తు మనకు ఎలా ఉంటుదోనని బెంగపడుతూ ఉంటారు, "నా పిల్లలకు ఏం జరుగుతుందో? దీనికేమి అవుతుందో, దానికేమి అవుతుందో?" వారు రెండు, మూడు లేక నాలుగు ఉద్యోగములను కలిగి ఉండుటకు ప్రయత్నిస్తారు మరియు కొంత డబ్బును రహస్యముగా దాచుకుంటారు. అలా డబ్బును రహస్యముగా ఎందుకు దాచుకుంటారనగా వారు అకస్మాత్తుగా చనిపోయినచో వారి కుమారులకు మరియు వారి కుమార్తెలకు చాలినంత డబ్బు ఉంటుంది కదా. మరియు వారిరువురు ఒక పెద్ద వాటాలను పంచుకుంటారు (తల్లిదండ్రులు చనిపోయిన పిమ్మట) అవును, మీరు వారిని కల్మషము చేస్తున్నారు, ఎందుకనగా మీ జీవితాంతములో వారు తమ వాటాల కొరకు గొడవలు చేసుకొని కొట్టుకుంటారు. అయితే నీవు ప్రభువు యొక్క హస్తాలకు సమర్పించుకొనినప్పుడు, ముందుకు కొనసాగి మరియు ప్రభువును సేవించి మరియు ఆయన రాజ్యమును మొదటిగా వెదకవలసియున్నారు. అవునండీ. కొంతమంది ఫించను పొందుకుంటున్నారు అయినప్పటికీ దానితో వారు సంతృప్తి పడుట లేదు వారికి ఇంకొక రెండవ ఉద్యోగము, మూడవ ఉద్యోగము మరియు నాలుగవ ఉద్యోగము కావాలి దానికి వారు చెప్పుచున్న సాకు ఏమనగా, "నేను కొంత ఆహారమును బల్లమీద పెట్టుటకు ప్రయత్నిస్తున్నాను" వారి యొక్క ఉద్యోగము నుండి. వారికి ఫించను వస్తున్నదని ఎవరికీ తెలియదేమోనని ఇలా చెప్తాను," అవును, అవును మంచిది మీరు ఆ బల్ల మీద ఆహారమునుపెట్టండి ఎందుకంటే వారు చనిపోతారేమో? ఇప్పుడు ప్రజలు చేయుచున్నది అదియే మీరు చూచారు, కాలము ముందుకు కొనసాగుచుండగా ప్రభువు రాక ఆలస్యమని వారనుకొనుచున్నారు కావున ఇప్పుడు కొంత భయము వారిని అలుముకొనుచున్నది, "నేను చనిపోయినచో ఏమవుతుంది, నా భార్యకు ఏమవుతుంది, నా పిల్లలు ఏమవుతారు?" స్నేహితుడా నయోమిని గూర్చి ప్రభువే జాగ్రత్త తీసుకున్నారు; రూతును గూర్చి ఆయనే జాగ్రత్త వహించాడు; వారి రక్షణ కొరకు దేవుడే ఒక గొప్ప మార్గమును తయారుచేసియున్నాడు. కొన్నిసార్లు తల్లి మరియు తండ్రి ఇద్దరు కూడా మరణించుట ఇష్టము కావచ్చు అప్పుడు ఆ యొక్క యౌవ్వన అమ్మాయి లేక అబ్బాయి వారి రక్షణ కొరకు వారి గృహంలో ఉండవచ్చు అయితే ఆ యొక్క కొంతమంది ప్రజలు వెనుకకు జారిన స్థితిలో ఉండి, దేవుని వాక్యమునకు విధేయత చూపించరు ఎందుకనగా వారి మీద పొగరుబోతు ఆత్మలు ఉన్నాయి. వారు ఒక సహోదరుని గాని లేక సహోదరిని గాని కదిలించలేరు - అహంకారపు ఆత్మ.

ఇప్పుడు, ఒక మనిషి అలా భయపడుట మొదలవ్వగానే అతని హృదయమంతా భయముతో నిండిపోతుంది, అప్పుడు ఆయన తన గృహమును మరియు పిల్లలను కల్మషము చేస్తాడు. ఓ, అవును! పిల్లలారా మనము అచ్చటనున్నాము.

"మా అనుదినాహారము నేడు మాకు దయచేయుము" మీ విశ్వాసమెక్కడ? నీవు చనిపోయిన తర్వాత పది సంవత్సరములకు సరిపడా ఆహారమును ముందుగానే సేకరించి దాస్తున్నావు ఎందుకనగా అప్పుడు నీ భార్య మరియు పిల్లలు అడుక్కోరాదని అయితే నీ భార్య మరియు పిల్లలు అడుక్కోరాదనే ఆలోచన మంచిదే కావచ్చు గాని దానికొరకు నీవు రెండు లేక మూడు ఉద్యోగాలు చేయుచూ, పెద్ద మొత్తములో ఫించను పొందుకుంటూ మరియు ఒక టాక్సీని కూడా నడుపుతూ, అన్ని రకాలైన ప్రమాదములలో చిక్కుకుంటూ వీటన్నింటికి పైగా **దేవుని వాక్యమును అశ్రద్ధ చేస్తూ, నిన్ను నీవే సమస్యలలోనికి నెట్టుకొనుచున్నావు.** " మా అనుదిన ఆహారమును మాకు దయచేయండి" ఇదియే ఇచ్చట యేసు నీకు

చెప్పుచున్నాడు. కావున అదియే నీ యొక్క విశ్వాసమును అభ్యాసము (సాధకము) చేస్తుంటుంది.

# మేడగది స్థితి - మా ఋణస్తులను మేము క్షమించినట్లుగా

***మత్తయి 6:12, "మా ఋణస్తులను మేము క్షమించియున్న ప్రకారము, మా ఋణములను క్షమించుము".***

ఒక క్రైస్తవునిగా నీవు, దేవుని నుండి క్షమాపణ ఎప్పుడు అడగగలవనగా, నీ యొక్క సహచరులను నీవు క్షమించినప్పుడే. నీ హృదయంలో అభ్యంతరమును కలిగియుండి ఈ ప్రార్థనను చేయలేవు. ఆ యొక్క వ్యక్తి ఇచ్చట నాకు పలానా పలానిది చేసాడు; కావున అవి ఇంకా నా మనసులో ఉన్నవి. పరలోకమందున్న మా యొక్క తండ్రి... వాటిని నేను ఇంకా పట్టించుకొనుచున్నాను. ఆ అమ్మాయిని నేను భరించలేను. ఆమె చుట్టూ ఉండుటకు నేను ఇష్టపడుట లేదు. ఆ సహోదరుని వద్ద ఉండుటకు నాకెంత మాత్రమునూ ఇష్టం లేదు. అవును, ఏదో ఒకటి లేచుచున్నది. ఆయన ఇటువైపు వస్తే నేను అటువైపు వెళ్లిపోతాను, ఎందుకనగా నేను ఆయనను ద్వేషిస్తున్నాను. అలాగైతే ఈ ప్రార్థన నీకు సంబంధించినది కాదు. ఈ ప్రార్థనను చేసే ముందుగా నీవు నీ యొక్క హృదయమును శుభ్రపరచుకోవాలి. ఎందుకనగా ఈ ప్రార్థనలో నీవు చెప్పుచున్నది ఏమనగా "ప్రభువా, ఇచ్చట ఉన్న సహోదరుని ఇదివరకే క్షమించాను మరియు రక్షింపబడని వ్యక్తిని కూడా, అచ్చట ఉన్న పొరుగు వానిని కూడా, వీధిలోనున్న ఆ మనిషిని కూడా, ఆ యొక్క పాపిని నేను ఇది వరకే క్షమించాను, కావున నా యొక్క పాపము కొరకు నన్ను క్షమించండి అని అడుగుట". ఈ యొక్క ప్రార్థనను నీవు ఎలా చెప్పుచున్నావు? నీవు ఒక చచ్చినంత వేషధారివి. నీవు దేవుని యొక్క గృహంలో కూర్చొనుటకు ముందుగానే ఆ అభ్యంతరమును నీవు సరిచేసుకోవాలి. నీవు అచ్చట కూర్చొని మరియు గురుతు వచ్చినచో అప్పుడు దానిని నీవు పొందుకొనలేవు. ఇదియే బైబిలు చెప్పుచున్నది. "నీ రాజ్యము వచ్చుగాక..." ప్రభువా, నా యొక్క పాపములను క్షమించమని నేను మిమ్ములను అడుగుచున్నాను, ఎందుకనగా నాకు విరుద్ధముగా చేసిన ప్రతి ఒక్కరి యొక్క పాపములను నేను ఇదివరకే క్షమించాను గనుక.

మన ప్రభువు మాట్లాడిన ఉపమానమును గూర్చి వినండి. (మత్తయి 18:23-35). అది ఇచ్చట మనకు చెప్పుచున్న విషయమేమనగా ఒక వ్యక్తి తన సహవ్యక్తిని క్షమించకపోవడం అయితే ఆయన యొక్క అధికారి తన యొక్క అన్ని ఋణములను క్షమించుచున్నాడు. ఆ యొక్క యజమానుడు రెండు దేనారముల కొరకు తన యొక్క దాసుడు, తన తోడి సహోదరుని క్షమించలేదని విని ఇలా చెప్పియున్నాడు, "చెడ్డదాసుడా నేను ఇప్పుడు, నీవు నాకు అచ్చియున్నదంతయు చెల్లించువరకు నిన్ను చెరశాలలో వేయిస్తున్నాను!" అదియే ఉపమానము. దాని భావమేమిటో నీకు తెలియునా? దేవుడు ఆయనను తిరిగి ఆ యొక్క వెనుకకు జారిన స్థితిలోనికి విడిచిపెట్టెను పిమ్మట వాడు దయ్యపు చెరశాలలోనికే వెళ్లిపోయెను. అతడు దయ్యముల ద్వారా బంధింపబడియున్నాడని దాని అర్థము అవును, **నీ యొక్క సహోదరుని నీవు క్షమించనిచో, నీ ఆత్మను కూడా నీవు కోల్పోవచ్చు అది ఎంత భయంకరమైనది.**

ఇది ఒక చిన్న మాదిరి మాత్రమే. ప్రతిదినము నీ ఇంటి మీద ఆధిపత్యము చేసేటట్లుగా నీ సహోదరునికి అవకాశమిస్తున్నావు. (ప్రజలు ఎంత దుష్టులో చూడండి!) మూడు నెలలు, నాలుగు నెలలు, "సహోదరుడా, నీకు వందనాలు, సహోదరుడా నీకు వందనాలు. నీవొక మంచి సహోదరునివి నీకు వందనాలు" అంటావు అయితే ఏదో ఒక రోజు నీ యొక్క పనులు ఒత్తిడి వలన అతనిని పిలుచుట మరచిపోయావనుకో. ఆ యొక్క దుష్ట వ్యక్తి నీవు గతంలో చేసిన మేలంతయూ మరచిపోయి నీవెంత చెడ్డవాడువో అని సంఘంలో అందరితో చెప్తుంటాడు. అతడు ఒక దుష్ట మనిషి! అతడు కృతజ్ఞతలేని కుక్క, కృతజ్ఞతా హీనుడు!

ఒకవేళ ఆ వ్యక్తి దుష్టుడు కానిచో, నీవు గత నెలలన్నింటిలో అతనికి చేసిన ఇది మరియు అది, దీనికొరకు, దానికొరకు కృతజ్ఞునిగా ఉంటాడు మరియు ఆయన నీవు ఇంటికి పిలిచి పిమ్మట తన ఇంటి ద్వారమునొద్ద అతనిని నీవు దింపుట పట్టించుకోడు. దానికొరకు అతడు నిన్ను తన మనసులో ఉంచుకోడు.

ఒకవేళ అతడు దుష్టుడైనచో నీవు అతనిని నిన్న దిగబెట్టలేదు గనుక, ఈ రోజు నేను నిన్ను దిగబెడతాను అని చెప్పినపుడు, ఓ సహోదరుడా, ఈ రోజు నేను ఎలాగోలా నేను నా ఇంటికి వెళ్లుటకు మార్గం చూసుకుంటాలే అని అంటాడు. నీవు ఒక దుష్టవ్యక్తివి! నీ లోపల కీడు ఉన్నది, నీలో క్షమించలేని మనసు ఉన్నది. ఓ, అవునండి!

నీవు నీ యొక్క సహోదరులను క్షమించనిచో, అప్పుడు నీవు అభ్యంతరములను కలిగియున్నావు; నీవు గురుతు కొరకు సిద్ధమగుటలేదు. నీవు నీ సహోదరుని క్షమించనిచో, నీవు ఆ మేడగదిలోనికి వెళ్లి పిమ్మట అతనితో లేక అందరితో

ఏక హృదయమును ఎలా కలిగియుండగలవు? ఇవన్నియు ఇచ్చట మనము అతికించవలసియున్నాము. మనము నిరంతరముగా మన యొక్క హృదయాలను మేడగది యొక్క స్థితిలోనికి తీసుకువెళ్లవలసియున్నాము. ఇదియే నేను మాట్లాడుచున్న మేడగదిలోనున్న వారి హృదయాల స్థితి, అవునండీ.

ఇచ్చట కూర్చొనియున్న ప్రతీ ఒక్కరూ వారి యొక్క ఆత్మలలో బయటకు వాటిని నలపవలసియున్నారు. కొంతమంది శీఘ్రముగా కోపపడే చిరాకైన ప్రజలున్నారు. మీరు వారికి ఏదో ఒక చిన్న పొరపాటు చేసినచో ఆ తప్పును పట్టుకొని వారు తమ జీవితమంతా వారి మనసులో ఉంచుకుంటారు. నీవు ఒక చేదైన వ్యక్తివి: చేదు పురుషుడవు, చేదు స్త్రీవి. అలాంటి స్థితిలో నీవెన్నడునూ గురుతును పొందుకొనలేవు. అట్టి స్థితిలో నీవెన్నడునూ మేడ గదిలోనికి వెళ్లలేవు. నేను మీకు సరిగ్గా బోధిస్తున్నానా లేదా? ఈ ప్రార్థన చాలా భావమును కలిగియున్నది.

"మా ఋణస్థులను మేము క్షమించియున్న ప్రకారము మా ఋణములను క్షమించండి" మీరు దేవునికి ఇలా చెప్పుచున్నారు, "నాకు విరుద్ధముగా బోధించినందుకు సహో॥ బ్రూస్‌గారిని నేను క్షమిస్తున్నాను" అవును. నీవు దానిని నమ్ముచున్నావా? ***బోధకులైన మీరు ప్రజలకు సత్యము బోధించినచో, అప్పుడు వారు మిమ్మును ద్వేషిస్తారు. యేసు చెప్పెను, యోహాను 8:40. "దేవుని వలన వినిన సత్యము మీతో చెప్పిన వాడనైన నన్ను మీరిప్పుడు చంపవెదకుచున్నారే;"***

ఇప్పుడు మనము తరువాత విషయమును చూద్దాము, "మమ్మును శోధనలోనికి ప్రవేశింపనీయకుము".

ఇప్పుడు మీరు చూచారా, నీవేమి చేయుచున్నావో, ప్రభువును నీవేమి అడుగుచున్నావో మొదలగువాటన్నింటి మీద నీవు చాలా జాగ్రత్తగా ఉండాలి. "ప్రభువా నన్ను సంరక్షించండి. శోధనలోనికి నేను వెళ్లకుండా తప్పించండి, ఏ యొక్క తప్పిదము చేయవలెనని నేను కోరుకొనుట లేదు." నీవు చాలా జాగరూకతగా (మెళకువగా) నడువవలసియున్నావు.

"దుష్టుని నుండి తప్పించండి: ఎందుకనగా రాజ్యము నీదైయున్నది..." ఈ యొక్క సమస్త ప్రార్థన మేడగది ప్రార్థనయైయున్నది. "ఎందుకనగా రాజ్యము మీదైయున్నది" "ప్రభువా, నేను ఎన్నడూ శోధనలోనికి ప్రవేశించకన్నా నన్ను నడిపించండి రాజ్యము మీదైయున్నది, అనగా గురుతు మరియు పరిశుద్ధాత్మ కుమ్మరింపు మీదైయున్నది. "దీనిని ఇంకో మాటలో చెప్పాలంటే" మీ వద్ద గురుతు ఉన్నది. మీరే కుమ్మరింపును పట్టుకుని యున్నారు, దేవత్వము యొక్క సంపూర్ణతను మీరు పట్టుకుని యున్నారు ఇది మీకు సంభవించినది! కావున దీనిని మీరు నాకు ఇవ్వనిచో, నేను దీనిని పొందుకొనలేను." < ఎందుకనగా రాజ్యము మీదై యున్నది...> రాజ్యముతోను మరియు శక్తితోను ఏమి జరుగబోవుచున్నదో చూడండి. మీరు గ్రహించారా? రాజ్యమునకు ముడిపడియున్న శక్తి ఒకటి యున్నది.

***అపొ॥ కా॥ 1:6-8, "కాబట్టి వారు కూడివచ్చినప్పుడు-ప్రభువా, యీ కాలమందు ఇశ్రాయేలునకు రాజ్యమును మరల అనుగ్రహించెదవా? అని ఆయనను అడుగగా ఆయన -కాలములను సమయములను తండ్రి తన స్వాధీనమందుంచుకొనియున్నాడు; వాటిని తెలుసుకొనుట మీ పనికాదు. అయినను పరిశుద్ధాత్మ మీ మీదికి వచ్చునపుడు మీరు శక్తినొందెదరు గనుక యెరూషలేములోను, యూదయ సమరయ దేశమందంతట భూదిగంతముల వరకును నాకు సాక్షులైయుందురని వారితో చెప్పెను".***

మత్తయి 6:14 " ఎందుకనగా రాజ్యము, బలము, మహిమయు నీవైయున్నవి. ఆమేన్". ప్రభువు ఈ యొక్క ప్రార్థనను, రాజ్యముతో ప్రారంభించారు మరియు రాజ్యముతో అంతము చేశారు అనగా ఈ యొక్క అంత్యకాలంలో వధువు కొరకు శక్తి మరియు మహిమ ఎచ్చట ఉన్నదో నీకు చూపించుట కొరకు ఆ రెండు కూడా రాజ్యములో అతికించబడియున్నవి అదియే పరిశుద్ధాత్మ యొక్క కుమ్మరింపు. ప్రభువు మరియొక పరిశుద్ధాత్మ కుమ్మరింపు (కడవరి వర్షం) తో వచ్చువరకు మీరు దేవుని కుమారుల ప్రత్యక్షతను, ఎత్తబాటును, మృతులను సమాధిలోనుండి లేపుటకు కావలసిన శక్తిని మరియు ఈ భూమి నుండి పైకి పోవుటకు కావలసిన శక్తియు చూడలేరు.

స్నేహితులారా, ఈ యొక్క రాత్రి ఈ చిన్న వర్తమానమును మీరు గ్రహించారని నేను నమ్ముచున్నాను. ఈ యొక్క వర్తమానము ఈ రీతిగా వస్తుందని నేను ఎన్నడూ భావించలేదు, నేను ఆ మరునాడు రాత్రి ఆ గదిలో ధ్యానించుచుండగా, పరిశుద్ధాత్మ నావద్దకు వచ్చి, "మేడగదిలోనున్న వారి హృదయాల స్థితి" అని నాతో గుసగుసలాడెను. నేను చెప్పాను, ఒక్క నిముషము ఆగండి, శిష్యులు చేయాలనుకున్న ప్రార్థన ఇదియే ఇట్టి హృదయాల స్థితియే వారందరినీ ఏక హృదయము మరియు ఏకాత్మతో ఉన్నట్లు చేసినది. వారు ఒకరినొకరు క్షమించుకున్నారు, వారు చేదును కలిగిలేరు, వారిలో స్వార్థము లేదు, ప్రభువును వారు వెంబడించాక వారు లోకాశలను కలిగిలేరు.

ఇందుచేతనే వారంతా ఏక హృదయంతో మరియు ఏక మనస్సుతో మేడగదిలో కూడుకున్నారు. కావున ఈ రాత్రి ఈ వర్తమానమును నేను పిలుచుచున్నదేమనగా, "ప్రభువా, ప్రార్థించుట మాకు నేర్పించండి" అయితే పరిశుద్ధాత్మ ద్వారా నాకు ఇచ్చిన అంశం యొక్క పేరు, "మేడగదిలోనున్న వారి హృదయాల స్థితి" ఎవరైనా గురుతును పొందుకొనుటకు ఆశకలిగియున్నచో, ఈ టేపు కొరకు ఎదురుచూచుచున్నచో దానిని పొందుకొనుటకు ఇవి సూచనలని వారు గుర్తించెదరు.

"ప్రభువా, ప్రార్థించుట మాకు నేర్పించండి" పరిశుద్ధాత్మ కుమ్మరింపు ఎలా పొందుకొనవలెనో ఆయన వారికి బోధించాడు. దేవుని యొక్క సర్వ సంపూర్ణతను ఎలా పొందుకొనవలెనో ఆయన వారికి బోధించాడు. ఆ యొక్క గురుతును ఎలా పొందుకొనవలెనో ఆయన వారికి బోధించాడు.

# దేవుని వాగ్దానాలు పొందుకొనుటకు, మన శరీరము మరియు ప్రాణమును సమర్పించాలి

మన యొక్క పాపములన్నియు రక్తము క్రింద ఉన్నవని నిశ్చయత కలిగియుండవలెను, కావున మనము ప్రభువును చేరుకొనగలము, సంఘముగా ఎవరైతే అనారోగ్యముగా మరియు బలహీనులుగా ఉన్నారో ఆ యొక్క సహోదరి సహోదరుల పక్షముగా. పరిశుద్ధగ్రంథము మనకు చెప్పుచున్నదేమనగా నీ పాపములను ఒకనితో ఒకడు ఒప్పుకొనుడి ఒకడు స్వస్థతపొందునట్లు, ఒకనికొకరు ఒకడు ప్రార్ధన చేయుడి, పాపము దేవుని నుండి మనిషిని వేరుచేస్తుంది పాపమనేది ప్రజల యొక్క రక్షణను ఆటంకపరుస్తుంది. ఇది వారి యొక్క స్వస్థతను ఆటంకపరుస్తుంది. ఇది ఇతరుల యొక్క స్వస్థతను ఆటంకపరుస్తుంది. ఒప్పుకొని పాపములు మన జీవితంలో ఏవైనను ఉన్నాయని మనం భావించినచో సంఘముగాని లేక ప్రార్థనకు వచ్చు ఇతరులు గాని చేయవలసినది ఏమనగా వాటిని మనము రక్తము క్రింద పెట్టవలసియున్నాము. నేను నా పాపములను రక్తము క్రింద పెట్టుచున్నాను. ఈ రోజు ఈ సభకు వచ్చుట కొరకు కూడా దానిని నేను చేయవలసియున్నాను. మనమందరము దానిని చేద్దాము. మనమందరము మారుమనస్సు పొందు పాపులుగా మన యొక్క పాపములను ఒప్పుకొనుచూ, మన తలంపులలో మరియు మాటలలో, క్రియలో చేయు ప్రతి తప్పిదములను రక్తము క్రిందపెడదాము.

మన యొక్క గర్వమే ప్రభువు దృష్టిలో గొప్ప పాపము. మన యొక్క డంబములు చెప్పుకోవటము, మన దుష్ట తలంపులు, ఇతరులను విమర్శించే ధోరణి, ఇతరులకు తీర్పు తీర్చే వైఖరి దేవుని గృహములో మన యొక్క అగౌరవభావము, మన ప్రార్థనా లేమి, అంకిత భావము లేకపోవటము, ధ్యానము లేకపోవటము **మొదలగునవన్నీ పాపములే అయితే వీటిని మనము ఆలోచించము.** ఆయన యొక్క ఆత్మకు సమర్పించుకోకపోవటం, పరిచర్య కొరకు సహకారము లేకపోవటం, వాక్యం బయటకు వచ్చినప్పుడు ఆయనను గూర్చి ఆలోచించలేకపోవటం, వాక్యం బయటకు వచ్చినపుడు దానిని ధ్యానించలేకపోవటం, నీ ప్రార్థనా గదిలో అంకిత భావం లేకపోవటం మొదలగునవి.

కావున నేను ఆ యొక్క అంశమైన "దేవుని యొక్క వాగ్దానాలు పొందుకొనుటకు మనము తప్పక మన శరీరాత్మలను సమర్పించాలి" అనే అంశము మీద కొద్దిగా నేను మాట్లాడవలెనని కోరుకొనుచున్నాను.

మనము దేవుని యొక్క వాగ్దానమనే గొప్ప దర్శనము వద్దకు వచ్చియున్నాము మరియు అది ఈ వర్తమానములో చాలా సంవత్సరములుగా ఉన్నది. సర్వప్రపంచ వ్యాప్తముగా నున్న ప్రజలు ఇప్పుడు మేల్కొనుచున్నారు. దేవుని ప్రవక్త నిద్రించిన అనేక సంవత్సరముల తర్వాత, ఈ యొక్క గొప్ప దేవుని వాగ్దాన దర్శనము కొరకు ప్రజలు ఎదురుచూస్తున్నారు. దేవుని వాగ్దానము గూర్చి, స్వస్థతను గూర్చి మనము దేవుని యొక్క ఏ యొక్క వాగ్దానమును గూర్చియైనను ఆయనను మీరు సమీపించే విధానమును గూర్చి నేను మీకు ఒక హెచ్చరికను పంపాలనుకుంటున్నాను ఎందుకనగా ఆయనను సమీపించుటకు సరియైన విధానమున్నది మరియు తప్పైన విధానమున్నది. ప్రభువు నుండి ఏదైనను పొందుకొనుటకు, మనలను మనము అనగా మన శరీర ఆత్మ ప్రాణములను ఆయనకు సమర్పింపవలసియున్నాము. ఈ యొక్క దేవుని వాగ్దానములును గూర్చి మనము అనేక సంవత్సరాలుగా వినినను మరియు మీరు రాబోవు కొద్ది సంవత్సరాలలో విని కూర్చున్నప్పటికీ <u>ఈ యొక్క వాగ్దానమును పొందుకొనుటకు సరిగ్గా సమీపించే విధానమొకటున్నది అదేమనగా మీరు మీ యొక్క శరీర ప్రాణములను సమర్పించటయే.</u>

దేవుని యొక్క వాగ్దానమును వారు పొందుకొనిన విధానము ఆ యొక్క తొమ్మిది రోజులలో మేడగదిలో చాలా అద్భుతముగా ప్రదర్శింపబడినది. వాగ్దానము వచ్చువరకు స్తుతించుటకు, మహిమ పరచుటకు దేవునిని ఘనపరచుటకు,

ప్రభువు అచ్చటికి వారిని పంపించియున్నారు. ఇది శరీర, ఆత్మ మరియు ప్రాణము యొక్క సమర్పణ. దేవుని యొక్క వాగ్దానమును పొందుకొనుటకు, ఇచ్చట ఉన్న నీవు మరియు అచ్చట ఉన్నవారు అనగా దేవుని యొక్క వాగ్దానమును గూర్చి వినుచున్న వారంతా దేవునికి వారంతా సమర్పించుకొనవలసియున్నారు. మీరు లోకమునకు సగభాగము మరియు వాగ్దానమునకు సగభాగము మరియు దేవునికి సగభాగము సమర్పించుకొనలేరు. ఒకే సమయంలో దేవునిని మరియు సిరిని ఒక వ్యక్తి సేవించలేడు. అతడు ఒకరిని ప్రేమించి ఒకరిని ద్వేషిస్తాడు లేదా ఒకరిని ద్వేషించి ఇంకొకరిని ప్రేమిస్తాడు. నీవు ప్రభువుకు నీ యొక్క సమస్తమును అర్పించవలెను. నీవు ఈ వాగ్దానమును నమ్ముచున్నచో, దేవుని వాక్యమునకు నీవు సంపూర్ణ అంకితము చేసుకొనవలెను మరియు ప్రభువునకు కూడా మరియు ఎట్టి పరిస్థితిలోనైనా దేవుని వాగ్దానమును పొందుకొనుటకు నీవు సంపూర్ణ అంకితము చేసుకొనవలెను. భూమి మీద నీవు దేనిని కోల్పోవుచున్నావో అనేది కాదు, ఎటువంటి వెల నీవు చెల్లించుచున్నావో అనికాదు, ఎటువంటి బాధను నీవు అనుభవిస్తున్నావో కాదు గాని నీవు అంకితము మాత్రమే చేసుకొనవలెను.

మన యొక్క రక్షణను కొనటానికి ప్రభువు గొప్ప అంకితము చేసాడు. ఆయనకేమి జరుగుతుందోనని లేఖనములను చదువుట ద్వారా ఆయన ముందుగా తెలుసుకున్నారు. నేను నమ్ముచున్నదేమనగా, ఆయన యెషయా 53వ అధ్యాయమును చదివి ఆయన శ్రమను అనుభవింపబోవు దానినంతటిని చూచాడు అయితే మన యొక్క రక్షణను కొనుట కొరకు ఆయన అంకితము చేసుకున్నాడు. ఆ యొక్క అంకితం (త్యాగం) ఎవరూ భరించలేనంత గొప్పది-ఎవరూ కూడా, శిష్యులు కూడా. ఆ యొక్క అంకితము చాలా గొప్పది ఎందుకనగా ఆయన బాధను అనుభవించే పరిస్థితికి వచ్చినపుడు మరియు వెల చెల్లించే స్థితికి వచ్చినపుడు ఆయన తన రక్తమును చెమటగా కార్చాడు మరియు ఆయన తండ్రిని ఇలా ప్రార్థించాడు, ***"తండ్రీ, ఈ గిన్నెను నా యొద్ద నుండి తీసివేయుము అయినను నా చిత్తము కాదు గాని నీ చిత్తమే"*** ఆ యొక్క అంకితాన్ని చూచారా? "ప్రభువా, నాకు సులువైన మార్గము కావాలి అయితే ఒకవేళ నేను ఆ యొక్క కఠకైన మార్గము గుండా వెళ్లవలసి వచ్చినచో నేను సమర్పించుకుంటాను". అదియే సమర్పణ. అదియే ఆత్మకు సంపూర్ణ సమర్పణ. పరిశుద్ధ గ్రంథములో నేను చూచిన అనగా దేవుని ఆత్మకు అర్పించుకొనిన గొప్ప అర్పణ. దేవుని యొక్క చిత్తమునకు, దేవుని యొక్క ఉద్దేశ్యమునకు మరియు దేవుని యొక్క వాగ్దానమునకు చేసే గొప్ప అర్పణ అనేది గెత్సెమనే తోటలో ఒలీవ కొండమీద జరిగినది. మీరు హింసను గూర్చి, మానసిక ఒత్తిడిని గూర్చి, ఆలోచించండి ఎందుకనగా ఆయన చెమటనే రక్తముగా కార్చాడు.

***హెబ్రీ 12:4, "మీరు పాపముతో పోరాడుటలో రక్తము కారునంతగా ఇంకా దానిని ఎదిరింపలేదు".***

సహో॥ పౌలుగారు చెప్పినదేమనగా ప్రభువు ఆ పర్వతము మీదికి ఆ రోజు వచ్చు దయ్యములను జయించాడు. ఆయన ఈ మాటలను ఉపయోగించాడు, "అయితే ***ఇది మీ ఘడియయు, అంధకార సంబంధమైన అధికారము అనెను".***

ప్రభువును శోధించుటకు ఆయన యొక్క ఉద్దేశ్యము మార్చుటకు ఆ పర్వతము మీదికి నరకము నుండి ఎన్ని దయ్యములు విడుదల పొంది వెళ్లియున్నవో మీరు ఊహించండి. ఆయన చెప్పెను, ***"అయినను నా ఇష్టము కాదు నీ చిత్తమే సిద్ధించును గాక" అని ప్రార్థించెను. లూకా 22:42.***

అది అద్భుతము కాదా? అది జరుగకు మునుపే ఆ మార్గము యొక్క ప్రతి మెట్టు ఆయనకు తెలియును. ఆయన ఎంత భయమును కలిగియున్నాడో, అతని యొక్క ముఖము నుండి ఎంత రక్తము కారినదో మరియు ఆయన యొక్క చేతులు తన యొక్క అంగీ అంతటితో తుడిచిపోయెను, దయ్యము యొక్క ఒత్తిడి మూలముగా. (ఆయన కూడా ఒక మానవ మాత్రుడే కదా) ఆయన ఇంకా ఇలా ప్రార్థన చేసెను. "అయినను నా ఇష్టము కాదు నీ చిత్తమే" ఆయన అలా వెళ్లి ముమ్మారు ప్రార్థించెను. అయినను జవాబు లేదు. మరియు పిమ్మట ఆయన సమర్పించుకున్నాడు ఆయన చెప్పెను, "నేను మరణించవలసినచో మరణిస్తాను" అవును, ఆయన ఆ క్షణములో తండ్రిని దుఃఖపెట్టదలచుకోలేదు సమర్పించుకున్నాడు. స్నేహితులారా, దేవుని యొక్క వాగ్దానము మనకు బోధింపబడుట మనము వినినపుడు, ఒక ప్రత్యేకమైన చేరువయ్యే విధానమున్నది అదేమనగా నీవు అంకితము చేసుకొనవలెను మరియు నీవు ఆ యొక్క వాగ్దానమునకు సమర్పించుకొనవలెను అప్పుడు ఎట్టి పరిస్థితిలోనైనా నేను ఆ వాగ్దానమును పొందుకుంటాను అని నీవు నిశ్చయించుకొనవలెను. అవును. ఎత్తబాటు అనేది నిత్యజీవంలో దాగియున్నది, మరియు దేవుని యొక్క గొప్ప వాగ్దానములో దాగియున్నది. పిమ్మట దేవుని యొక్క వాగ్దానమునకు నీవు వచ్చునపుడు ఆ యొక్క దేవుని వాగ్దానపు విశ్వాసము కొరకు పోరాడవలెను. దేవుని వాగ్దానము యొక్క విశ్వాసము ఉన్నది మరియు మనలోనున్న ప్రతీ ఒక్క దానితో కూడా ఆ విశ్వాసము కొరకు మనము పోరాటము చేయవలెను. మనము సమస్త భిన్న బోధనలకు వ్యతిరేకముగా పోరాడుచు మరియు మన ముందు ఉంచబడిన దేవుని వాగ్దాన దర్శనములను కాపాడుకొనవలెను.

# వాగ్దానము చేయబడిన కుమ్మరింపు కొరకు సిద్ధపాటు జీవితము

దేవుని యొక్క వాగ్దానమును పొందుకొనుటకు దానికి అర్హత సాధించుటకు మన యొక్క జీవితములను మనము సిద్ధము చేసుకొనవలసి యున్నది నేను నమ్ముచూ ఉన్నాను అని కేవలం చెప్పటం మాత్రం కాదు గాని నీవు నమ్మినచో క్రియలు కూడా నీ వెంబడి వచ్చును. మీరు మీ యొక్క జీవితాలను సరిచేసుకోవలసియున్నది; మీరు మీ యొక్క రక్షణను కాపాడుకొనవలెను మీ జీవితములో నున్న ప్రతి పాపమును శుద్ధిచేసుకొనవలెను. నీవు దానికి (పాపానికి) వ్యతిరేకముగా ఉండాలి. ద్వేషించాలి మరియు కోరుకోరాదు. కొన్ని సార్లు సులువుగా చిక్కులు పెట్టు పాపములో మీరు పడుతున్నప్పుడు వాటిని మీరు జయించవలసియున్నారు.

దీనిని గూర్చి విల్లియం బ్రాన్‌హాం గారు చెప్పినదేమనగా

సంపూర్ణ విధేయత గురుతును పొందకొనుటకు అర్హత కలుగజేయును.

***ప్రవక్తమాట:- దేవుని వాక్యమునకు గల సంపూర్ణ విధేయత అనేది గురుతును పొందుకొనుటకు గల హక్కును కలుగజేస్తుంది. (గురుతు 63-70901 ఉ॥ ).***

సహోదరులారా, ఈ పై మాట ఇది చాలా ఒక భయంకరమైన మాట.

## గురుతుకు బయటనున్న వారందరూ నశించెదరు

ప్రవక్త మాట:- మరియు పరిశుద్ధాత్మ యొక్క గురుతుకు ఆవలనున్న వారందరూ నశించెదరు. (గురుతు 63-0901 ఉ॥ ).

దాని అర్థమేమనగా ఎత్తబాటు వచ్చినపుడు అది నిన్ను విడిచిపెడుతుంది అయితే ఇప్పుడు చెప్పండి ఏది మనకు అత్యంత ప్రాముఖ్యమైనది? మన గృహమా? మన భూములా? మన ఉద్యోగాలా? మన పిల్లల కొరకు చదువులా? విశ్వవిద్యాలయాలా? ఇప్పుడు ఏ ఒక్కరికొరకైనా అట్టి రకమైన దర్శనమున్నచో (లోకాశలు) అట్టివారు ఇచ్చట కూర్చొనియున్న విషయములను గ్రహించుట లేదు. సహోదరులారా, ఈ ఘడియ యొక్క అగత్యము మీరు ఎరిగినచో అప్పుడు కేవలం నేడు ఒకే ఒక్క ప్రాముఖ్యమైన విషయమున్నదని మీరు అర్థము చేసుకొనెదరు అదేమనగా నిత్యజీవము మరియు దేవుని వాగ్దానమును స్వీకరించుటయే. ఒకవేళ ఆ వాగ్దానము రాక మునుపే నీవు మరణించినచో, నీవు ప్రభువు యొద్దకు వెళ్లెదవు అయితే వాస్తవమేమిటనగా నీవు నీ యొక్క ఆత్మను మరియు నీ పిల్లల యొక్క ఆత్మలను సిద్ధపరచుకొనవలసియున్నావు.

నీయొక్క పిల్లలకు ఆ వాగ్దానమును సోకనివ్వాలి, వారి జీవితములో ఏది ప్రాముఖ్యమైనదో వారు తెలుసుకొనేటట్లుగా అట్టి స్థాయికి వారిని మీరు తీసుకురావాలి వారికి ఎలా తెలియచేయాలో మనము అజ్ఞానులమేమీ కాదు... మనము చదవాలి, మనము వ్రాయాలి మనము కొంత విద్యను కలిగియుండాలి, మనము ఒక వృత్తిని కలిగిఉండాలి, మనము ఏదో ఒకటి చేయాలి... అయితే స్నేహితులారా వినండి, వీటన్నింటి కంటే అతీతముగా దేవుని వాగ్దానములను చూచేటట్లుగా మీ పిల్లను మీరుపెంచాలి. దేవుని యొక్క వాగ్దానము వైపుగా వారు చూచేటట్లుగా నీవు చేసినచో, అప్పుడు వారు, "అవును, నేను ఇచ్చట జీవించాలి అయితే అతి గొప్ప ప్రాముఖ్యమైన విషయమేదనగా దేవుని వాగ్దానమే" అని చెప్పెదరు.

అదియే మధ్య దారి. అలా గాక, మీరు మీ యొక్క పిల్లలను గొప్ప లోకాశలకు పురిగొల్పినచో, అప్పుడు దేవుని వాక్యమునకు మీరు వారి ఆత్మలను మొద్దుబారినట్లుగా చేయుదురు, రక్షణ కొరకు వారి ఆత్మలను మొద్దుసుద్దలుగా చేయుదురు. వారి యొక్క మనసు అనేది యవ్వనము మరియు మృదువైనది. మీరు ఒక ప్రత్యేకమైన వయసు నుండి ఇచ్చట ఒక గొప్ప వృత్తి ఉన్నది మరియు అచ్చట ఒక గొప్ప ఉద్యోగమున్నది మరియు నీవు ఇచ్చట ఒక గొప్ప డాక్టరువి కావాలి మరియు నీవు మన ఊరిలో గొప్ప శాస్త్రవేత్తవు కావాలి మరియు నేను నాయొక్క అమ్మాయిని లేక అబ్బాయిని అచ్చటకు పంపించాలనుకొనుచున్నాను, అనేటటువంటి ఇట్టి పాటలను మీరు మీ పిల్లల వద్ద పాడుచున్నచో అప్పుడు మీరు నిత్యజీవమనే దర్శనాన్ని కలిగిలేరు.

# నిత్యజీవమును గూర్చి దర్శనము- ఎత్తబాటు

"సహో॥ బ్రూస్ గారు, అది మీ యొక్క అభిప్రాయము" అయితే పరిశుద్ధ గ్రంథము ఏమి చెప్పుచున్నది? ***మత్తయి: 6:33 "కాబట్టి మీరు ఆయన రాజ్యమును నీతిని మొదట వెదకుడి; అప్పుడవన్నియూ మీకు అనుగ్రహింపబడును."***

స్నేహితులారా, మనలో కొంతమంది మన పిల్లల యొక్క భవిష్యత్తును గూర్చి భయపడుతుంటాము. అయితే

<u>ఇదియే</u> మీ పిల్లల యొక్క భవిష్యత్తు ఎత్తబాటే. **మీ పిల్లల యొక్క భవిష్యత్తు; గురుతే మీ పిల్లల యొక్క భవిష్యత్తు;** దేవుని యొక్క కుమారులుగా మరియు కుమార్తెలుగా మారటమే మీ పిల్లల యొక్క భవిష్యత్తు ఇదియే భవిష్యత్తు. ఏ యొక్క కుటుంబమైనా గాని వారి యొక్క పిల్లల కొరకు సిద్ధపాటు చేసే గొప్ప సిద్ధపాటు ఏమనగా వారిని నిత్యజీవమునకు గురిపెట్టటమే. నేను సత్యము చెప్పుచున్నానో లేదో చెప్పండి! ప్రియులారా, నా పిల్లల కొరకైతే అదియే నాయొక్క కోరిక; నా సంఘము కొరకు కూడా అదియే నా కోరిక; ప్రతి ఒక్కరి కొరకు అదియే నా యొక్క కోరిక.

నిశ్చయముగా, నా పిల్లలను, వారి ఆత్మలను మొద్దుబరిచే అటువంటి పరిసరాలకు మరియు దేవుని వాక్యం నుండి దూరం చేసే అట్టి పరిసరాలకు (University లకు లేక విశ్వవిద్యాలయాలకు) నేను ఎందుకు పంపించాలి వారు వెళ్లుట మరియు వచ్చుట కనీసం ఎరుగక, వారిని సాధారణ సంఘ సభ్యులుగా చేస్తూ, సంపూర్ణ కామముతోను, సంపూర్ణ వాంఛతోను, సంపూర్ణ విద్యతోను, మరియు లోకము కొరకు గొప్ప వాంఛలతోను... ఒక లక్షాధికారిగా మారుట కొరకు ధనవంతునిగాను మరియు విద్యావేత్తగాను మారుటకా? ఈ లోకంలో ఏమున్నది? ప్రియులారా, నేడు ఈ ప్రపంచము దానిని కలిగియున్నది అయినప్పటికీ దానితో వారు సంతోషముగా లేరు. క్రైస్తవులు వారి యొక్క రక్షణను ఎందుకు అమ్ముకొనుచున్నారు? కావున వారు ఆత్మకు అర్పించుకొనేటట్లుగాను, దేవుని వాగ్దానమునకు సమర్పించుకొనేటట్లుగాను మనము వారికి బోధించాలి, వారి జీవితాలలో ఏవో కొన్ని పొరపాట్లు ఉన్నచో, వారు ప్రార్థన చేసుకొనుటకు వెళ్లవలెనని, ప్రభువుముందు మోకాళ్లునవలెనని, అర్పించవలెనని, వారి యొక్క దురాలవాట్ల నుండి విడిపించమని ప్రభువును వారు ప్రార్థించేటట్లుగా వారికి మనము నేర్పించాలి. మీరు కూడా వారితో కలిసి ప్రార్థించండి మరియు ముందుకు కొనసాగండి.

దేవునిని సమీపించే ఒక సరియైన మార్గమున్నది, అయితే ఆ మార్గము కొరకు నీవు నిరాశ కల్గిఉండాలి స్నేహితులారా, దేవుని ప్రవక్త ఉదయకాలములో <u>గురుతు</u> అనే వర్తమానమును చెప్పారు పిమ్మట అదే రోజు సాయంకాలమున <u>నిరాశ</u> అనే వర్తమానమును చెప్పారు, కావున ఆ యొక్క రెండు వర్తమానాలు ఒక దానికొకటి సంబంధము కలిగిఉన్నాయి ఆయన చెప్పిన మాటను వినండి.

## <u>మనము నిరాశను కలిగి ఉండాలి లేనిచో నశిస్తాము</u>

<u>ప్రవక్త మాట:-</u> ఓ, సంఘమా, మీరు లేచి మిమ్ములను మీరు కదిలించు కొనండి మీ మనస్సాక్షిని పిండుకోండి; ఈ ఘడియలో మిమ్మల్ని మీరు లేవనెత్తుకోండి. మనము <u>నిరాశలోనికి వెళ్లాలి లేనిచో నశిస్తాము.</u> ప్రభువు వద్దనుండి ఏదో ఒకటి వస్తున్నది. ఇది <u>యెహెూవా ఈలాగు సెలవిచ్చుచున్నాడు</u> అని నాకు తెలియును. ఏదో ఒకటి రాబోవుచున్నది మరియు మనము నిరాశలోనికి వెళ్లుట ఎంతో మంచిది. ఇది జీవము మరియు మరణమునకు మధ్యలో ఉన్నది. ఇది మనగుండా వెళ్లుచున్నది అయితే మనము దానిని చూడలేకపోవచ్చు. (నిరాశ లేక నిస్పృహ- 63-0901 సా॥).

మీరు దీనిని భారతదేశములో వినినా, ఆఫ్రికా దేశములో వింటున్నా మరియు ప్రపంచము యొక్క మిగతా భాగాలలో వింటున్నా గాని ఈ వాగ్దానమును పొందుకొనే క్రమంలో మీరు మీ యొక్క పాత జీవితంలోనే కొనసాగుచు, "ఆ వాగ్దానము రాబోవుచున్నది మరియు ఆ వాగ్దానమును నేను పొందుకోబోవుచున్నాను అని. పాటపాడుతున్నంత మాత్రాన నీవు దానిని పొందుకొనలేవు" మీ యొక్క రక్షణను మీరు భయముతోను మరియు వణుకుతోను కొనసాగించండి. అచ్చట ఉన్న ఓ సంఘమా, మీరేమి ధరిస్తున్నారో దానిని మార్చుకొనుట మంచిది మరియు వారు సంపూర్ణ వస్త్రములు వేసుకొనుట మంచిది, మంచి బూట్లు వేసుకొనండి మరియు స్త్రీలైన మీరు మీ జుత్తు కత్తిరించుకొనకండి వారు సరిగ్గా మాట్లాడవలెను మరియు సరిగ్గా ప్రవర్తించవలెను మరియు ఈ కాలవర్తమానము యొక్క అ, ఆ, లు ఇ, ఈ, లు అన్వయించుకొనవలెను. మీరు వాటిని సగం హృదయముతో చేయలేరు మరియు దీనిని మీరు నిరాశతో చేయవలసియున్నారు. మీరు ఈ యొక్క వాగ్దానము కొరకు నిరాశతో సిద్ధముకావలసియున్నారు.

స్నేహితులారా, ప్రతి ఒక్క కుటుంబము కూడా వారియొక్క పిల్లల హృదయములలో ఈ యొక్క దర్శనమును ఉంచుట, వారి యొక్క బాధ్యత... వారి చిన్న వయస్సు నుండి కూడా లోకానికి సంబంధించిన ఒక గొప్ప ఈ కోరికను లేక ఒక గొప్ప ఆ వాంఛను వారి ముందు ఉంచేకన్నా నిత్యజీవ దర్శనాన్ని వారి ముందు ఉంచాలి. ఎందుకనగా అవన్నియు నశించును. "పిల్లలారా, మనము ఈ యొక్క ఎత్తబాటులో ఉండాలి!" అనే వాంఛను వారి ముందు మీరు పెట్టాలి.

నా యొక్క పిల్లలు వారి యొక్క పదవ సంవత్సరంలోనే నా కుడి ప్రక్కను ఒకరు మరియు నా ఎడమ ప్రక్కను ఒకరు పండుకొని మరియు వారి యొక్క నాలుగవ సంవత్సరంలోనే ఇలా చెప్పారు, "నాన్నా, ఆ ఎత్తబాటు నేనెలా అయినా

కోరుకొనుచున్నాను మీకు తెలుసా" నేనును దానిని విన్నాను, దానినెన్నడూ మర్చిపోలేదు. నేను చెప్పాను, "ఒక విత్తనము నాటబడినది" అటు పిమ్మట, నేను ప్రసంగం ముగించిన వెంటనే వేదిక ప్రక్కకు వెళ్లి అచ్చట కూర్చున్నది. ఒక దినము నేను ఆమె వైపు చూచాను (ఆమె ఐదు లేక ఆరు సంవత్సరముల వయస్సు గలది) మరియు ఆమె ఏడ్చుచుండుట నేను చూచాను కావున ఏమి జరుగుచున్నదో నేను అర్థం చేసుకున్నాను, నీవెందుకు ఏడ్చుచున్నావు? ఎవరైనా నిన్ను కలవర పరిచారా? అని నేను అడిగాను. లేదు నాన్నగారు, ఏదో, ఏదో నాలోపల జరుగుచున్నది.... నేను ఏడ్చేటట్టుగా ఏదో నన్ను తాకుచున్నది."

సహోదరులారా, ఆత్మకు ఎలా మనము అర్పించుకొనవలెనో వారికి మనము బోధించాలి; ఒకరికొకరు ఎలా క్షమించుకొనవలెనో మనము నేర్పించాలి; ఈ జీవితము తరువాత నిత్యజీవమును ఎలా మనస్సులో ఉంచుకుని ఆనందించాలో వారికి నేర్పించాలి. దానిని ఏమి తయారుచేసినది.... ఎత్తబాటులో వెళ్లుటకు నేను అతి కష్టం మీదనైనా కోరుకొనుచున్నాను ప్రియులారా, నేను నా పిల్లల వద్ద కూర్చొని ఈ జీవితము తర్వాత మనము కలిగి ఉండబోవు జీవితమును గూర్చి వారికి చెప్పు, ఉండేవాడిని. ఈ విషయాలు నా పిల్లలను సంతోషములోనికి వెళ్లేవి. వెయ్యేండ్ల రాజ్యములో మనము కలిగి ఉండబోవు యాపిల్ పళ్లు గూర్చి వారికి చెప్పేవాడను, సింహాలమీద కూర్చుని మనము ఎలా స్వారీ చేస్తామో నేను చెప్పేవాడను, వివిధ రకాలైన జంతువులను గూర్చి వారికి చెప్పాను మరియు చేపలను మనము ఎలా పేరు పెట్టి పిలుస్తామో నేను వారికి చెప్పాను. అది విని నా పిల్లలు ఎంతో సంతోషించి, డాడీ, మనము పక్షులను పిలిచినపుడు అవి మా చేతుల మీదకు వస్తాయి కదా? అని అడిగారు అవును, అవును అని నేను చెప్పాను.

మరియు అది వారిలోపల పాదగబడినది అదేమనగా మనము ఒక నూతన ప్రపంచములో జీవిస్తామని, అక్కడ శాంతి ఉంటుందని, అచ్చట అనారోగ్యము ఉండదని, అచ్చట భయము మొదలగునవి ఉండవని చెప్పాను. లోకములోనున్న ప్రతీ ఒక్క విషయముతో మన పిల్లల ఒత్తిడితో ఉండటానికి బదులుగా, ఇటువంటి విషయాలలోనికి మన పిల్లలను మలచవలసియున్నది. మీ పిల్లలు మీ దగ్గరకు వచ్చినపుడు, నీవు నన్ను కలవరపరుస్తున్నావు ఇక్కడ నుండి పోరా! అని చెప్పవద్దు నీవు ఎటువంటి రకమైన తండ్రివి? ఎటువంటి తల్లివి? నీవు నీయొక్క పిల్లలతో దగ్గర సంబంధము కలిగి ఉండాలి. ప్రియులారా వినండి, మనము వారితో ఒక రకమైన పరిసరాలను కల్పించుకోవాలి, అలా కానిచో మన పిల్లలను మనము తల్లిదండ్రులుగా ఎలా ప్రభావితము చేయగలము? కావున మన యొక్క దృష్టి మరియు వారి యొక్క దృష్టిని నిత్యజీవము వైపుగా కేంద్రీకరించాలి. మనము ఒక జీవిత దర్శనమును మరియు వాగ్దాన దర్శనమును కలిగి ఉండాలి.

# వాగ్దానములన్నియూ కుమ్మరింపులో ముడిపడి ఉన్నవి

ఇచ్చట గల నా సంఘమా మరియు ఈ నా ప్రసంగాలు వినుచున్న విదేశీయులారా, గత మూడు రోజులుగా ఇచ్చట నేనేమి బోధిస్తున్నానో జాగ్రత్తగా గర్తుంచుకొనండి. సమస్తమునూ గురుతుతో ముడిపడియున్నది. గురుతు అని నేను చెప్పుట నా భావమేమనగా పరిశుద్ధాత్మ కుమ్మరింపు అని అర్థము. ఇది రక్తమును కూడా సూచిస్తుంది. మనము ఆ యొక్క పరిశు ద్ధాత్మ కుమ్మరింపు కొరకు ఎదురు చూస్తున్నాము. ఒకవేళ దీనిని నీవు పొందుకొననిచో, నీవు శ్రమకాలం గుండా వెళ్తావు; స్నేహితులారా, మీరు ఎత్తబాటులోనికి వెళ్లలేరు, చిన్న సహోదరులారా, మీరు ఆ యొక్క రాబోవుచున్న పరిశుద్ధాత్మ కుమ్మరింపును పొందుకొననిచో,.... ఈ యొక్క పరిశుద్ధాత్మ కన్నా గొప్పది మరియు అది నిన్ను ఏడ్చేటట్లుగాను, శబ్దము చేసేటట్లుగాను, నాట్యము చేసేటట్లుగాను, మీరు మధురముగా మరియు మంచి అనుభూతి భావించేటట్లుగాను మిమ్మును తయారుచేస్తుంది. అది లేనిచో నీవు ఎత్తబాటులోనికి వెళ్లనే వెళ్లవు. అది చాలా గొప్పది అదియే పరిశుద్ధాత్మ. మనము ఇప్పుడు కొంత పరిశుద్ధాత్మను కలిగియున్నాము అయితే దీనికన్నా ఎక్కువ శక్తి మనకు కావలసియున్నది మరియు మనము ఉన్నటువంటి ఈ యొక్క భౌతికమైన శరీరమును, ఆత్మ సంబంధమైన శరీరముగా మార్చుటకు అవసరమైన శక్తి దీనికున్నది.

దీనిని నీవు కేవలము ఒక సాధారణ సంఘసభ్యుడిగా పొందుకొనలేవు లేక మీ నాన్న గారు లేక మీ అమ్మగారు సంఘమునకు నిన్ను ఇచ్చటికి తీసుకురావటం వలన నీవు పొందుకోలేవు లేక నీవు ఇచ్చట సంఘంలో జన్మించావు గనుక పొందుకోలేవు. కావున నీవు నీ యొక్క ఆత్మను అర్పించుకొనుట ద్వారా పొందుకొనగలవు నీవు నీ ఆత్మను సమర్పించవలసియున్నది; మరియు నీవు నీ యొక్క ఆ శక్తిని ఏదో ఒక గొప్ప వాంఛ మీద ఉంచుకుంటూ దీనిని పొందుకొనలేవు.

నేను నిరక్షరాస్యతను కూడా సహించుటలేదు మరియు ప్రతీ ఒక్కరు పాఠశాలలను విడిచిపెట్టవలయునని నేను కోరుకొనుటలేదు స్నేహితుడా కాదు కాదు. అయితే ఈ యొక్క విషయములో కొంత పరిమితి ఉన్నది. విద్యలో కొన్ని రకాలున్నవి మరియు అట్టిది నీయొక్క ఆత్మను నాశనం చేస్తుంది కావున అట్టి దానిని గూర్చి నేను మాట్లాడుచున్నాను. అది నిన్ను ఒక తప్పుడు పరిసరాలకు నడిపిస్తుంది. అట్టి చదువును నీవు ముగించిన పిమ్మట నీవు ఒక రకమైన తప్పుడు పరిసరాలకు వెళ్లి, కొంత మంది విభిన్నమైన ప్రజల వద్ద ఉద్యోగమును చేయవలసి వస్తుంది.

చాలా మంది స్త్రీలు వారు పనిచేయు విధుల మూలముగా కొన్ని రకాలైన వస్త్రములను ధరించుకొనవలసి ఉంటుంది (ఉద్యోగమునకు సరిపడా వస్త్రములను ) మీరు దానిని చూచుట లేదా? మీరు అటువంటి విశ్వవిద్యాలయమునకు వెళ్లుటకు, ఒక రకమైన యూనిఫాం వెయ్యవలసి వస్తుంది, క్రైస్తవులకు అది ఎట్టిరకమైన బుద్ధిహీనత? మనము ఎంతో ఆకలి కలిగియున్నాము గనుక మనమెంతో కరువుతో ఉన్నాము గనుక మా యొక్క పిల్లలను అటువంటి తప్పుడు పరిసరాలకు పంపించాల్సిన అవసరత వచ్చింది అని మనమెన్నడూ ప్రవర్తించరాదు, ఎందుకనగా దాని వెనుక వారు వారి ఆత్మలను కోల్పోవచ్చు కూడా మనము అలా చేసినపుడు మనము లోకస్తులువలె ప్రవర్తించినట్లుగా ఉంటుంది.

ట్రినిడాడ్ నుండి ఒక చిన్న సహోదరి దేవుని వాక్యమును అంగీకరించినది. ఆమె తన యొక్క క్రైస్తవ వస్త్రములు ధరించుట వారు అనుమతించలేదు. ఆమె అలా కొనసాగినది మరియు ఆ యౌవ్వన సహోదరిని దేవుడు దీవించాడు (ఆమె ఇప్పటికి ఒక పెండ్లికాని యవ్వన స్త్రీగా ఇచ్చట కూర్చొని యున్నది.) ఆమె వారితో చెప్పెను, "నా ఉద్యోగమును ఉంచండి, అయితే నేను ధరిస్తున్న వస్త్రాలకు సరిపడు ఉద్యోగములో ఉంచండి." అయితే వారు చెప్పిరి, "నీ వస్త్రములకు సరిపడ ఉద్యోగము పార్ట్ టైం ఉద్యోగము" మంచిది, ఆమె చెప్పెను సరేనండి నేను ఆ పార్ట్టైం ఉద్యోగమునే చేస్తాను ప్రభువు ఇప్పుడు ఆమెను దీవించారు; ఆమె ఇప్పుడు ఒక ప్రాధమిక పాఠశాలలో పనిచేస్తున్నది. దాని కొరకు దేవునికి వందనములు. నేను ఆమెకు చెప్పాను, నీ వస్త్రములతోనే ఉండు! నీవు ఒక త్యాగం చేసినప్పుడు ప్రభువు నీ కొరకు ఒక మార్గాన్ని విప్పుతాడు.

అవును, నా ప్రియులారా మనము డాక్టరుగా కాకున్నా లేక లాయరుగా కాకున్నా లేక రాజకీయవేత్తగా కాకున్నా లేక మరేదో ఒక పెద్ద ఉద్యోగమును చెయ్యకపోతే చనిపోతామా? మనము చనిపోము గాని జీవిస్తాము మన యొక్క పాత్రలను మనము ప్రభువు కొరకు అర్పిద్దాం. ఇప్పుడు ఈ యొక్క లోకాశలన్నియు మన యొక్క రక్షణను అడ్డుచున్నవి మరియు ఆత్మ యొక్క కదలికకు అభ్యంతరముగా యున్నవి. మనము మన భవిష్యత్తు గూర్చి చింతిస్తూయుంటాము. నేను చనిపోతే నా కుటుంబము ఏమవుతుంది? నేను చనిపోతే ఇచ్చట ఏమవుతుంది? ప్రియులారా, మీరు ప్రభువు యొక్క హస్తాలకు మీకు మీరుగా సమర్పించుకొనండి.

ఒకసారి ముగ్గురు భర్తలు చనిపోయారు మరియు ఆ ముగ్గురు స్త్రీలు అనాధలయ్యారు అయితే వారిని గూర్చి దేవుడు జాగ్రత్త వహించాడు. నయోమి, రూతు మరియు ఓర్పా వారు చనిపోవుట దేవునికి ఇష్టమైనది మరియు ఆ విడిచిన కుటుంబం కొరకు దేవుడు ఒక గొప్ప ఉద్దేశ్యము నెరవేర్చుట కొరకు అదేమనగా ఆ యొక్క కుటంబం లోపట నుండి **అనగా నయోమి సంతానం నుండి క్రీస్తు బయటకు వచ్చెను.** ప్రభువు ఎలా పనిచేస్తాడో మీరు చూచారా? నేను చనిపోయినచో ఏమి జరుగబోతుందో అని కొద్ది మంది ప్రజలు ఆలోచిస్తూ వెళ్లిపోతారు ఇదేమవుతుంది అదేమవుతుంది....నేను చెప్పుచున్నాను, "నీ యొక్క మార్గములన్నియు ప్రభువు హస్తాలకు అప్పగించుము; ***మొదట ఆయన రాజ్యమును వెదుకుము అప్పుడవన్నియూ మీకు అనుగ్రహించబడును." అవును అది నిజము.***

కావున మనము లోకమును వెంబడించినపుడు అది ప్రజల యొక్క రక్షణను అది మీ కుటుంబమును ప్రభావితం చేస్తుంది. మనము ఆత్మకు అర్పించుకొనలేనపుడు, ప్రభువు కొన్ని సార్లు మన జీవితాలలో నొప్పులు, బాధలు, చిన్న సమస్యలు, చిన్న దు:ఖాలతో మన జీవితాలలో కదులుతుంటాడు మనము దానిని కోరుకోరాదు ఆయన యొక్క కొరడా లేకుండగానే మనము అర్పించవలసియున్నాము. మనము విధేయులుగా ఉండవలసియున్నది. కొరడా వాడక ముందుగానే యేసు తన్ను తాను ఎలా అర్పించుకున్నాడో చూచారా? కావున మనము కూడా అదే పద్ధతిని అనుసరించాలి. కావున మనము ఆత్మకు అర్పించుకొనవలసియున్నది. అప్పుడు స్నేహితులారా దేవుని వాగ్దానము కొరకు ఆత్మకు మనము అర్పించుకొనే క్రమములో మనము ఒక అంకితము చేసుకొనవలసియున్నది. దేవుని యొక్క వాగ్దానమును నీవు వినినప్పుడు మీరు నిరాశ కలిగియుండవలెనని నేను మీకు చెప్పియున్నాను. మరియు దీనిని మీరు ఏదో ఒక సాధారణ విషయముగా ఆలోచించరాదు. లేదండీ, దీనిని మీరు కొనసాగించాలి అనగా నిరీక్షణను నీవు సంపాదించుకొనవలసియున్నది అనగా నీ జీవితంలో ఏదైనా

సరికాని విషయమున్నచో, నీవు దానిని కలిగి ఉంటూ, అలా, అలా ఏదో ఒక దినమున అది నిన్ను విడిచిపెడుతుందిలే పిమ్మట నేను ఆ వాగ్దానమును పొందుకుంటానులే అని నీవనుకున్నచో అది తప్పు స్నేహితులారా, ఎందుకనగా నీవు దానికొరకు పనిచేయవలసియున్నావు నీవు కష్టపడాలి, నీవు ప్రార్ధన చేయాలి, నీవు సమర్పించుకొనాలి.

నీవు ఇచ్చట సంఘమునకు వచ్చుపుడు (ఈ యొక్క బెతేలు సంఘము కావచ్చు లేక ప్రపంచములో ఏ సంఘమైనా కావచ్చు) దేవుని యొక్క దైవ సంబంధమైన ఏ విధమైన వాగ్దానమును పొందుకొనుటకు ముందుగా నీవు సమీపించవలసిన ఒక విధానమున్నది. అవి నీయొక్క స్వస్థత కొరకే కావచ్చు, అది నీయొక్క బలహీనత కొరకే కావచ్చు, లేక నీయొక్క జీవితములో నీవెదుర్కొను ఒక పెద్ద సమస్యే కావచ్చు లేక నీవు నీ జీవితంలో ప్రభువు నుండి ఆశించు ఏదైనా విషయము కావచ్చు, **ప్రతి దానికి దేవునిని సమీపించే ఒక సరైన విధానమున్నది.** స్వస్థత కొరకు ప్రభువును సమీపించే విధానమున్నది.

దేవుని యొక్క ఆత్మను అత్యధికముగా పొందుకొనుటకు ప్రభువును సమీపించే విధానము నేను మీకు బోధించనివ్వండి, ఒక క్రైస్తవ జీవితమును జీవించుటకు నీ యొక్క ప్రాణములోపల అధిక శక్తి కావలసియున్నది, నీవు నీయొక్క ప్రార్ధనా గదిలోయున్నా లేక దేవుని సంఘములో ఉన్నా ఆయనను సమీపించే సరైన విధానము కావాలి. నీవు దేవుని సంఘమునకు వచ్చినప్పుడు, సంఘములో ఉన్న మిగతా వ్యక్తులందరినీ నీవు మర్చిపోవాలి, ఎంతో గౌరవముగా రండి. ఈయొక్క విషయములు మీ  మనస్సులో ఉంచుకొనండి. దేవుని పట్ల గౌరవాన్ని కలిగియుండండి. "నేను దేవుడనని తెలుసుకొనే వరకు ఊరకనే నిలచియుండుము."

నిత్యజీవమనేది నీ దర్శనము కానిచో, దేవుని వాగ్దానమేనది నీ దర్శనము కానిచో నీవు ఎలా దేవుని సన్నిధికి ఈ భూమిమీద గౌరవముగా ఎలా రాగలవు? కావున అది ఎచ్చటనుండి ప్రారంభమగుచున్నదో మీరు చూడండి అది అచ్చట నుండి ప్రారంభమగుచున్నది... మీరు జీవము యొక్క దర్శనమును పట్టుకొన్నారు జీవముయొక్క దర్శనమును మీరు పట్టుకొనినచో, అప్పుడు మీరు ప్రభువు యొక్క దర్శనమును పట్టుకున్నారు, వాక్యం యొక్క దర్శనమును పట్టుకొన్నారు, దేవుని యొక్క వాగ్దానమనే దర్శనమును పట్టుకున్నారు (ఎవరైతే వాగ్దానం చేసారో ఆయన...) పిమ్మట మీరు గౌరవముగా రండి.

గౌరవము అని నేను చెప్పినప్పుడు, మీరు ఎంతో మర్యాదగా రావాలి అని అర్ధము. ఎందుకనగా దేవుని గృహమును మీరు సమీపిస్తున్నారని ఎరిగి మరియు  ఈయొక్క భవనములో ప్రభువు యొక్క ఆత్మ నివసిస్తుందని ఎరిగి రావలెను. ఆయన ఇచ్చటకు వచ్చి మనలను కలుసుకుంటాడు. నీవు సంఘములోనికి వచ్చినప్పుడు, అట్టిరకమైన మనస్సుతో గౌరవముగా వచ్చినప్పుడు, అప్పుడు నీచుట్టూ నున్న ప్రతి విషయమును నీవు మర్చిపోతావు మరియు దేవుని గృహమునకు నీవు వచ్చినపుడు నీవు ధ్యానించవలసి యున్నావు. లేఖనము చెప్పుచున్నదేమనగా,

లూకా 24: 36 ***"వారు ఈలాగు మాటలాడుచుండగా ఆయన వారి మధ్యను నిలిచి- మీకు సమాధానమవుగాకని వారితో అనెను"***

దేవాలయమునకు మీరు వచ్చునపుడు ఇది ఒక పాపకార్యము అని చెప్పుట లేదు గాని మీరు సర్వశక్తుని సన్నిధిని పొందుకొనుటకు ఒక గొప్ప సదవకాశమును మీరు కలిగియున్నారు, బలిష్ఠుడైన దూత మరియు ప్రకటన 10:1 యొక్క సందర్శనమును కలిగియుండుటకు ఇది ఒక సదవకాశము. ప్రభువు దర్శించే ఈ యొక్క అవకాశముతో నీవు మరియు ఇతరులు ఎలా మంచిగా ఉపయోగించుకుంటున్నారో నేను ఆశ్చర్యపడుచున్నాను? గొప్ప ప్రభువు మీ మధ్య నిలువబడి ఉ ండవచ్చు అయితే ఆయనకు ఎలా అర్పించుకోవలెనో మీరు ఎరుగకపోవచ్చు; ఆయనను ఎలా సమీపించవలెనో మీరు ఎరుగక పోవచ్చు; అవకాశము ఎలా సద్వినియోగము చేసుకొనవలెనో మీకు తెలియక పోవచ్చు. ఆ యొక్క గీత రచయిత చెప్పిన రీతిగా, "ప్రభువు వెళ్లిపోవుచుండగా ఆయనను సమీపించి, స్పర్శించండి" ఇప్పుడు ప్రభువు వెళ్తూ ఉండవచ్చు, ఈ సమాజము గుండా రావచ్చు, ఆయన పైకి క్రిందికి కదులుతూ ఉండవచ్చు అయితే ఆయనను సమీపించే సరైన విధానమును నీవు కలిగిలేనిచో ఆయన నిన్ను దాటి వెళ్లిపోతాడు.

అచ్చట ఒక గ్రుడ్డివాడున్నాడు, అయితే ఆ దారిన ఎవరు వెళ్లిపోవుచున్నారో కూడా అతడు చూడజాలడు అయితే ఆ దారిన పోవుచున్న వ్యక్తి నజరేయుడైన యేసు అని వినియున్నాడు. అప్పుడు ఆ మనిషి గట్టిగా అరవటం మొదలుపెట్టాడు ఎందుచేతననగా ఆ పరిసరాల చుట్టూ యేసు ఉన్నాడు గనుక. అతడు ఇలా చెప్పెను.

"దావీదు కుమారుడా నన్ను కరుణింపుమని ఎక్కువగా కేకలు వేసెను " (మార్కు: 10:48) మరియు ఆ యొక్క

వ్యక్తి అరుస్తూ, మరియు ఏడుస్తూ మరియు రోధిస్తూ తన్ను తాను అర్పించుకుంటూ, అర్పించుకుంటూ మరియు అర్పించుకున్నాడు అనగా అది ప్రభువును స్పర్శించేవరకు. "ప్రభువు వెళ్లుచుండగా ఆయన వద్దకు సమీపించి ఆయనను ముట్టుకోవడం" అప్పుడు ప్రభువు ఆకర్షించబడ్డాడు. విశ్వాసము నీ హృదయములో ఉన్నచో మరియు ఆ దర్శనము అచ్చట ఉన్నచో, ఏదో ఒకటి ప్రభువుని సమీపిస్తుంది. నేను ఏమి చెప్పుచున్నానో అర్థం చేసుకోండి సోదరులారా. ఇచ్చట ఒక గొప్ప అవసరత ఉన్నది. ప్రభువు మన మధ్యనే ఉండవచ్చు అయితే అతనికి మనలను మనము సమర్పించుకొనుటలో విఫలము కావచ్చు.

## ఆత్మకు అర్పించుకొనుట

"సహో॥ బ్రూస్ గారు, ప్రభువుకి మమ్ములను మేము ఎలా అర్పించుకొనవలెను?" ఎలాగంటే, మీరు ఆరాధనలోనికి వచ్చినప్పుడు, ఆయనను గూర్చి ధ్యానించండి. మీరు మీ యొక్క తలలు వంచకున్నా మీరు మీ కండ్లు మూయకన్నా పరిపూర్ణముగా మీరు ఆయనను ధ్యానించలేరు. మీరు సంఘమునకు వచ్చి ఒక ఫేనును గమనిస్తూ, ఏ విధమైన మేలు పొందుకొనలేరు (కొంతమంది పిల్లలు అలా చేస్తారు వారికి ఎక్కువగా తెలియదు గనుక) ఎవరు లోనికి వస్తూ ఉన్నారో, ఎవరు పాటలు నడిపిస్తూ ఉన్నారో, ప్రక్క వ్యక్తి వైపు ఎవరు చూస్తూ ఉన్నారు, ఏమి జరుగుతూవుంది మొదలగు విషయములును చూచుట ద్వారా నీవు ధ్యానించలేవు. సహోదరులారా, నీనుండి ప్రతి విషయాన్ని మూసుకో. దేవున్ని ధ్యానించునపుడు సమస్తమును మూసుకొనవలసియున్నది. ఈ విషయములన్ని నీవు మూసుకొనవలెనన్నచో, నీ నేత్రములు తప్పక మూయవలసియున్నది; కొన్ని సార్లు నీ తలను వంచుకొనవలసియున్నది. నీవు ఆయనను గూర్చి ఆలోచిస్తూ ఉండగా ఆయన నీ దగ్గరకు వస్తాడు.

అప్పుడు మీరు ఆయన యొక్క సన్నిధిని స్పర్శిస్తూ ఉండగా, మీరు మంచిగా, అద్భుతమైన అనుభూతిని పొందుతూ ఉంటారు అనగా మీ యొక్క ఆత్మలలో ఒక మధురమైన అనుభూతిని పొందుకుంటారు. దాని అర్థమేమనగా ప్రభువు మీ దగ్గరగా వచ్చాడని. ఆయనను ఆరాదించండి. ఆయనను మీరు ఎంతగానో ధ్యానించవచ్చు అయితే ఆయనను ఆరాధన కూడా చేయాలి, "ప్రభువా మీకు వందనాలు, ప్రభువా మీకు వందనాలు, ప్రభువా మీకు వందనాలు" నీవు నీ యొక్క నేత్రములు విప్పి అటు ఇటు చూడరాదు, నీవు భౌతికముగా ఉండరాదు మరియు నీ యొక్క ఉద్యోగమును గూర్చి, నీ పాఠశాలను గూర్చి, అమ్మాయిని గూర్చి, అబ్బాయిని గూర్చి మరియు ఇతరుల మీద నీకున్న అభ్యంతరాలను గూర్చి మొదలగు రకాలైన వాటిని ధ్యానించరాదు, లేదు, అవన్నియు భౌతికమైనవి నీవు అలా భౌతికముగా ఉన్నప్పుడు అది పాటల కార్యక్రమం మీద ప్రభావితం చూపిస్తుంది, అది ప్రసంగం మీద ప్రభావితం చూపిస్తుంది, అది ఒకరిమీద ఒకరికి ప్రభావితం చూపిస్తుంది. నేను చెప్పుచున్న దానిని జాగ్రత్తగా వినండి. రాబోవుచున్న గొప్ప వాగ్దానమును పొందుకొనుటకు నిన్ను నీవు అర్పించుకొనే విధానము ఇదే. నీ యొక్క తప్పులు మరియు అలవాట్లను జయించుటకు నిన్ను నీవు అర్పించుకొనే విధానము ఇదియే.

ప్రార్థించుటకు నా వద్ద ఏమియూ లేదు అని నీవు అనవచ్చు. మరి నిన్ను సులువుగా చిక్కులు పెట్టు పాపములను గూర్చి ఏమిటి? నీ జీవితములో జయించుటకు పోరాడుచున్న ఆ సంగతులు గూర్చి ఏమిటి? సంఘములో ఉన్న రోగులను గూర్చి ఏమిటి? క్యాన్సరు వ్యాధితో మరణించబోతున్నటువంటి ఒక చిన్న సహోదరిని గూర్చి ఏమిటి? దానని గూర్చి ఏమిటి? సహోదరులారా, మనము వాటిని గూర్చి ఎక్కువగా ఆలోచించుట లేదు. అవునండీ, మనము ప్రార్థించుటకు అనేకమైన విషయములున్నవి.

పిమ్మట మీరు ధ్యానిస్తూ ఉండండి, ధ్యానిస్తూ ఉండండి మీ యొక్క కళ్ల తెరవవద్దు మరియు పాటలను మరియు పాటలు పాడు నాయకుల స్వరాలను వింటూ ఉండండి. అయితే మీరు పాటలను పాడు నాయకుల స్వరాలను వింటూ ఉండండి. అయితే మీరు పాటలను మాత్రమే వినుటకు ఇచ్చటకు రాలేదు. లేదు, మీరు ఆత్మలో జారుకొనుటకు ఆ యొక్క పాటలు మీకు సహాయము చేస్తాయి. నేను యవ్వన పిల్లలతో మాట్లాడుచున్నాను; నేను వృద్ధులతో కూడా మాట్లాడుచున్నాను. కొంత మంది ప్రజలు ఎక్కువ భౌతికముగా ఉంటారు, వారు ధ్యానించరు. వారు పాటలు పాడరు. నీవు ధ్యానించకన్నా ఆత్మలోనికి జారుకుంటానని ఎలా అనుకుంటావు? నీవు ప్రార్థించకన్నా నీ భావాలలోనికి వెళ్లలేవు. కొన్ని సార్లు నీవు సంఘములోనికి వచ్చినపుడు, నీవు దేనిని అనుభూతి చెందలేవు. నీవు దేనిని కూడా అనుభూతి చెందటం లేదు, కారణమేమనగా నీవు నీ యొక్క మనసును ఆయన మీద పెట్టుటలేదు. నీవు నీ యొక్క మనసును ఆయన మీద ఉంచుము. **నీవు ప్రార్థించనిచో**

**శోధనలోనికి వెళ్లిపోతావు:** నీవు నీ యొక్క ఉద్యోగము గూర్చి ఆలోచించుట ప్రారంభిస్తావు, నీకున్నటువంటి అభ్యంతరములను గూర్చి ఆలోచించుట ప్రారంభిస్తావు. నా ప్రియులారా, **నీకు విరుద్ధముగా ప్రవర్తించిన వారిని క్షమిచండి మరియు వారికోసం ప్రార్థించండి. ఒక వేళ వారిని మీరు ప్రేమించ లేక పోయినచో ఆ వ్యక్తి కొరకు ప్రార్థించండి.** నీవు ప్రభువును ఆరాధించండం ప్రారంభించు, నీ యొక్క పాపములు ఒప్పుకొనుట ప్రారంభించు. ప్రభువు ముందు తలవంచు; నీ యొక్క ప్రార్థనా గదిలో ఆయన ముందు మోకరించు నీ యొక్క సంఘములో ఆయన ముందు మోకరించు. నీవు మోకరించక పోవటానికి ఏ ఆటంకములు లేవు. నీ యొక్క కళ్లు మూసుకుని, చప్పట్లు కొట్టుము, సీయోను గీతములు పాడుము.

ఇప్పుడు, ఒక ప్రార్థనా సభలో అదే సంగీతముతో అందరూ కలిసికట్టుగా పాడవలెనని నేను చెప్పుట లేదు గాని మీలో ఎవరైనా ఆ సమయములో ప్రభువును గూర్చి ధ్యానించవలెనని కోరుకొనినచో ధ్యానించండి. మరియొక వ్యక్తి పాటలు పాడుటకు ఆశక్తి కలిగియుండవచ్చు అప్పుడు మీరు వెళ్లి పాటలు పాడండి. ఇంకొక వ్యక్తి గట్టిగా ప్రార్థన చెయ్యవలెనని ప్రేరేపించబడవచ్చు. అయితే ఇచ్చట ఉన్న మనమందరము కూడా గట్టిగా ప్రార్థన చెయ్యవలెనని స్వభావం లేకపోవచ్చు అలాగే ప్రతి ఒక్కరు నిశ్శబ్ధంగా ఉండవలెనని స్వభావం కూడా లేకపోవచ్చు.

దేవుని వాక్యము ప్రసంగించబడినప్పుడు లేక దేవుని యొక్క ఆత్మ కదులుతూ ఉన్నప్పుడు లేక పాటలు పాడబడుతూ ఉన్నప్పుడు ప్రతి ఒక్కరూ కూడా నిశ్శబ్ధంగా ఉన్నచో అప్పుడు సంఘములోనికి కేవలము ఒక ఆచారము వచ్చినట్లుగా ఉ ంటుంది. ఒక నిజమైన ఆత్మీయ సంఘములో, ఇచ్చట ఎవరో ఒకరు గట్టిగా శబ్ధము చేస్తారు, అచ్చట ఎవరో ఒకరు ధ్యానిస్తూ ఉంటారు, అచ్చట ఎవరో ఒకరు నాట్యం చేస్తారు మరియు ఎవరో ఇంకొక వ్యక్తి ఆత్మలో ఉండి మౌనముగా ప్రభువును ధ్యానిస్తారు; అయితే, "మంచిది, బయటకు ప్రార్థన చేసే స్వభావము నాకు లేదు" అని ఎవరో ఒకరు చెప్పుట మనము కలిగి ఉండరాదు.

అదే రకమైన ప్రజలు వారికి బయటకు బిగ్గరగా ప్రార్థించే స్వభావము లేదు గాని ప్రభువు ముందు గొప్ప ఉత్సాహ ధ్వని చేస్తూ ఉంటారు. సంఘములోనికి వారు వచ్చునపుడు వారిని మీరు గమనించినచో, వారు చేయుచున్నది ఆచారపరమైనదా లేక నిజ స్వభావమా తెలుసుకుంటారు. ప్రతి ఒక్కరు ఒక ప్రత్యేకమైన స్వభావాన్ని సర్దుబాటు చేసుకుంటారు, "మంచిది, బిగ్గరగా ప్రార్థించుట మా స్వభావం కాదు" అని నీవు అనవచ్చు, అయితే ఒక్క నిముషమాగండి, నీవు అచ్చట ఉన్నప్పుడు, నీవు నవ్వుతూ ఉంటావు అప్పుడు ప్రతి ఒక్కరూ నిన్ను చూస్తారు. నీవు పెద్ద స్వరముతో మాట్లాడుతావు ఎందుకంటే అందరూ నిన్ను వినాలని. ఏ వ్యక్తి కన్నను నీవెక్కువ పరిహాసముగా నవ్వుతూ ఉండవచ్చు. అదియే సత్యము కావున ఇప్పుడు, "మంచిది నేను ప్రార్థించుట అనే స్వభావమును కలిగిలేను" అని నీవు అనవచ్చు. లేదు, నీవు బద్ధకస్తుడవు మరియు నీ హృదయములో కొంత గర్వమున్నది నేను నీకు సత్యము చెప్పుచున్నాను! ఏదో ఒక ఆచారము ఉండవచ్చు మరియు నిన్ను గూర్చి ఏదో ఒక వ్యాపారము ఉండవచ్చు మరియు ఇతరులు బయటకు ప్రార్థించుట లేదు గనుక మరియు వారిని గూర్చి వారు తెలియపర్చుకొనుటలేదు గనుక పిమ్మట నీవు అటువంటి ఆచారమును తీసుకుని అట్టి వారిని అనుసరిస్తావు. నా ప్రియులారా, ప్రభువు మిమ్ములను చేసిన విధముగానే మీరు ప్రభువును ఆరాధన చేయండి.

కొంతమంది జీవితములో నష్టపోయిన ప్రజలు సంఘానికి వస్తారు, అయితే వారు ఎచ్చటనున్నారో కూడా గ్రహించలేరు పాటలు కార్యక్రమము జరుగుతూ ఉంటుంది, వారచ్చట కూర్చుంటారు గాని పాటలు పాడరు ప్రజలు దేవున్ని స్తుతిస్తూ ఉ ంటారు అయితే కొంతమందికి ప్రభువును స్తుతించండి, అని చెప్పవలసియుంటుంది. ఇప్పుడు ప్రతీ ఒక్కరు మీ చేతులెత్తి ప్రభువును గట్టిగా స్తుతించండి! యేసు చెప్పినదేమనగా, ఈ ప్రజలు పెదవులతో నన్ను ఘణపరుచుదురు గాని వారి హృదయం నాకెంతో దూరముగా ఉన్నది.

ఇప్పుడు ప్రభువుకు హృదయానుసారమైన ఆరాధన కావాలి, ఆయనను మీరు హృదయం నుండి ఆరాధించవలెనని ఆయన కోరుకొనుచున్నాడు. నీ గూర్చి నీవు ఆయనకు వ్యక్తీకరించుకొనవలెనని ఆయన కోరుచున్నాడు. ఆరాధన మరియు ప్రార్థన జరుగుచుండగా అనేకమంది కళ్లు తెరిచే ఉంచుతారు. ప్రార్థనా సభ అలా చేయరాదు! ప్రార్థనా సభ అనగా ప్రతి ఒక్కరు అచ్చట కూర్చొని పాటలు వినుచూ మరియు గమనిస్తూ మరియు వారి కళ్లు తెరుచుకుని చూస్తూ ఉండుట మాత్రం కాదు. ప్రియులారా, ప్రార్థనా సభ అనగా అది ఒక ప్రత్యేకమైనది. నీవు అచ్చటకు వెళ్లి యుద్ధము చేయాలి, ప్రార్థించాలి మరియు ఆత్మలోనికి వెళ్లుటకు యుద్ధము చేయాలి. (దయ్యాలతో)

లూకా: 16:16 ***"యోహాను కాలము వరకు ధర్మశాస్త్రమును ప్రవక్తలను ఉండిరి; అప్పటినుండి దేవుని రాజ్య***

*సువార్త ప్రకటింపబడుచున్నది; ప్రతి వాడను ఆ రాజ్యములో బలవంతముగా జారబడుచున్నారు".*

నీవు ఎలా గురుతును పొందుకొనబోతున్నావో చూస్తున్నావా? కుమ్మరింపును ఎలా పొందుకొనబోవుచున్నావో చూస్తున్నావా? నీవు దానిలోనికి బలవంతముగా చొరబడాలి; ఆ చొరపాటు మొట్టమొదటిగా నీ యొక్క ప్రార్ధనా గదిలో నుండియే ప్రారంభం కావలసియున్నది. యవ్వన ప్రజలు వారు చాలా మంచి పిల్లలు, వారు చాలా సభ్యతగా వస్త్రములు ధరిస్తారు, వారు విధేయత కలిగిన వారు, వారు ప్రభువును సేవించాలని కోరుకొనువారు; అయితే వారు ఆరాధించరు. వారి యొక్క నేత్రములు విప్పబడియున్నవి, ప్రతి చోట్లను చూస్తున్నారు. వారు వెనుకకు చూస్తున్నారు ముందుగా చూస్తున్నారు. అలా వారు చేయకూడదు. నీవు ఇచ్చటకు వచ్చి, నీ ఆకర్షణలకు ఆయనను ప్రధాన కేంద్రముగా చేయవలెనని ప్రభువు నీ నుండి ఆశిస్తున్నాడు. ఇందు కొరకే స్వస్థత విషయములో సహో॥ బ్రాన్‌హాం గారు చెప్పిరి:

## <u>నీ ఆలోచనలను ఆయనను కేంద్రముగా చేసుకో</u>

<u>**ప్రవక్త మాట :-**</u> "ఇప్పుడే నీవు ఆయనను నీ ఆలోచనలకు కేంద్రముగా చేసుకో, ప్రభువైన యేసుని... నీకు చెప్పబడనిచో నీవు నీ యొక్క తలను కూడా వంచలేవు" (కరడు కదడను పిలుచుచున్నది 54-0624)

అయితే ప్రియులారా, మీరు దేవుని గృహమునకు వచ్చునపుడు ఎలా ఉండాలో దానిని గూర్చి మాట్లాడుచున్నాను. నీవు ఇచ్చటకు వచ్చి వేరే లోకంలో జీవించరాదు. నీవు నీయొక్క కళ్లు మూసుకుని మరియు పాటలు వినుచున్నప్పటికీ, వాక్యము మీద ఆలోచిస్తూ ఉండవలసియున్నది, వాక్యమును నమ్మవలసియున్నది మరియు ఈ వాక్యము నా కొరకే అని అన్వయించుకొనవలెను, అవును, ఈ విషయములన్నియూ నిన్ను ఆత్మలోనికి నడిపిస్తాయి. యేసు ఇచ్చట సంచరిస్తూ ఉండవచ్చు, ఆ యొక్క బలిష్ఠుడైన దూత ఇచ్చట ఉండవచ్చు. నేను ఆయనను స్పృశించుంచుచున్నాను ఆయన మన మధ్యనున్నాడని మనకి తెలియును అయితే నేను మాట్లాడుచున్నదేమనగా నీవు మేలు పొందుకొనుటకు ఒక సమీపించే విధానమున్నదని.

ఆ యొక్క మేలును పొందుకొనుట ఎట్లా అని నీకు తెలియనిచో నీవు పొందుకొనలేవు. నీవు దానిని పొందుకొనలేవు. నేను సాధారణముగా మాట్లాడుచున్నాను. నీవు సంఘము లోపలికి వచ్చినీ యొక్క ఉద్యోగమును గూర్చి ఆలోచించజాలవు. యవ్వనస్తులు వారి యొక్క కళ్లు తెరచి ఎవరు కూడా ప్రార్ధన చెయ్యరు, ఎవరూ కూడా వారి తలలను వంచరు మరియు ఎవరు కూడా ధ్యానించరు దేవుని యొక్క ఆశీర్వాదమును మనము దాని నుండి మార్పుచెందాలి, మనము ఎచ్చట ఉన్నప్పటికీ మనము దేవుని ఆత్మకు అర్పించుకొనవలసియున్నది.

ఒక దినములో సగము దినమంతా నీవు ఉపవాసము చేయవలెనని నీకెవరూ చెప్పరు, ఒక దినమంతా ఉపవాసం చేయవలెనని నీకెవరూ చెప్పరు. స్నేహితులారా, **దానిని నీ జీవితములో అవసరతగా నీవు గుర్తెరగవలెను మరియు నీ ఉపవాసమును నీవు రహస్యముగా చేయవలెను దానిని నీ జీవితములో గ్రహించి మరియు నీవు రహస్యముగా ప్రార్థించుకొనవలెను అవును,** యవ్వనస్తులందరూ కలిసిరావలెను మనమందరమూ కలిసివచ్చుచుండగా, "మనమందరమూ కలసి సంఘమునకు వెళ్లెదము, నలుగురుము లేక ఐదుగురుము కలిసి సంఘమునకు వెళ్లి ఈ దినమంతా ప్రభువుతో గడిపి, ఉపవాసముండి ప్రార్థించెదము" అని చెప్పుట మంచిది. సహోదరుడా, అదియే ఆత్మీయత, అదియే క్రైస్తవ్యము... సంపూర్ణ రాత్రి ప్రార్ధనలు అవునండీ. మనలో కొంతమందిమి దాని కొరకు ఆశక్తి కలిగిలేము అయితే కనీసము మీరు ఉదయము నుండి సాయంకాలము వరకు అయినా ఒక దినమంతా ప్రభువుతో గడపండి.

మనము ఏమిచేయుచున్నాము? మన శరీరములో, మన ఎముకలలో దాగియున్న కామమును జయించుటకు ప్రయత్నించుచున్నాము ఓ, ప్రియులారా ఆరాధన అయిపోయిన పిమ్మట యవ్వనస్తులు, స్త్రీలు గూర్చి మాట్లాడరాదు మరియు ఎవరు ఏ అమ్మాయిని ఇష్టపడుతున్నారో మాట్లాడరాదు. అమ్మాయిలు, అబ్బాయిలు కొరకు మాట్లాడుకోరాదు, వేదిక వద్దనుండి ఏదైతే వాక్యమును వినియున్నారో ఆ యొక్క దేవుని వాక్యమును గూర్చియే మీరు మాట్లాడుకోవలెను. అలా కానిచో మీరు శరీరమునకు అర్పించుకొన్నట్లు ఉంటుంది కావున ఆత్మకు అర్పించుకొనవలెను. ఆత్మకు అర్పించుకొనుట అంటే ఏమిలో మీరు అర్థం చేసుకున్నారా?

నా ప్రియ సహోదరులారా, ఈ విషయాలను వేరొక ఆరాధనలో ప్రయత్నించండి మీరు ఇచ్చటకు వచ్చి మీ తలలను వంచుకొనండి. మీరు ఇచ్చటకు వచ్చి ప్రభువును ధ్యానించండి. మీ చుట్టూ ఉన్న ప్రజలను మర్చిపోండి; ప్రభువును ఆరాధించండి; ప్రార్థించండి. ప్రభువును బిగ్గరగా ఆరాదించవలెనని మీరు అనుభూతిచెందినచో గట్టిగా బయటకు ప్రార్థించండి.

మీరు ధ్యానించవలెనని అనుభూతి చెందినచో అలాగే చేయండి! మోకరించవలెనని భావించినచో మీ మోకాళ్ల మీద నిల్చొనండి మరియు ప్రార్ధించండి. అవునండీ! అప్పుడు అదే రకమైన ఒకే ఆత్మ మన మధ్యకు ఎలా వస్తుందో మరియు బోధకునితో ఎలా వస్తుందో మరియు నీ జీవితములోనికి ఎలా వస్తుందో నీవు చూడగలవు.

గలతీ:5:16 ***"నేను చెప్పునదేమనగా ఆత్మానుసారముగా నడుచుకొనుడి, అప్పుడు మీరు శరీరేచ్ఛను నెరవేర్చరు."***

"శరీరేచ్ఛ" అనగా లోకము యొక్క కోరికలు మరియు వాంఛలు. నీ యొక్క మనసు వాక్యము మీద మరియు దేవుని విషయముల మీద కేంద్రీకరించినచో, నీకు సంఘములో సంతోషముగా ఉండవలసియున్నావు. మీరు దేవుని వాక్యమును అనదించలేని ఆచారమునకు సంఘము రాకూడదు, బోధకులకు మరియు కాపరులకు ఆమేన్ అని చెప్పి సహకరించవలెను. యవ్వనస్తులైన మీరు వాక్యమునకు సహకరించి అగ్నివలె మంట కలిగి ఉండాలి. అటువంటి దానిని కొన్ని సంఘాలలో ప్రజలు ఎందుకు చేయరో మీకు తెలియునా? వారెందుకు చేయరనగా ధ్యానించుట, ప్రార్థించుట, ఆరాధించుట, పాటలు పాడుట మరియు ఆత్మలోనికి జారుకొనుట అనే ఎ, బి, సి, డి లు చేయలేదు గనుక.

కావున సభకు ముందు చేయవలసిన ప్రాథమికమైన విషయములన్నియు ఆత్మలో జారుకొనుటకు నీవు చేయలేనిచో నీవు అచ్చట కూర్చొని కేవలము ఎండిపోయిన వాడవుగా ఉన్నావు. దినమంతయూ నీయొక్క మనస్సు భౌతికమైన విషయాలపైన బిజీగా ఉన్నప్పుడు, మీరు ఇచ్చటకు వచ్చినప్పుడు, అప్పుడు గంట నుండి ఇంకొక గంటకు  మరియు ఇంకొక అర్ధగంటకు (మీరు సరిగ్గా గమనించనచో రెండుగంటలు కూడా కావచ్చు) ఆత్మలో జారుకొనుటకు నీకు సమయం పడుతుంది. అలాగైనచో నీవు ఒక పాడైపోయిన ఒక పాత డొక్కు కారు వలె ఉంటావు (దానిని తుప్పుపట్టిన చక్రముతో స్టాట్ చేసినట్లుగా ఉంటుంది) అటువంటి సంఘములు కూడా ఉన్నవి. ఆ యొక్క ప్రాచీన, పరిపూర్ణమైన వాటిని ట్రినిడాడ్‌కు పంపించారు మీకు తెలియునా? వాటికి స్విచ్ తాళము లేదు అవి పొడుగాటి స్టాట్ చేసే గొట్టమును కలిగి ఉండేవి ఉదయకాల సమయములో దానిని నీవు పట్టుకుని త్రిప్పి, త్రిప్పి, మెలిపెట్టి, త్రిప్పి చేసినచో అది ప్రారంభమవుతుంది అని నీవు గ్రహించగానే, అది నిన్ను చంపే మందుగానే ఆ గొట్టమును బయటకు లాగవలెను!. మనము అలా ఉండదలచుకోలేదు, ఇచ్చటగాని లేక భారత దేశములోగాని లేక బేతేలులో గాని ఆ యొక్క ప్రాచీన వస్తువులు వలె ఉండదలచుకోలేదు. లేదండీ, మనము వేరే కాలములో జీవిస్తూయున్నాము. మనము ఇప్పుడు తాళము త్రిప్పితే సరిపోతుంది మనము ఇచ్చటకు వచ్చిన నుండి మనము, తాళము త్రిప్పినచో ఇంజను ప్రారంభమవ్వడము చూస్తాము. కావున ఇటువంటి నూతనమైన కారు వలె మనము ఉండుటకు ఇంకొక ఆరాధన కూటములో ప్రయత్నిద్దామా.

* * *

# అధ్యాయము- 4

# పరిశుద్ధాత్మ కుమ్మరింపు కొరకు అడుగుడి, వెదకుడి మరియు తట్టుడి

***లూకా: 11: 9-13 అలువలె మీరును అడుగుడి, మీ కియ్యబడును; వెదకుడి మీకు దొరకును; తట్టుడి, మీకు తీయబడును. అడుగు ప్రతివానికియ్యబడును, వెదకువానికి దొరకును, తట్టువానికి తీయబడునని మీతో చెప్పుచున్నాను. మీలో తండ్రియైనవాడు తన కుమారుడు చేపనడిగితే చేపకు ప్రతిగా పాము నిచ్చునా? గుడ్డునడిగితే తేలు నిచ్చునా? కాబట్టి మీరు చెడ్డవారైయుండియు, మీ పిల్లలకు మంచి యీవులనియ్య నెరిగియుండగా పరలోకమందున్న మీ తండ్రి తన్ను అడుగువారికి పరిశుద్ధాత్మను ఎంతో నిశ్చయముగా అనుగ్రహించుననెను.***

ప్రభువు యొక్క మాటలు వినుటకు నేనెంగానో దీవించబడినట్లు అనుభూతి చెందుచున్నాను! ఆయనను గూర్చి ఆలోచిస్తూ, ఆయన యొక్క దినములో ఆయన ప్రజల ముందు నిలువబడి అట్టి మహిమకరమైన మాటలు మాటలాడు ఎంతో ధన్యత. కొన్ని సార్లు నేను నమ్ముచున్నదేమనగా, మన యొక్క మనస్సులు అనేటటువంటివి యెరూషలేము వీధులెనికి వెళ్లుచూ ఉంటాయి. ఎందుకనగా ఆయన ధరించిన అదృశ్యమైన ఆ యొక్క అంగీతో ప్రభువును ఊహించుకుంటాము, ఆయన ప్రజలతో ఈ విషయాలు మాట్లాడుట మరియు ఆయన యొక్క వర్తమానమును అందించుట. ఆయన యొక్క వాక్యములు ఎంతో పరిపూర్ణమైనవి! ఆయన యొక్క మాటలలో ఎచ్చట ఏ తప్పిదమును లేదు. ఆయన దేవుడైయున్నాడు మరియు ఆయన ఏమైతే చెప్పాడో దానికి జీవము మరియు అర్థమైయున్నాడు మరియు ఆయన ఏమైతే చెప్పాడో దానికి జీవము మరియు అర్థమున్నది కావున ఆయన ఇలా చెప్పాడు.

***యోహాను: 6:63... "నేను మీతో చెప్పియున్న మాటలు ఆత్మయు జీవమునై యున్నవి"***

## మన ప్రాణముల ద్వారా ఆయనను స్పర్శించాలి- ఆత్మకు అర్పించుకొనుట

ఆయనను మనము కేవలము మన ప్రాణముల (మన సొంత ఆత్మ) ద్వారా మాత్రమే ముట్టుకొనగలము ఏలయనగా ఆయన భూమిమీద ఉన్నచో మనము ఆయనను మన హస్తముల ద్వారా ముట్టుకొనగలము మరియు ఆయనకు కరచాలనము ఇచ్చి "ప్రభువా" అని పిలిచియుందుము, అది భౌతికమైన భావమైయున్నది. ఇప్పుడు మనము మన యొక్క ఈ భౌతికమైన శరీరములతో ప్రభువును ముట్టుకొన జాలము ఎందుకనగా ఇప్పుడు ఆయన ఆత్మ రూపముగానున్నాడు, కావున నీవు ఆయనను నీ ఆత్మ ద్వారా ముట్టుకొనవలసియున్నావు. "ప్రభువు వెళ్లిపోవుచుండగా ఆయనను సమీపించి ముట్టుకొనండి" అని ఆ యొక్క పాటలో చెప్పబడిన రీతిగా. నీవు ఆయనను నీ యొక్క ఆత్మ ద్వారా ముట్టుకో; నీ యొక్క ప్రాణము ద్వారా ముట్టుకో.

నీవు చాలా సంవత్సరములుగా విని మరియు తెలుసుకొన్న విషయాలను అన్వయించనంత కాలము,నీవు ఆయనను ముట్టుకొనలేవు. మాకు అది తెలుసు గాని దానిని మేము మరిచిపోయాము అని ఒక సహోదరుడు చెప్పినట్లుగా అవును, శత్రువు ప్రతి దినము కూడా వచ్చి దొంగిలించుటకు ఒక మార్గమును కలిగి ఉన్నాడు- ఒక చిన్న తల వెంట్రుకంత మార్గములో మరియు నీవు లేచినప్పుడు, ఒక నెలక్రితము నీవేమి చేశావో నీవు మర్చిపోతావు, రెండు మాసాల క్రితము మరియు మూడు మాసాల క్రితము విషయాలు నీవు మర్చిపోతావు అయితే ఈ విషయాలను మనము జారవిడువరాదు.

ఆయనను మనము ముట్టుకొన్నప్పుడు అది ఎంతో అద్భుతముగా ఉంటుంది, బోధించుటకు సేవకుడు వేదిక వద్దకు వచ్చుటకు ముందుగానే మనము ఆయనను మన ప్రాణము ద్వారా ముట్టుకొనవలసియున్నాము. "యేసు నన్ను ముట్టెను మరియు నేను బాగుపడియున్నాను" "నా దేవుడు నిజము, ఆయనను నా ఆత్మలో అనుభూతి చెందెదను" అని ఆ పాట రచయిత చెప్పిన రీతిగా నీ ప్రాణము ద్వారా నీవు ఆయనను ఎలా ముట్టుకొనగలవు? నీవు చుట్టూ చూస్తూ ఉండగా నీ ఆత్మ ద్వారా నీవు ఆయనను ముట్టకోలేవు లేక నీ మనస్సు ఉద్యోగము మీద ఉంటుంగా, లేక ఇటీవల నీకు కలిగిన నిరాశ మీద దృష్టి పెట్టియుండగా నీవు ఆయనను ముట్టుకొనలేవు. **నీ యొక్క అపజయాలను గూర్చి నీవు చింతిస్తూ ప్రభువును ముట్టుకొనలేవు.** నీవు ఇచ్చటకు వచ్చి నీ సొంత ఆత్మతో ఆయనను ముట్టుకొనవలసియున్నది నీ ప్రాణముతో నీవు ఆయనను

ఎలా ముట్టకొనగలవు? అది చాలా సామాన్యమైన విషయము.

ప్రభువును ఎలా ముట్టుకొనవలెనో గొప్ప ప్రవక్తయైన విలియం బ్రాన్‌హాం గారు మనకు మాదిరిగా ఉన్నారు. ప్రభువును ఎలా ముట్టుకొనవలెనో ఆయనకు బాగా తెలుసు ఆయన యొక్క కరడు కరడను పిలుచుట అనే వీడియో టేపును మీరు పరిశీలించినచో, ఆయన ప్రభువు కొరకు ఎదురుచూస్తూ ఉండేవాడు ఆ విషయములన్నియూ మనము గమనించవలసియున్నాము. ఒక వ్యక్తి ఆత్మ సంబంధమైన వాడు అని అతనిని గూర్చి నీకు తెలిసినప్పుడు, ఆయన చేయుచున్న ప్రతీది కూడా మీరు గమనించవలసియున్నారు.

**సహో॥ బాబ్‌గారు** నా చుట్టూ ఉండేటప్పుడు, ఆయన చేయుచున్న ప్రతీ విషయాన్ని నేను గమనిస్తూ ఉండేవాడిని; నేను అతని యొక్క నోట్‌బుక్‌ని కూడా చూచాను! ఆ కథ మీరు వినియున్నారా? ఆయన తన ప్రసంగమును తన పుస్తకములో ఎలా వ్రాసుకున్నాడో నేను చూడవలయునని ఆశించాను, కావున నేను అతని గదిలోనికి వెళ్లి, అతని పరుపు వద్ద కూర్చొని అతని నోట్సును చూచియున్నాను అయితే నేను అలా చేయుచుండగా ఆయన దానిని ఇష్టపడక తన పుస్తకములు మూసివేసియున్నాడు! ఆయన తన రహస్య ములను ఇతరులకు ఇవ్వవలెనని కోరుకొనలేదు కావున ఆ వ్యక్తిని మేము గమనించాము.

ఒక ప్రవక్త తన స్వదేశములో ఘణహీనుడు మరియు తన సొంత గృహములో కూడా, కొన్ని సార్లు అది బోధకునికి కూడా వర్తిస్తుంది. ఆ యొక్క దేవుని సేవకుని వేరే దేశములో ఎంతో ఎక్కువగా గౌరవించారు. మీకు తెలుసా వారు చాలా ఎక్కువ సమయము అతని వద్ద కూర్చొని అతనితో మాట్లాడి, కరచాలనము చేసి మొ॥ అనేక విషయములను చేసిరి, దైవజనులు వారి మార్గమున వారు వెళ్లిపోయిన తరువాత వారు మనకు ఎంత విలువైన వారో అప్పుడు మాత్రమే గ్రహిస్తాము. " మనము ఆ మనిషివద్ద ఇంకా కొంత కాలము గడిపి ఉంటే ఎంత బాగున్ను" అని తరువాత అనుకున్నాము.

నీ ప్రాణముతో ప్రభువును ముట్టుకొనుట అనే పదమే మనకొక పాఠముగా ఉన్నదని నేను నమ్ముచున్నాను. మీరు గమనించెనిచో, దేవుని ప్రవక్త ఈ ప్రార్థనా వరుసను పిలిచినప్పుడు ఆయన అకస్మాత్తుగా నిశ్శబ్దముగా మరియు విశ్రాంతిగా ఉండేవారు. అయితే ఆయన చేయుచున్నది మీరెరుగక పోవచ్చుగాని తన యొక్క ఆత్మను వెనుకకు పంపించి తన ప్రాణమును పరిశుద్ధాత్మకు ఎలా అర్పించుకొనలెనో దేవుని ప్రవక్తకు బాగా తెలుసు. పిమ్మట అచ్చట ప్రభువు యొక్క దూత ఇంకా రాలేదని ఆయన గ్రహించినప్పుడు ఆయన మారు మనస్సు పొందటం ప్రారంభించేవారు (ప్రభువును మీ యొక్క ఆత్మతో ముట్టుకుంటూ, మీరు పశ్చాత్తాప హృదయంతో రావలసియున్నారు. వంగిన మోకాళ్లతో నేను వచ్చియున్నాను మీ యొక్క హృదయములను తగ్గించుకొనండి). సహో॥ బ్రాన్‌హాం గారు చెప్పిన ఒక ప్రాముఖ్యమైన విషయము నా హృదయాన్ని ఎంతో దీవించింది....

<u>**ప్రవక్త మాట :-**</u> E- 46, ఇప్పుడు నేను ఆయన కొరకు ఎదరుచూస్తున్నాను. ఆయన ఈ రాత్రి నాకు సహాయము చేస్తాడేమో నేనెరుగను. మరియు నేను దేనినైనా గర్వముగా చెప్పినచో లేక మార్గమునకవతల నేనేదైనా మాట్లాడినచో దేవుడు నన్ను క్షమించును గాక. నేను అలా చేయవలెనని కోరుకొనలేదు గాని. (అగాధము అగాధమును పిలుచుచున్నది 54-0624).

ఆయన తన పరిచర్యలో గల అన్ని సంవత్సరాల నుండి విజయము సాధించిన్నటికీ, ఆయన తనను తాను బయటికి ప్రదర్శించుకొని గర్విష్ఠిగా లేడు పిమ్మట ప్రభువు యొక్క ప్రవక్త చుట్టూ తిరిగి, "ఇచ్చట ఆర్గాను మ్రోగించు వ్యక్తి ఎచ్చటనున్నారు? మీరు దయచేసి ఇచ్చటకు వచ్చి "కేవలము నమ్ముము "అనే పాట యొక్క సంగీతమును మ్రోగించగలరా? (E- 47) అని అడిగేవాడు. పిమ్మట ఆయన ప్రార్థన కొనసాగిస్తూ ఉండేవాడు.

ఆ యొక్క దైవజనుడు ప్రార్థించుచుండగా మరియు ప్రజలతో మాట్లాడుచుండగా (భారతదేశము మరియు ఆఫ్రికా సువార్త ప్రయాణములలో).

ఆ విషయాలన్నియు మీరు గమనించినచో ప్రభువు కొరకు ఎదురుచూచుట అనేది ఆయనలో మనము గమనించగలము. నీవు ఇప్పుడు ఒక బోధకుడవైనచో, నీవు దానిని అర్థంచేసుకొనగలవు, ఆత్మను ఉజ్జీవింపచేయుటకు ఎదురుచూడటం అనే ఒకటున్నది. ఇప్పుడు అది నీ యొక్క ప్రాణము దేవుని యొక్క ఆత్మను ముట్టుకొనుటకు ప్రయత్నించుటయైయున్నది. ఆయన మాట్లాడుచూ పిమ్మట ఒక ప్రత్యేకమైన స్థలము వద్దకు వచ్చి ఇలా చెప్పెను...

<u>**ప్రవక్త మాట :-**</u> E- 48 మంచిది, అదియే నీవు గమనించవలసియున్నది. ఏదో ఒక దానికొరకు, దేవుడు ఎవరో ఒకరి మీద శపించాడు పిమ్మట మీరు అలా వచ్చి దానిని పొందుకుని మోషే చేసినట్లుగా ఇబ్బందిలో పడతారు. అది నిజము.

"ఆయన ఇచ్చటనున్నాడు అనగా ఆ పరిశుద్ధాత్మ. ఇప్పుడు, దేవుని కుమారుడైన యేసుక్రీస్తు నామములో దేవుని మహిమ కొరకు నేను ఇచ్చట నున్న ప్రతీ ఒక్క ఆత్మను నా స్వాధీనములోనికి తీసుకొనుచున్నాను." (కరడు కరడని పిలుచుట 54-0624).

ఇప్పుడు, సహో॥ బ్రాన్‌హాం గారు ఆయన యొక్క ఆత్మతో దేనినో ఒక దానిని ముట్టుకొని దానిని ఆత్మలో అర్థం చేసుకుని ఉండుట చాలా ఆశ్చర్యకరమైన విషయము. అచ్చట సమస్త సభికులు ఉన్నారు, అయితే వారు దేనిని చూడలేకపోయారు మరియు వినలేకపోయారు దేవుని ప్రవక్త చెప్పెను, "ఆయన ఇచ్చటనున్నాడు, ప్రభువు యొక్క దూత పరిశుద్ధాత్మ ఇచ్చట నున్నది" పిమ్మట ఆయన మిగతా కార్యచరణలోనికి వెళ్లేవాడు.

అదే రీతిగా ప్రభువు మనకు కూడా తర్ఫీదునిస్తున్నాడు ఆయన యొక్క ఆత్మతో మనము సంబంధము కలిగి ఉండాలని ఆయన ప్రయత్నిస్తున్నాడు. మీరు చూచారా, మీరు ఇచ్చటకు వచ్చి, మీ యొక్క మనస్సులను భౌతికమైన విషయాలు మీద పెట్టినచో అప్పుడు మీరు ప్రభువును ముట్టుకొనలేరు. ఆత్మ యొక్క రాజ్యములోనికి నీవు చొరబడే క్రమములో నీకు నీవుగా కొన్ని విషయాలను అన్వయించుకొనవలసియున్నది. ఆ యొక్క రాజ్యములోనికి ప్రవేశించుటకు సహో॥ బ్రాన్‌షాం గారు ఆర్గాను మ్రోగించు వ్యక్తి యొక్క సహాయమును తీసుకున్నారు.

గుర్తుంచుకొనండి, ఎలీషా ప్రవక్త ఒక సారి కోపముగా ఉన్నాడు మరియు ఆ కోపములో ఆయన దేవుని యొక్క ఆత్మనుకనుగొనలేకపోయాడు. అప్పుడు అతడు ఏమిచేసాడు? అతడు ఒక వీణెను వాయించే వీణ పాటకుని పిలిచాడు, ఆ వీణ పాటకుడు సైన్యములో నుండి సంగీతమును వాయించే వ్యక్తి. వారు అచ్చటికి వారిని తీసుకువచ్చిరి పిమ్మట సంగీతము వాచించబడినది, ఆ సంగీతము ఎలీషా యొక్క కోపమును పారద్రోలి ఆయన యొక్క ఆత్మ మృధువుగా మారినిది. ఆయన యొక్క ప్రాణము ప్రభువును సమీపించి ముట్టుకొనుటకు ప్రయత్నించినది. ఆయన అచ్చటికి చేరుకుని, ప్రభువుని సమీపించి ఇలా ప్రవచించెను "యోహాను శెలవిచ్చునదేమనగా లోయలో చాలా గోతులను త్రవ్వండి" 2రాజులు: 3:15.

ఓనా ప్రభువా, ప్రజలు ఆ యొక్క దినాలను చూచుటకు ఎందుకు ఇష్టపడుట లేదో నాకు తెలియుట లేదు! ఆ ప్రజలను మనము స్మరించుకొనుట ద్వారా అంత గొప్ప ప్రభావాన్ని పొందుకొనుచున్నాము. ఆ దినాలను నేను చూడాలని నేను ఆశిస్తున్నాను; మరియు మనము వాటిని చూస్తాము. మనము దానిని చూస్తామని నేను మీకు నిశ్చయంగా చెప్పుచున్నాను, వాటికన్నా మరి గొప్ప వాటిని కూడా చూస్తాము.

***యోహాను: 14:12 "... నేను నా తండ్రి వద్దకు వెళ్లుచున్నాను గనుక నేను చేయు క్రియలు నా యందు విశ్వాసముంచు వాడును చేయును వాటికన్నా మరిగొప్పవియు అతడు చేయును."***

నీవు ప్రభువును నీ యొక్క ఆత్మతో మరియు ప్రాణముతో ముట్టుకొనవలసియున్నది. ఇది బోధకునికి మాత్రమే కాదు. బోధకుడు ప్రభువుని ఒక గొప్ప విధానములో ముట్టుకొనగలడు, ఎందుకనగా ఆయన వాక్య పరిచర్య చేయుచున్నాడు గనుక మరియు అది గొప్ప అభిషేకమును ఇచ్చును. గొప్ప క్రమమేదనగా దేవుని యొక్క వాక్యమును ప్రసంగించుటయే. అయితే నీవు ఆత్మను ముట్టుకొనగలవు. నీవు అవసరత కలిగిఉండవచ్చు; నీవు ఒక చిన్న సమస్యను కలిగి ఉండవచ్చు; కామమనే సమస్య, కోపమనే సమస్య. ఓ మై! మన శరీరములో ఇట్టి రకమైన అనేక సమస్యలు ఉన్నవి.

***రోమా: 7:18 "నాయందు అనగా, నా శరీరమందు మంచిది ఏదీ నివసింపదని నేనెరుగుదును."***

నీవు దానిని నీ శరీరములో ఉంచుకోవాలని కోరుకొనకపోతే నీవెంత చెడ్డవాడవైనా, ఆత్మకు నిన్ను నీవు అర్పించుకో. మరియు సరైన వైఖరితో ఇచ్చటకు రావలెను. అనగా గౌరవము, మర్యాద, ప్రభువు కొరకు పూజా భావము మొదలగు వాటితో ఇప్పుడు ఆయనను నీవు నీ యొక్క ఆత్మతో ముట్టుకొనగలవు.

నీ యొక్క కళ్లు తెరుచుకుని చుట్టూ చూస్తూ, ఆయనను నీ ఆత్మతో నీవు ముట్టకొనలేవు మరియు నీ యొక్క ఆలోచనలను ఎచ్చటో ఉంచుకుని నీవు ముట్టుకొనలేవు. నీవు ఆ యొక్క పరిమాణములోనికి వెళ్లాలి. నీవు నీ యొక్క కళ్లు మూసుకుని మరియు ధ్యానించి, ఆయనను గూర్చి ఆలోచిస్తూ ఉండగా, నీలో ఏదో ఒక ప్రత్యేక భావము ఉజ్జీవింపబడుట నీవు కనుగొంటావు.

మీరు దానిని అనుభవించారో లేదో నాకు తెలియదు. నేను నమ్ముచున్నదేమనగా మనము క్రైస్తవులము మరియు మనలో చాలా మందిమి దానిని అనుభవించాము. మీ నేత్రములు తెరిచి ఉంచుతూ అటు ఇటూ గమనిస్తూ, మిమ్మల్ని మీరు ప్రభువుకు సమర్పించుకోలేరు నీవెవరిని బుద్ధిహీనునిగా చేయలేవు. నా ప్రియులారా, మీరు మీ యొక్క ప్రార్ధనా గదిలో

ప్రభువు ముందు కూర్చొనండి. నేను చెప్పుచున్నది మీరు మీ వ్యక్తిగత ప్రార్థనా గదిలో ఎలా ఉండాలి మరియు దేవుని సంఘములోనికి వచ్చినప్పుడు ఎలా ఉండాలి అని కూడా. నీ నామము పరిశుద్ధపరచబడుగాక అనే గౌరవ భావముతో మీరు ఆయన వద్దకు రావాలి. మీరు ఆయనకు అర్పించుకొనుచుండగా, మంచి విధానముగా మీ కళ్లు మూసుకొనుట మరియు అన్ని ఊహలకు మరియు అన్ని ఆలోచనలకు మిమ్మల్ని మీరు మూసుకొనుట. మీరు ఆత్మలో ఉంటుండగా, మీ యొక్క మనసును ప్రభువు మీద పెట్టుకొనండి, **ఆయనను మీ ఆలోచనలకు కేంద్రముగా చేసుకొనండి.**

**ప్రవక్త మాట:-** E-50 ఇప్పుడే ప్రభువైన యేసును మీ ఆలోచనలకు కేంద్రముగా చేసుకొనండి (కరడు కరడను పిలుచుట-54-0624).

**ప్రవక్త మాట :-** E-59 ఆ యొక్క భవనములో ఎంత గొప్ప విశ్వాసపు నిధి ఆ యొక్క భవనము మీద అది వాస్తముగా ఎంతో తెల్లగానున్నది. ఇప్పుడు మీరు ప్రభువు యొక్క ఆత్మలో ఖచ్చితముగానున్నారు ఇప్పుడు ఏదైనా జరగవచ్చు (కరడు కరడను పిలుచుట-54-0624).

ఆత్మ సంబంధమైన రాజ్యములోనికి విశ్వాసము లేస్తూ ఉంటుంది మీరు ప్రభువుకు అర్పించుకొనుచుండగా మిమ్మల్ని మీరు మూసుకొనండి, మీరు కూర్చొన్న బల్ల వద్దనుండి మరియు మీ ప్రక్కనున్న వ్యక్తి వద్దనుండి, మీరు మూసుకొని మిమ్మల్ని మీరు అర్పించుకొని పిమ్మట ఆత్మ లేవనివ్వండి. మీ యొక్క ప్రాణము దేవునితో సందర్శించుటకు ప్రయత్నించుచున్నది. మీరు ఆత్మలో లేస్తూండగా, పిమ్మట నా యొక్క స్నేహితులారా, ఏదో ఒకటి కదులుచుండుట మీరు భావిస్తారు. అది ప్రభువుని మీ యొక్క ఆత్మ స్పర్శించుచున్నది. నీవు ఆత్మ సంబంధమైన సందర్శనలోనికి వెళ్లుచున్నావు ఎందుచేతననగా నీ యొక్క ప్రాణము ఆత్మ సంబంధమైనది మరియు అది ప్రభువు యొక్క ఆత్మను ముట్టుకొనుచున్నది.

అది అచ్చట స్పర్శించినపుడు, నీవు దానిని ఎరగవలసియున్నది. అవును, నీవు విభిన్నమైన అనుభూతి నీ మీదకు వస్తుంది. ఓమై! నీవప్పుడు అలా ఉండలేవు! నీవు మనిషివని నీవు భావిస్తావు అయితే నీవు ప్రభువు యొక్క సన్నిధిలోనికి వచ్చినపుడు నీ హృదయం పగిలిపోతుంటుంది. కన్నీళ్లు రాలటం ప్రారంభిస్తాయి, నీవు దానిని ఆపుకొనవలెనని ప్రయత్నించిన్పటికీ నీ హృదయం బ్రద్ధలైపోతుంటుంది. అదియే పరిశుద్ధాత్మ. అదియే మనకు అవసరవమైనది, ప్రతి ఒక్కరి కొరకు ఆత్మ యొక్క కొలత ఉన్నది.

యవ్వనస్తులైన మీరు అలాగే వృద్ధులైన మీరు ఎందుకు సమస్యలలో పడుచున్నారనగా చాలినంతగా ఆత్మకు మీరు అర్పించుకొనుట లేదు గనుక ఆయన వచ్చి, నిన్ను అభిషేకించి మరియు నీలో తన పరిశుద్ధాత్మను ఉంచును గాక. పరిశుద్ధాత్మ కొరకు మీరు ప్రభువును అడుగవలసియున్నది అదియే యేసు ఇచ్చట చెప్పుచున్నాడు.

ఆయన చెప్పుచున్నదేమనగా, "ఆయనను అడుగువారికి మీ పరలోకపు తండ్రి మరెంతో నిశ్చయముగా పరిశుద్ధాత్మను ఇచ్చును గదా?" మీరు సమస్యలు కలిగి ఉండుటకు గల కారణము మరియు మీ యొక్క శరీరేచ్ఛలను జయించలేకపోవుటకు గల కారణమేమనగా మనకు పరిశుద్ధాత్మ కావాలని మనము అడుగుట లేదు మరియు మనలను శుద్ధిచేయుటకు అది లోపలకు రావటం లేదు మనలో కొంతమంది నిస్సందేహముగా ఇచ్చట ఎండిపోయిన వారి వలె కూర్చుంటారు అనగా వారు పరిశుద్ధాత్మను కలిగి ఉండరు. అలా మనమెందుకున్నామనగా దాని గూర్చి మనమెన్నడూ అడగలేదు గనుక. సహోదరులారా మీరు దాని గూర్చి అడుగ వలసియున్నారు ప్రభువు ఇచ్చట దానినే చెప్పుచున్నారు. ఆయన చెప్పెను, "దీనిని గూర్చి నన్ను మీరు అడగండి."

***యాకోబు: 4:2-3 "దేవునిని అడగనందున మీకేమియూ దొరకదు,.. మీరడిగినను మీ భోగములు నిమిత్తము వినియోగించుటకై దురుద్ధేశ్యముతో అడుగుదురు గనుక మీకేమియూ దొరుకుట లేదు"***

కావున మీరు ప్రభువు యొక్క గృహమునకు వచ్చినపుడు, మీ శరీరములో మీరు సమస్యలు కలిగి ఉన్నట్లయితే, శరీరము అని నేను చెప్పుచున్నాను అయితే ఈ లోకములో నిత్యజీవము కన్నా ఏదైనను ఎక్కువగా నీవు కోరుకున్నచో మరియు ప్రభువు కన్నా ఎక్కువుగా నీవు ఏదైనను కోరుకొన్నచో మరియు ప్రభువు కన్నా ఎక్కువుగా నీవు ఏదైనను కోరుకున్నచో అదియే నేత్రాశ మరియు శరీరాశ. మరియు మీరు జయించాలని కోరుకొనుచున్నారు అయితే మీరు అచ్చట కూర్చొని సహో॥ బ్రూస్‌గారు ఏం చెప్పారో అది చేయండి **ఏదో ఒక పొదలోనికి వెళ్లి ఒక స్థలమును కనుగొనండి** లేదా గృహములో లేదా మంచముపైన మరియు మీరు పరిశుద్ధాత్మకు మిమ్మల్ని మీరు అర్పించుకొనండి మరియు ప్రభువా నీ యొక్క పరిశుద్ధాత్మను ఎక్కువగా ఇవ్వండి అని అడగండి నేను ఇప్పుడు ఎలాంటి మనిషిగా ఉన్నానో అలాంటి వానిగా ఉండాలని నేను

కోరుకొనుటలేదు. ప్రభువా, నాలోపలకు రండి, నా యొక్క స్వంత తలంపులను నా యొక్క స్వంత కోరికలను తీసివేయండి.

నేను యవ్వనస్తునిగా ఉన్నప్పుడు నేను అదే చేసాను బోధించుటకు నాకెవరూ కాపరిలేరు నేను మీ యొక్క కాపరిని పొందుకునేంత వరకు నావెవరూ మార్గదర్శిలేరు మరియు అలాగే నేను కొన్ని సంవత్సరములు గడిపితిని నేను ఆ సమయము నుండి నేర్చుకొనినది ఏమనగా ప్రభువుకు నా జీవితమును సమర్పించాను మరియు జీవము కొరకు మరియు అర్పణ ద్వారా. నేను ఆత్మకు అంకితము చేసుకొనుచుండగా దేవుని యొక్క ఆత్మ నా మీదకు రావడం ప్రారంభించినది. నేను లేఖనము విప్పియుండగా మరియు ప్రజలతో మాట్లాడుచుండగా నా మీదకు వచ్చే దృశ్యము ప్రదర్శనగా కనిపించినది మరియు నాపైన పరిశుద్ధాత్మ ఉన్నదని వారు కూడా గ్రహించారు.

ప్రియులారా అదియే నీకు అవసరము మనము పరిశుద్ధాత్మ యొక్క గొప్ప కుమ్మరింపును, సంపూర్ణతను, తలరాయి రావటాన్ని గూర్చి ఎదురుచూచుచుండుట వాస్తము, అయితే పరిశుద్ధాత్మ లేకుండా నీవు వేరొక దినాన్ని గడపలేవు నీవు భౌతికముగా ఉంటావు మరియు భౌతిక విషయాలను ఆశిస్తుంటావు ఎంతో భౌతికముగా భావింస్తుంటావు పిమ్మట నీవు అవిశ్వాసులుతో ఏకమై నీవు ఎంతగా ప్రార్థించాలో అంతగా ప్రార్థించవు మరియు నీవు ఎంతో భౌతికముగా భావిస్తుంటావు! నీవు ఒక క్రైస్తవునివలె అనుభూతి చెందలేవని నేను చెప్పుచున్నాను.

## ఆత్మను ఆర్పకుడి

నీవు ఆయనకు అర్పించుకొనవలసియున్నది దానికొక విధానమున్నది; దానికొక వైఖరి ఉన్నది; ఆ యొక్క పరిమాణములోనికి వెళ్లుటకు ఒక మార్గమున్నది మరియు నీవు ఆ యొక్క రాజ్య పరిమాణములోనికి వెళ్లుచుండగా నీవు పైకి,పైకి,పైకి,పైకి ఎక్కుచూ ఉంటావు. ప్రభువు యొక్క ఆత్మ కదులుట నీవు చూస్తావు; అప్పుడు అందరినీ నీవు మర్చిపోతావు మరియు నీ యొక్క తలలు వంచి నీ యొక్క కళ్లు మూసుకుంటావు. ఒక సారి నీవు ఆత్మకు అర్పించుకుంటావు నీ యొక్క ఆత్మను పైకి ఎక్కనిమ్ము. నేనేమి చెప్పుచున్నానో మీరు అర్థం చేసుకుంటున్నారని నా నిరీక్షణ దానిని గూర్చి మీకు ఇది వరకే కొంత అనుభవమున్నచో నేనేమి మాట్లాడుచున్నానో మీరెరుగుదురు. కొంతమంది ప్రజలతో జరుగుతున్న విషయమేమిటంటే వారు కొంచెం పైకి లేస్తారు వారి యొక్క ఆత్మ కొంత పైకి లేస్తుంది పిమ్మట దానిని వారు ఆపేస్తారు.

***1థెస్స: 5:19 "ఆత్మను ఆర్పకుడి"***

నీవు దానిని వెనుకకు విడిచిపెడతావు ఎవరో ఒక పిల్లవాడు అక్కడ ఏడుస్తాడు, అప్పుడు నీవు దానినుండి బయటకు వచ్చేస్తావు. సంగీతము ఆగిపోతే నీవు ఆగిపోతావు సంగీతము యొక్క శృతికి నీవు ప్రార్థించుట కాదు మనము ప్రభువుకి మరియు ఆయన శృతికి అర్పించుకొనవలెను. మన యొక్క ఆత్మ చాలా సార్లు పైకి లేస్తుంటుంది అయితే దానిని మనము ఎరుగక ఆపివేస్తుంటాము.

మీరు ఆత్మకు అర్పించుకొనవలసియున్నారు; ప్రియులారా, పైకి ఎక్కుతూ ఉండండి.

ఈ దినాలలో ఏదో ఒక దినాన ఇది గొప్ప విషయముగా మారబోవుచున్నది అనగా మీరు మరియొక్క పరిశుద్ధాత్మ కుమ్మరింపు ద్వారా సంపూర్ణముగా మునిగిపోయినంత వరకు అలా చేయవలసియున్నారు. ఆయొక్క ఆత్మ అనేటటువంటిది పైకి వెళ్లేంతవరకు అది పైకి ఎక్కుతూ, ఎక్కుతూ ఉండవలసియున్నది. అనగా ధ్వని యొక్క అడ్డుగోడలను అధిగమించి (ఆత్మీయముగా) పిమ్మట మీరు ఎత్తబాటులోనికి వెళ్లవలసియున్నారు. అది ఎంతగొప్పదైయున్నది!

అది లేకుండా నేను ప్రసంగించలేను. అది లేకుండా ప్రజలు పాటలు పాడలేరు. అది ఎప్పుడు జరుగుచున్నది మరియు ఎలా జరుగుచూ ఉన్నది నీవు అర్థము చేసుకొనలేవు. అయితే ఆత్మావేషము క్రింద నీతో మాట్లాడుటకు, ఒక సేవకుడు ప్రభువుకి అంతగా సమర్పించుకొనవలసియున్నది, అతడు ఆ మార్గములో ఆత్మను సందర్శిస్తాడు. పిమ్మట ఆయన ఆ ఆత్మను సందర్శించినపుడు ఆయన సంపూర్ణముగా ఒక భిన్నిమైన వేరే రాజ్యము నుండి నీతో ప్రసంగిస్తూ ఉంటాడు.

"వ్యక్తిగతముగా నాకు తగిలేటట్లుగా ఆ విషయాలను అతను ఎలా ప్రసంగించగలిగాడు?" అని నీవు అనుకోవచ్చు, అయితే అది నేను కాదు; అది పరిశుద్ధాత్మ. "ఆయన దానిని బయటకు ఈ రాత్రి ఎలా తేగలిగాడు" ఏమో నాకు తెలియదు. అది పరిశుద్ధాత్మయే. మేము చేయుచున్నదంతా దేవుని ఆత్మను సందర్శించటమే. ఆ యొక్క ఆత్మావేషము, ఆ సందర్శనము నుండి ప్రవహిస్తూ ఉండగా, మనము పరిశుద్ధాత్మతో దానిని చేయుచున్నాము. పిమ్మట ఆయన సరియైన తలంపులను తీసుకువస్తాడు. అప్పుడు మేము ప్రభువు యొక్క మాటలు ప్రసంగిస్తాము.

గతరాత్రి మనము మాట్లాడుకొని ఇది వరకెన్నడూ గ్రహించని రీతిగా గ్రహించునట్లుగా అదేమనగా... దేవుని బిడ్డలంతా ఆ యొక్క మహా గొప్ప పరిశుద్ధాత్మ కుమ్మరింపును పొందుకొనుటకు ఒకే హృదయముతో మరియు ఒకే అంగీకారముతో మరియు ఐక్యతతో ఎలా మేడగదిలోనికి వెళ్లారని. ఆ విషయములు నాకెన్నడూ తెలియదని మీకు తెలియునా? అయితే ఇప్పుడు వాటిని ఎవరు తెచ్చారు? పరిశుద్ధాత్మయే. సహో॥బ్రూస్ గారు, మీరు వచ్చి ఆ విషయములను మాకు చెప్పినపుడు అవి మాకెంతో అద్భుతముగా ఉన్నవి! నా హృదయములో కూడా నేను ఇలా అనుకున్నాను, ప్రభువా మీకు వందనములు, వాటిని నేను అనుకూలముగా ఆలోచించాను. ఎందుకనగా వాటిని నేనెన్నడూ ఊహించుకొనలేదు.

వాస్తవానికి మీరు ఇచ్చట వినిన వర్తమానములన్నియు నేను ముందుగా ఆలోచించుకొని రాలేదని మీరు నమ్మగలరా? వాటిని నేను నా ఇంటి వద్ద గానీ లేక ఇచ్చట గానీ వ్రాసుకొనలేదు. నేను ఆ యొక్క సాయంకాల సమయం వరకు వీటి కొరకు ప్రభువు మీద ఆధారపడ్డాను. ప్రభువా, ఈ రోజు మీరు మీ పిల్లల కొరకు ఏమి అనుగ్రహిస్తారు అని అడిగాను. దానిని నా పెదవుల మీద ఉంచండి. ప్రభువును ఎలా సందర్శించాలో అనే ఈ వర్తమానము కొరకు కూడా నేను అదే విధానాన్ని ఉపయోగించాను.

అందుచేతనే ఒక ప్రసంగీకుడు వేదిక వద్దకు ప్రసంగించుటకు వచ్చే ముందుగా అది ఇది చేస్తూ మరియు ఇచ్చటికి అచ్చటికీ తిరుగుతూ ఉండరాదు. అయితే అతడు ప్రభువు కొరకు ఎదురు చూస్తూ పిమ్మట ప్రశాంతంగా ఉంటూ పిమ్మట ప్రభువును ధ్యానిస్తూ ఉండాలి. అలా గాక పెంతుకోస్తు వారి వలె ఉద్రేకముగా హలెలూయ, హలెలూయ, దేవునికి స్తోత్రం, దేవునికి స్తోత్రం అని బిగ్గరగా అరవకూడదు. ఎందుకనగా అది పనిచేయనే చేయదు, ప్రభువు యొక్క విషయములన్నిచూ చాలా చిన్నవిగానూ, సామాన్యముగానూ, దీనముగానూ ఉంటాయి. అవి చాలా సామాన్యమైన రీతిలో ఉండటం మూలముగా ఏమి జరుగుచున్నదో ప్రజలు గ్రహించుకోలేరు.

నీవు ప్రభువు మీద ఆనుకొని ఉండాలి, మీరు ప్రశాంతంగా ఉండాలి, మీ భార్య నుండి మీరు దూరముగా ఉండండి, మీ పిల్లల నుండి దూరముగా ఉండండి మరియు మిమ్ములను ఇబ్బంది చేసే ప్రతీ శబ్ధము నుండి దూరముగా ఉండండి. అట్టి వాటిని మీ మార్గము నుండి శుభ్రపరచుకొనండి. అప్పుడు ఏదో ఒక ఆలోచన అచ్చట నుండి వస్తుంది, మరియొక ఆలోచన ఇచ్చట నుండి వస్తుంది, ఇంకొక ఆలోచన మరలా వస్తుంది. పిమ్మట అచ్చట మీరు గుర్తుంచుకొనండి అది లేఖనాలలో ఉంటుంది.

కొన్నిసార్లు ఆ ప్రత్యక్షత మొట్టమొదటిగా వస్తుంది మరియు అప్పుడు మీరు ఆ లేఖనానికి వెళ్లాలి. ఆ ఆలోచన దేవుని ఆత్మ నుండి నీ వద్దకు రాగానే, నీవు నీ కలము తీసుకుని, దానిని మర్చిపోయే ముందుగానే రాసుకోవాలి. ఎందుకనగా త్రోవ ప్రక్కన పడిన విత్తనాలను ఎత్తుకుపోవటానికి అచ్చట దయ్యము సిద్ధముగా ఉన్నాడు. కావున నీవు దానిని వెంటనే వ్రాసుకొనవలసియున్నది, పిమ్మట తదుపరి తలంపు కొరకు మరలా ప్రభువు మీద ఆనుకొని ఉండవలసియున్నది. అయితే అదంతయు అప్పుడే అమరిన చిత్రముగా రాకపోవచ్చు గానీ నీవు వేదిక వద్దకు వచ్చినపుడు మాత్రము దానిని గూర్చి విశ్వాసముతో రావలసియున్నది.

ప్రభువు కొన్ని సార్లు నీకు ప్రసంగానికి ముందు ఒక చిత్రాన్ని ఇవ్వకపోవచ్చు. నీవు వేదికకు వచ్చినంత వరకు నీయొక్క విశ్వాసాన్ని సాధకము చేయవలెనని ఆయన నిన్ను నెడతాడు. పిమ్మట అచ్చటనీవు నిలువబడినప్పుడు కూడా నీ మనసులోనికి ఒక ప్రసంగ చిత్రము ఇంకారాదు. పిమ్మట నీవు విశ్వాసాన్ని కొనసాగిస్తూ లేఖనాన్ని చదువుట ప్రారంభించినప్పుడు **నోరు విప్పి మాట్లాడుట ప్రారంభించగానే సమస్తమును కలిసిగట్లుగా వచ్చేస్తుంది.** అనేకమంది బోధకులు ఇట్టి దానితోనే సంబంధం కలిగి ఉన్నారని నేను నమ్ముచున్నాను. ప్రభువు మనకెంతగానో మంచివాడిగా ఉన్నాడు. అదే విధముగా మీరు సమీపించవలెనని నేను మీ హృదయాలను ప్రోత్సహిస్తున్నాను.

మీరు ప్రభువు వద్దకు వచ్చినపుడు, గౌరవముతోను మరియు మర్యాదతోను వచ్చి, నేను దేవుని ఇప్పుడు నా యొక్క ప్రాణముతో ముట్టుకొనబోవుచున్నాను అనే అవగాహనతో రావలసియున్నారు. నీవు ఆయనను ఎంతో ఎక్కువగా ముట్టుకొనగలవు. నీవు ప్రభువుకు నిన్ను నీవు అర్పించుకొనుచూ ఉండాలి, మరియు నీవు అర్పించుకొనుచుండగా, ప్రభువు నీకు ప్రత్యక్షపరిచే విషయాలు మరియు నీవేమి చేయవలెనో ఆయన చెప్పే విషయాలను చూచి ఆశ్చర్యపోతావు.

ఆ యొక్క సమర్పలో, నీవు పరిశుద్ధాత్మ స్పర్శిస్తూ ఉండగా నీ ప్రాణముతో నీవు మధురమైన అనుభూతిని పొందుతావు. అప్పుడు, ప్రభువా నా హృదయములో నుండి ఈ యొక్క కొంటె తనాన్ని తీసివేయమని చెప్పు. అది తప్పని నాకు తెలుసు.

ప్రభువా దీనిని నా హృదయము నుండి తీసివేయండి. ప్రభువు వెళ్లిపోవుచుండగా ఆయనను సమీపించి ముట్టుకోండి. ఆయన నీ మార్గము గుండా వెళ్లిపోవుచుండగానే, నీవు ఆయనను దర్శించు. గ్రుడ్డివాడైన బర్తలోమయి వలె నీవు ఆయనను పిలువు, "ఓ దావీదు కుమారుడా, నన్ను కరుణింపుము" అప్పుడు ఆరాధనతో ఏమి జరుగబోతుందో చూచి నీవు ఆశ్చర్యపోతావు మరియు పిమ్మట నీవు ఒక నూతన వ్యక్తిగా నడుచుకుంటూ బయటకు వెళ్తావు. ఆ మార్గము గుండా వెళ్లిన వారు, ఈ విషయములన్నిటితో సంబంధం కలిగి ఉందురు. అయితే కొన్ని సార్లు మనము మరచిపోతాము. మనము లోనికి వస్తాము పిమ్మట పాటలు వింటాము అయితే అదే సమస్తమును కాదు! మనము లోనికి వచ్చి బోధకుని కొరకు వేచి చూస్తుంటాము, పిమ్మట, "మంచిది, ఈ రోజు ఇతడు ఎంతో ఎక్కుసేపు మాట్లాడుతున్నాడే" అని నీవు అనుకోవచ్చు, అయితే నీవు కొంత ప్రాథమిక పనిని చేయవలసియున్నావు నేను మీ అందరికీ ఒక ఘనత ఇవ్వదలచుకొనుచున్నాను. ఎందుకనగా ఆయనను ఆత్మ ద్వారా సేవకుడు ముట్టుకొనుచున్నాడంటే చాలా సార్లు పరిశుద్ధులైన మీ ప్రార్థనలే దోహదం చేస్తాయి. మీరు ఎంతగా ఆ దీవెనల కొరకు అడుతుంటారో అంతగా ప్రభువు తన సేవకులకు తెలియచేస్తాడు. మీరు ప్రార్థిస్తూనే ఉండాలి. "మేడ గదిలో ఉన్నవారి హృదయాల స్థితి" అని నేను చెప్పిన ఆ వర్తమానములోనున్న మిగతా ఆ గొప్ప భాగమును గూర్చి నాకు ముందుగా తెలియదు గానీ... ప్రభువు యొక్క ప్రార్థన వాస్తవముగా పరిశుద్ధాత్మ కుమ్మరింపును ఎలా పొందుకొనవలెనో మాట్లాడుచున్నది. "నీ రాజ్యము వచ్చుగాక" దానిని గూర్చి నాకు ఇది వరకు తెలియదు. దానిని గూర్చిన అట్టి విషయములు నేను నా జీవితములో ఎన్నడూ చూడలేదు.

నేను అచ్చటికి వచ్చినపుడు, సహో॥ కెన్నీ గారు చాలా దీనముగా తన యొక్క కుర్చీ నాకు ఇలా చెప్పారు, "సహో॥ బ్రూస్ గారు, నా కుర్చీని ఇప్పుడు మీరు వాడుకొనండి" నేను అచ్చట కూర్చొని నా కలము తీసుకున్నాను పిమ్మట వెంటనే, "మేడగదిలో ఉన్నవారి హృదయాల స్థితి" అనే పదాలు ప్రభువు నా చెవిలో గుసగుసలాడారు.

అది సహజాతీతముగా వచ్చినది. స్నేహితులారా, నేను మీకు బోధించే నా వర్తమానములన్నింటిని నేనెన్నడూ ముందుగా ధ్యానించలేదు. నేను ఇప్పుడు కనెక్టికట్‌కు వెళ్లుచున్నాను గనుక ఇది వరకే సిద్ధపరచబడిన ప్రసంగాల పుస్తకాన్ని ఒకదానిని తీసుకొని వెళ్తాను అని నేనెన్నడూ అనుకోలేదు. NO, NO. నేను కొన్ని తెల్ల కాగితాలు పట్టుకొని వెళ్లాను పిమ్మట అచ్చటికి వెళ్లినపుడు ప్రజల కొరకు ప్రభువు నాకు ఏదో ఇస్తాడు అని నేను అనుకుంటాను. ఎందుకనగా నా కొరకు సంఘముగా మీరంతా ప్రార్థిస్తున్నారని నాకు తెలుసు.

విశ్వాసులుగా మీరు మీ యొక్క భాగముగా నెరవేర్చినపుడు అనగా ప్రార్థించినపుడు మరియు ప్రభువును మీరు ముట్టుకొనినప్పుడు ఆ యొక్క ఆత్మసంబంధ రాజ్యములోనికి ప్రవేశించినపుడు సులువుగా బోధించటం బోధకునికి కూడా వీలవుతుంది. అప్పుడు ప్రసంగించుటకు అది ఒక అద్భుతమైన పరిసరంగా ఉంటుంది. పరిశుద్ధాత్మ వాతావరణంలోనికి నేను నడిచివెళ్లినపుడు నేను భయపడను, నేను సందేహపడను ఎందుకనగా నేను మాట్లాడిన విషయాలను ప్రభువు ఇది వరకే దీవించాడు గనుక. ఈ విషయాలు మీరు గ్రహించవలెనని ఆయన కోరుచున్నాడు. కావున ప్రభువుకు సమర్పించుకొనుటలో మనము కొనసాగుదాము. ఈ రాత్రి మరియు ఆ యొక్క ప్రార్థనా సభలో సమర్పించుకొనిన రీతిగా.

ఇప్పుడు ప్రభువు మనకు వాగ్దానము చేసాడు. అది నిజము, అయితే విషయమేమనగా, దానిని గూర్చి నీవు అడుగుతూనే వుండాలి. "ప్రభువా, ఆ వాగ్దానమియ్యండి." ప్రభువు తాను శిష్యులకు నేర్పిన ప్రార్థనలో, గురుతు కొరకు ఎలా ప్రార్థించవలెనో నేర్పించాడు. గురుతు అనగా దేవుని రాజ్యము, పరిశుద్ధాత్మ. అయితే అది ఆ సమయంలో "మూలరాయి" గా వున్నది. గాని "తలరాయి" కాదు, అయితే అది అదే విషయం: దేవుని యొక్క సంపూర్ణత.

ఒక మనిషి తన హృదయాన్ని సరియైన స్థితిలో ఉంచుకొనలేనిచో అతడు ఈ యొక్క ప్రభువు నేర్పిన ప్రార్థనను చేయలేడు. నేను మాట్లాడుచున్నదేమనగా ఆ యొక్క ప్రార్థన యదార్థముగా చేస్తూ నీ జీవితమును కూడా అన్వయించుకొనవలెను. ప్రభువు ప్రార్థన చేసిన తరువాత, ఆయన ఆ స్థితిని గూర్చి ప్రత్యేకంగా చెప్పాడు.

***మత్తయి 6:15 "మీరు మనుష్యులు అపరాధములను క్షమింపపోయిన యెడల మీ తండ్రియు మీ అపరాధములను క్షమింపడు."***

వాస్తవానికి ఆ యొక్క ప్రార్థన అనేది రాబోవుచున్న పరిశుద్ధాత్మ కుమ్మరింపును ఎలా పొందుకొనవలెనో శిష్యులకు నేర్పే ఒక బోధనయైయున్నది. మొట్టమొదటగా, ఆ ప్రార్థన చేసే ముందుగా క్షమాపణ ద్వారా వారి హృదయమును వారు సరిచేసుకొనవలసి యున్నది, ఐక్యత ద్వారా, ప్రేమ ద్వారా ప్రభువు తన ఆజ్ఞలలో చెప్పిన ఇతర విషయములు నెరవేర్చుట

ద్వారా. అది చాలా ప్రాముఖ్యమైన ప్రార్థన అని మీరు చూచారా. పరిశుద్ధాత్మ కుమ్మరింపును ఎలా పొందుకొనవలెనో అనే దానికి ప్రభువు యొక్క ప్రార్థన ముడిపడి ఉన్నదని గతంలో నాకు తెలియదు. నీ రాజ్యము వచ్చుగాక అనే మాటలో అది పరిశుద్ధాత్మ కుమ్మరింపుకు సంబంధం కలిగివున్నదని తరువాత నాకు అర్థమయినది.

ఇప్పుడు సహోదరులారా, ప్రభువు ఆ విషయాలను చాలా సామాన్యముగా చేస్తాడు. ఆయన దానిని గొప్ప శబ్దములతోను మరియు దూకుడుతోను చేస్తాడని మీరు అనుకోవచ్చు. అది అలా పనిచేయదు! దైవజనుడు చెప్పినరీతిగా, "ప్రభువు ఆ విషయాలను చాలా సామాన్యముగా చేస్తాడు. ప్రాత:కాలమున సూర్యుడు ఉదయించినపుడు, శబ్దము లేకుండగా నీరు పైకెగురుతుంది. అయితే మానవులు తయారుచేసిన ఈ గొట్టములను చూడండి అవి తక్కువ నీటిని లాగినప్పటికీ ఎక్కువ శబ్దము చేస్తాయి. అయితే సూర్యుడు ఉదయించినపుడు కొన్ని నీటి తుంపరులు మాత్రమే పైకి వస్తాయి".

పెంతెకోస్తు శాఖ వారు కూడా పెద్ద శబ్దాలు చేస్తారు గానీ వారేమీ సాధించరు. వారు మనుష్యులు తయారుచేసిన నీటి గొట్టాల వలే ఉన్నారు. పరిశుద్ధాత్మ అనేది చాలా ప్రశాంతముగాను పరిశుద్ధముగాను ఉంటుంది. మంచి సంగీతం ప్రశాంతంగా ఉంటుంది. ఇచ్చట మన మధ్య ఉన్న పరిశుద్ధాత్మ యొక్క నాణ్యత (గుణము) పెంతెకోస్తుగా పిలువబడే వారందరినీ అధిగమిస్తుంది. పరిశుద్ధాత్మ చాలా సామాన్యముగా విషయాలు చేస్తుంది. పరిశుద్ధాత్మ బయటకు వచ్చినపుడు, నీటి తుంపరులన్నీ పైకి వెళ్లి మేఘాలను ఏర్పరుస్తాయి. పిమ్మట మనకు వర్షం కురుస్తుంది. దానిని మీరు ఆత్మీయముగతా అన్వయించి చూడండి.

ఇచ్చట ఏమీ జరగనట్లే కనిపిస్తుంది కానీ పరిశుద్ధాత్మ ఇచ్చట కదులుతూ ఉన్నది మరియు అది నీతో కూడా కదలవలెనని ప్రయత్నించుచున్నది. మీరు వచ్చి మిమ్మల్ని మీరు అంకితం చేసుకొనండి. మీరు ఏడు దినాలు ఉపవాసం చేయనవసరం లేదు లేక ఇరవైయొక్క దినాలు ఉపవాసం చేయనవసరం లేదు. మీరు చేయవలసినదల్లా మీ హృదయమును మరియు మీ మనసును శుద్ధీకరించుకొని ప్రభువుని మీ తలంపులన్నిటికి ముఖ్య కేంద్ర బిందువుగా చేసుకొనండి. మీ తలలు వంచండి, కళ్ళు మూసుకొనండి, మీ పనిలో మీరు ఉండండి, ప్రభువును మీ యొక్క ప్రాణము ద్వారా, ఆత్మ ద్వారా సమీపించి ముట్టకొనండి. ఆయనను మీరు స్పర్శించినపుడు, మీరు తెలుసుకుంటారు, భయపడవద్దు. ఆయనను మహిమపరచండి. ఆయనను మీరు స్పర్శించినపుడు ఆరాధించండి, మీరు అలాగే నిల్చొని ఆయనను గౌరవించండి. నీవు ఒకవేళ పార్కింగ్ వద్ద ఉన్నప్పటికి మంచి తలంపు తలస్తావు మరియు ప్రభువు యొక్క సన్నిధి నీ మీదికి రావటం కనుగొంటావు. ఒక్క క్షణము నిల్చొని గౌరవముగా ఉండండి. ఆయనను మహిమపరచండి మరియు ఘనపరచండి. **"నీ నామం పరిశుద్ధపరచబడుగాక, నీ రాజ్యం వచ్చుగాక".**

## కుమ్మరింపు కొరకు అడుగుడి, వెదకుడి, తట్టుడి

పరిశుద్ధాత్మ కొరకు ఎలా ప్రార్థించవలెనో శిష్యులకు ప్రత్యక్షంగా నేర్పించడమే ఆ ప్రార్థన సారాంశం. ఇప్పుడు నేను కొన్ని లేఖనాలను చదవడం ద్వారా దానిని నిరూపించాను. ఈ యొక్క ఉపమానం ద్వారా ప్రభువు ఒక పాఠం బోధించి పిమ్మట ఇలా చెప్పాను...

***లూకా 11:13, "...పరలోకమందున్న మీ తండ్రి తనను అడుగువారికి పరిశుద్ధాత్మను ఎంతో నిశ్చయముగా అనుగ్రహించుననెను".***

సహోదరులారా, ఈ పరిశుద్ధ గ్రంథమును నేను చాలా సంవత్సరాలుగా బోధిస్తూ వస్తున్నాను అయితే గతరాత్రి నేను ఒక ప్రత్యేకమైన దానిని అర్థము చేసుకొన్నాను. మరియు దానిని నేను ఇప్పుడు మరికొంత గొప్ప చేయాలనుకుంటున్నాను. అడుగుడి, వెదకుడి, తట్టుడి అనే దానిని నేను ప్రతీసారి బోధిస్తూ వస్తున్నాను. ప్రభువు నుండి ఏదో ఒకటి మనము ఆశించినపుడు... నేను అర్థము చేసుకొన్నదేమనగా ఈ హెచ్చరిక అనేది ప్రత్యక్షముగా పరిశుద్ధాత్మ కుమ్మరింపుతో ముడిపడి ఉన్నది. ఇప్పుడు మనము ఆ లేఖనము తీసుకొని, దానిని ప్రతిదానికి అన్వయిస్తున్నాము. "మీ స్వస్థత కొరకు అడుగుడి, వెదకుడి మరియు తట్టుడి". ఎందుకనగా ప్రభువు వద్ద నుండి మనకు ఏదో ఒకటి కావాలి: భార్య, భర్త మరియు అన్ని రకాలైన ఇతర విషయాలు కావచ్చు. అది పనిచేస్తుంది. అయితే నేను చెప్పుచున్నదేమనగా వీటన్నిటికన్నా ముఖ్యముగా పరిశుద్ధాత్మను మనము పొందుకొనవలెనని ప్రభువు గట్టిగా చెప్పుతూ ఉన్నారు.

అడుగుతూ ఉండుట, వెదకుతూ ఉండుట, తట్టుతూ ఉండుట అనే ఇది మరియు ప్రభువు ఇచ్చే మిగతా ఉ

దాహరణలు అన్నియూ కూడా పరిశుద్ధాత్మ కుమ్మరింపు కొరకు అడుగుటయే. అది ఒక అద్భుతమైన విషయము కాదా? ఆ లేఖనము యొక్క చివరి భాగములో అనగా 11వ అధ్యా॥ యొక్క 13వ వచనములో ఆ విషయములో ప్రభువు నొక్కి వొక్కానించి చెప్పియున్నాడు. ఇంకో మాటలో చెప్పాలంటే, ఆయన చెప్పినదేమిటంటే “మీకు పరిశుద్ధాత్మ కావాలంటే, దానిని గూర్చి అడగవలసినదే”. సహోదరులారా నేను అదియే చెప్పుచున్నాను.

నీకు సమస్య వచ్చినపుడు నిన్ను నీవు పరిష్కరించుకోలేనిచో, సహోదరి, సహోదరులారా, వృద్ధులారా, యవ్వనలారా ఎవరైనా సరే మీరు ప్రభువును అడగండి. ఆయన మీకు అప్పుడు ఎక్కువ అవసరమని ఆయనతో చెప్పండి. ఆత్మలో నడుచుకొనండి అప్పుడు శరీరేచ్ఛలు నెరవేర్చరు. ఆ యొక్క ఆత్మను మీరు పొందుకొనకున్నా, ఆయొక్క ఆత్మలో మీరు ఎలా నివసించగలరు? నీవు ఆయొక్క ఆత్మను కలిగి ఉండవలసియున్నది. పరిశుద్ధాత్మ కొరకు ప్రభువును అడగండి. పరిశుద్ధాత్మ నీలోనికి వచ్చి,నిన్ను అభిషేకించి నీ ప్రాణములో అది దూరును గాక.

**అది నీయొక్క ప్రాణములోనికి ప్రవేశించినపుడు, అది నూతన జన్మను మరియు పరిశుద్ధాత్మను తీసుకు వస్తుంది.** అది నిన్ను బలపరుస్తుంది. అది నీ యొక్క కోరికలను మరియు మనసులను మార్చివేస్తుంది. పిమ్మట మీరు ప్రభువును సేవిస్తూ ఉండగా, మీరు పరిశుద్ధాత్మను ఎక్కువగా, మరి ఎక్కువగా పొందుకుంటూ ఉంటారు. పరిశుద్ధాత్మను నీవు ఎంత ఎక్కువగా పొందుకుంటే, ప్రభువును ఎలా సేవించాలో మరియు సంతోషపరచాలో అంత ఎక్కువగా అర్ధము చేసుకుంటావు. దేవుని వాక్యమును నీవెంతగా వింటావో ప్రత్యక్షతను నీవెంతగా పొందుకుంటావో అంత ఎక్కువ ఆత్మను నీలో నీవు కలిగి ఉన్నట్లు అర్ధం. ఓ అవును!

***యోహాను 6:63 “... నేను మీతో చెప్పియున్న మాటలు ఆత్మయు జీవమునైయున్నవి.”***

కావున నీవెంత వాక్యం ఎక్కువగా వింటావో మరియు నీవెంత ఎక్కువగా అర్ధం చేసుకుంటావో, ఎంత ఎక్కువ ప్రత్యక్షత నీకు ఉంటుందో అంతే ఎక్కువ ఆత్మ నీలో ఉన్నట్లు అర్ధం. ఆయన దేవుని వాక్యమును మాట్లాడియున్నాడు మరియు ఆ సమయములో అది ఎవరో ఒకని చెవిని తాకియున్నది పిమ్మట వారు దానిని విశ్వసించి అంగీకరించారు, అది ఆత్మలోనికి దూరినది పిమ్మట నీ లోపటికి వచ్చియున్నది. అది ఎంత అద్భుతమైనది?

నేను సంఘమునకు వచ్చి ఇచ్చట కూర్చొంటున్నాను గనుక అని అనుకునే ప్రతి ఒక్కరూ దానిని పొందుకొనలేరు. లేదు స్నేహితుడా, నీవు ఇచ్చటకు వచ్చినపుడు ప్రభువును ధ్యానించాలి. నీవు తట్టాలి, అడాగాలి, వెదకాలి. నా భావం మీరు గ్రహించారా. మీరు చేయవలెనని ప్రభువు ఆజ్ఞాపించునది అదియే. మీరు తిరిగి జన్మించవలెనని కోరుకొనినచో, మీ లోపల పరిశుద్ధాత్మ కావాలని కోరుకొనినచో మీకు దైవసంబంధమైన ప్రత్యక్షత, గురుతు, పరిశుద్ధాత్మ కావలెనని కోరుకొనినచో దాని కొరకు నీవు ఆయనను అడగవలసియున్నావు. పరిశుద్ధాత్మ యొక్క గొప్పతనాన్ని మరచిపోవద్దు; అనగా అది దేవుడే. పొందుకొనుటకు అది చాలా అద్భుతమైన విషయము. ప్రభువు అచ్చట చెప్పిన అన్ని కథలలో కూడా పరిశుద్ధాత్మ కొరకు ఎక్కువగా అడగవలెనని ఆయన చెప్పాడు.

ప్రియులారా, ఈ పరిశుద్ధాత్మ కుమ్మరింపును మీరు ఇచ్చట ఈ న్యూ ఇంగ్లాండ్‌లో పొందుకొనవలెననుకున్నచో దానికొరకు మీరు అడగవలసియున్నది. దాని కొరకు తట్టవలసియున్నది. దాని కొరకు వెదకవలసియున్నది. ఇంత వరకు మనం పరిశుద్ధాత్మ కొరకు నిజంగా అడగలేదు. మనము ఇంకా ఆ సూత్రంతోనే నిలబడియున్నాము. అయితే స్నేహితులారా, మీరు దానిని గూర్చి ఇంకా అనాలోచితంగా ఉండరాదు “మంచిది, గురుతు వస్తుందని నేను విన్నాను ఈ గొప్ప కుమ్మరింపు వస్తుందని నేను విన్నాను అయితే ఈ సంవత్సరం వస్తుందని నేను అనుకోవటంలేదు లేక అది రాదేమో” లేదండి, నీవు అలా తలంచినచో అది అవిశ్వాసం.

సహోదరి సహోదరులారా, మీరు ఇచ్చటకు వచ్చి రాబోవుచున్న ఈయొక్క కుమ్మరింపు కొరకు ప్రభువుకి వందనాలు చెల్లిస్తూ ఉండండి. అన్ని విషయములకు అదియే సమాధానం. నీ యొక్క మనసును మరియు ప్రాణమును ఒకే విషయము మీద ఎక్కువగా కేంద్రీకరించాలి. అదేమనగా నిత్యజీవం. నీవు నిత్యజీవం మీద మరియు పరిశుద్ధాత్మ కుమ్మరింపు మీద నీ మనసును కేంద్రీకరిస్తూ ఉండగా, ఏ విధమైన పరీక్ష వచ్చినప్పటికీ, పిల్లలు వెళ్లిపోయినప్పటికీ లేక ఇంకెవరైనా వెళ్లిపోయినప్పటికీ అది వారికి సంబంధంచిన విషయంగానీ నీవైతే నిత్యజీవం కొరకు వెంబడించు. నీవు గురుతు కొరకు ఉన్నావు.

ఇప్పుడు నీవు నీ యొక్క జీవితములో కొన్ని అడ్డు బండలతో ఉన్నప్పటికీ అనగా దేవుని వాక్యమునకు మరియు భార్యకు మధ్య లేక దేవునికి వాక్యమునకు మరియు భర్తకు మధ్య, దేవుని వాక్యమునకు మరియు పిల్లలకు మధ్య లేదా

దేవునికి మరియు లోకములో ఉన్న ఏదో ఒక విషయమునకు మధ్య నీవు వ్రేలాడినప్పుడు, స్నేహితుడా, నీవు సమస్యలను కలిగియుంటావు. ఆ యొక్క ఆటంకము నీవు తొలగించుకొనవలసియున్నది. నీవు ప్రభువుకు మరియు లోకమునకు మధ్య జీవించరాదు. ఏ మార్గములో నీవు జీవించవలెనో నీ యొక్క మనసును తయారుచేసుకొనుము. నీ యొక్క భర్త నీకు సమస్య అయినచో, ఆ చేతిని నీ నుండి పెరికివేయుము. పిల్లలు నీకు సమస్య అయినచో లేక స్నేహితుడు నీకు సమస్య అయినచో, ఆ కాలును నీ నుండి పెరికివేయుము. అదియే యేసు చెప్పెను. ఏదైనా నీకు అభ్యంతరంగా ఉన్నచో ఆ కన్నును నీనుండి పెరికివేయుము అని ఆయన చెప్పెను.

***మార్కు: 9:45-46 "... రెండు పాదములు కలిగి నరకములో పడవేయబడుట కంటే కుంటి వాడివై నిత్యజీవములో ప్రవేశించుట మేలు."***

దాని యొక్క సామాన్య భావమేమనగా నీవు దేవుని రాజ్యములో ప్రవేశిస్తావు మరియు గురుతును పొందుకుంటావు అయితే నీయొక్క భర్త పొందుకోలేకపోవచ్చు, నీ యొక్క కుమారుడు పొందుకోలేకపోవచ్చు లేక నీ యొక్క స్నేహితుడు పొందుకోలేకపోవచ్చు అయితే నీవు ఒంటరిగా ఆయొక్క గురుతును మరియు పరిశుద్ధాత్మ కుమ్మరింపును పొందుకొనుట మంచిది. **వారు నీ నుండి బయటకు వెళ్లిపోవాలనుకున్నచో వెళ్లిపోనివ్వండి.**

నీ యొక్క విశ్వాసమును ఏదైనా సమస్యగా చేస్తుంటే అప్పుడు నీవు ఎదగలేవు. నీవు రెండు అభిప్రాయముల మధ్య, పరీక్షల మధ్య కొట్టుమిట్టాడుతున్నప్పుడు నీవు ఈమార్గమున వెళ్లాలో లేక ఆ మార్గమున వెళ్లాలా అర్థము చేసుకొనలేవు. కావున నేను చెప్పుచున్నది వినండి, అదేమనగా నీవు తిన్నదైన మరియు ఇరుకైన మార్గమును ప్రయాణించుటకు నిర్ణయము తీసుకొనవలసియున్నది.

ఇప్పుడు నిర్ణయం తీసుకొనుట అని మాత్రమే కాదు గానీ నేను ఈ మార్గం గుండా వెళ్లాను ఎవరు వచ్చినా ఎవరు రాకపోయినా అని నీ నిర్ణయం ఉండవలసియున్నది. నేను ప్రతీ సారి చెప్పుచున్న రీతిగా "నిత్యజీవమును సంపాదించుకొనుటకు నీకు గల ఉద్ధేశ్యమును ఏ మానవుడు ఆపుచేయలేడు, ఏ పెద్ద వ్యక్తి గానీ లేక ఏ గొప్ప వ్యక్తి గానీ. లేదండీ! నా యొక్క జీవితము మంచిగా లేకపోయినప్పటికీ," యేసు కూడా చెప్పినదేమనగా...

***లూకా: 14:33 "ఆ ప్రకారమే మీలో తనకు కలిగినదంతయు విడిచిపెట్టని వాడు నా శిష్యుడు కానేరడు."***

***లూకా: 9:24 "తన ప్రాణమును రక్షించుకొనగోరువాడు దానిని పోగొట్టుకొనును, నా నిమిత్తము తన ప్రాణమును పోగొట్టుకొనువాడు దానిని రక్షించుకొనును."***

నేను ఒక చిన్న పిల్లవాడిగా ఉన్నప్పటినుండే దానిని చాలా సంవత్సరాలుగా నేను చదువుతూ వచ్చాను. మరియు ప్రభువు యొక్క భావమును నేను గ్రహించాను. నేను ఇలా చెప్పాను, "అవును, ప్రభువా, నీ నిమిత్తము నేను నా ప్రాణము పోగొట్టుకొంటాను మరియు దానిని నేను మరలా కనుగొంటాను అని నాకు తెలుసు, నేను నా ప్రాణమును రక్షొంచుకొనలేను."

మనలో చాలా మందిమి మన ప్రాణములు రక్షించుకొనుటకు చాలా ప్రయాసపడతాము, మనము స్వార్ధమునకు మరియు ఈ ప్రపంచమునకు జీవిస్తున్నాము; భర్తకు మరియు భార్యకు మరియు పిల్లల కొరకు జీవిస్తున్నాము. ఈ లోకంలో ఉన్న అనేకమైన విషయములకు మనము జీవిస్తున్నాము. మీరు మీ జీవితాన్ని రక్షించుకొనవలెనని కోరుకొనుచున్నాను గానీ దానిని మీరు పోగొట్టుకొంటా రు.

***హెబ్రీ॥: 6:09 "అయితే ప్రియులారా,... మీరింత కంటే మంచిదియు, రక్షణకరమైనదియునైన స్థితిలోనేయున్నారని రూఢీగా నమ్ముచున్నాను."***

మీరు ప్రభువుతో పనిచేయనిచో ఈ రాత్రి ఇచ్చట ఉండి ఉండేవారు కాదు. ఆ గతించిన సంవత్సరములన్నింటి గుండా ప్రభువు మీద ఆనుకొని ఉండేవారు కాదు.

ప్రభువు వారికి చెప్పినదేమనగా అడుగుడి, వెదకుడి, తట్టుడి. పరిశుద్ధాత్మ ద్వారా మాత్రమే దానిని నీవు చేయవలసియున్నావు, అది ఎంతో ప్రాముఖ్యమైన విషయము. నూతన జన్మ అనుభమును గూర్చి నీవు ఆయనను అడిగినచో, ఆయన దానిని నీకు ఇస్తాడు. పరిశుద్ధాత్మ కొరకు నీవు ఆయనను అడిగినచో, ఆయన దానిని నీకు ఇస్తాడు.

పిమ్మట సహోదరుడా, మీరు తిరిగి ఇలా చెప్పండి "ప్రభువా మీకు వందనములు" మరియు అది వచ్చినంతవరకు ప్రభువుకు వందనములు చెల్లిస్తూ ఉండండి అదియే అసలు విషయము.

ఆయన పునరుత్థానుడైన తరువాత, ప్రభువు వారికి అదే విషయమును చెప్పియున్నాడు, మనము దానిని కార్యాచరణలో

చూస్తున్నాము.

***లూకా: 24:49 "... మీరు పై నుండి శక్తి పొందువరకు పట్టణములో నిలచియుండుడని వారితో చెప్పెను."***

అడుగుడి, వెదకుడి, తట్టుడి అనేది వెంటనే క్రియా రూపంలోనికి వెళ్లినది. వారు అచ్చటకి వెళ్లారు, వారు అడిగారు, వారు వెదికారు, వారు తట్టారు, వారు స్తుతించారు, వారు ఆరాధించారు మరియు పాటలు పాడారు. ఒక దినము గడిచినది అయినను ఏమియు జరగలేదు. రెండ దినము గడిచినది అయినన ఏమియు జరగలేదు. మూడవ దినము గడిచినది అయినను ఏమియ జరగలేదు. ఏమైననూ జరుగుచూ ఉన్నట్లుగా కూడా అచ్చట కనిపించలేదు దానిని గూర్చి దేవుని ప్రవక్త చెప్పిన రీతిగా అచ్చట జరిగి ఉండవచ్చు, " ఒక వ్యక్తి వారి మధ్యలో లేచి ఇంకా ఏదో వస్తుందని ఎదురుచూడవద్దు ఎందుకనగా దానిని మనము విశ్వాసము ద్వారా ఇదివరకే పొందుకొనియున్నాము అని చెప్పాడు?"అయితే పేతరు చెప్పియున్నాడు, లేదు, నువ్వు కూర్చో ఎందుకనగా ఇంకా దానిని మనము పొందుకొనలేదు!

అట్టిది ఒక సారి Durham లో జరుగుట మీకు గుర్తున్నదా? ఒక వ్యక్తి లేచి అచ్చట ఇలా చెప్పెను "పరిశుద్ధాత్మ ఈ ఉదయకాల సమయములో పడియున్నది!" అయితే సహో॥ జార్జి గారు చెప్పారు, " అది కాదు నీవు కూర్చో!" (కొంతమంది ప్రజలు అట్టి మనస్తత్వముతో ఉన్నారు). సహో॥ జార్జిగారు అప్పుడు అడిగినదేమనగా, అది వచ్చియున్నది నీకెలా తెలియును? ఆయన చెప్పెను, "ఆ కాంతులు వెళ్లిపోయిమరలా వెనుకకు వచ్చినవి! కావున పరిశుద్ధాత్మ ఈ ఉదయకాల సమయములో మన మధ్య పడినది, అది యోహోవా ఈలాగు సెలవిచ్చుచున్నాడు!" అయితే సహో॥ జార్జిగారు అప్పుడు వేదిక వద్దకు వచ్చి ఇలా చెప్పారు, ఇప్పుడు మనము యెహోవా ఈలాగు సెలవిచ్చుచున్నాడు అనే దానిని వినబోవుచున్నాము, ఎందుకనగా సహో॥ బ్రూస్‌గారు ఇప్పుడు రాబోవుచున్నారు! పరిశుద్ధాత్మ పడలేదు! అయితే అది ఇప్పుడు ఒక అపవిత్రాత్మ. అపవిత్రాత్మ అలాగే కదులుతూ ఉంటుంది. అయితే మీరు చూచారా, ఆ దీన సహోదరుడు ఎంతో యదార్థమైనవాడు కావున ఆ సాయంకాలమున అతడు దానిని గూర్చి మారుమనస్సు పొందాడు దానిని మేము మెచ్చుకున్నాము.

వారు మేడగదిలో ఏదో ఒక వాస్తవం కొరకు ఉన్నారు. వారచ్చటకు వెళ్లి అడుగుట వెదకుట మరియు తట్టుట అనే దానిని వారికి అన్వయించుకున్నారు. వారు అచ్చటకు వెళ్లి కేవలము గోడ పుష్పములు వలె కూర్చొనలేదు. దేవుని వాక్యమును వినుచున్న ప్రతి ఒక్కరికీ నేను దానిని చెప్పుచున్నాను. దేవుని వాగ్దానమును మీరు విననప్పుడు, మీరు ఇంకా మీ మానసిక భావనలోనే ఉండరాదు, అనగా అవును, ఈ దినాలలోఏదో ఒక దినాన పరిశుద్ధాత్మ కుమ్మరింపు వస్తుందిలే అని. సహోదరుడా నీవు అలా ఉండరాదు గానీ కార్యాచరణలోకి వెళ్లాలి. దీనినే నేను మీకు తీసుకువచ్చుటకు ప్రయత్నించుచున్నాము. నీవు వివిధ రకాలైన స్థలాలలో కార్యాచరణలోనికి వెళ్లవలసియున్నావు.

వారు అచ్చట ఐదు రోజులు, ఆరు రోజులు, ఏడు రోజులు, ఎనిమిది రోజులు, తొమ్మిది రోజులు వరకు వేచియున్నారు. ఓ ప్రభువా! మేము ఇచ్చట చాలా కాలం నుండి ఎదరుచూస్తున్నాము. అవును. తొమ్మిది దినాల కంటే ఎక్కువ అయినప్పటికీ అది వస్తుంది. అది వస్తుంది ఎందుకనగా ప్రభువు ఆ వాగ్దానమును చేసియున్నాడు; వాగ్దానము చేసినది మనిషి కాదు వారు అలా ఉంటుండగా పరలోకము నుండి ఒక ధ్వనిని విన్నారు. ఓమై! అది సమస్త భవనమును కదిలించి వేసినది. ప్రతి ఒక్కరూ ఆశ్చర్యముతో పట్టబడ్డారు. ఆ శబ్ధము పరలోకమునుండి బలమైన గాలి వంటి ధ్వనితో వచ్చినది మరియు అది చెవులను చెవిటి తనముగా చేయగల ధ్వని! ఈ గాలి వచ్చినపుడు బహుశా ఆ గది మూయబడి ఉంటుంది మరియు అది సుడిగాలి వలె వేగముగా, వేగముగా, అతి వేగముగా వచ్చినపుడు సంఘమంతా భయపడ్డారు! వారు దీనిని గూర్చైతే అడిగారో అది వచ్చినపుడు భయపడ్డారు. నేను నిశ్చయముగా చెప్పుచున్నదేమనగా, ఆ సమయములో చచ్చేటంత భయము కూడా అలుముకుంటుంది. అయితే అది ఎంత భయకంపితముగా ఉన్నప్పటికీ అది మనకు అవసరం. ఒక వేళ నేను చనిపోవలసి వస్తే, నేను చనిపోతాను! అవును, గానీ నాకు అది కావాలి. కావున పరిశుద్ధాత్మ దాని యొక్క సర్వ సంపూర్ణతలో వచ్చినంత వరకు వారు అచ్చటికి వెళ్లి అడిగారు, వెదికారు మరియు తట్టారు.

# నూతన ఇంగ్లాడ్‌లో ఉజ్జీవము - USA

ప్రియులారా, అదే విషయము మరలా జరగబోవుచున్నది. మనము మన హృదయమంతటితో నమ్ముచున్నదేమనగా ఈ యొక్క ఉజ్జీవము అనేది మరియు పరిశుద్ధాత్మ కుమ్మరింపు అనేది ఎచ్చటో ఒక చోట ఈ యొక్క న్యూ ఇంగ్లాడ్‌లో రాబోవుచున్నది. బహుశా ఈ యొక్క భవనములో కావచ్చు. నేను మీ హృదయాలను ప్రోత్సహించవలెనని కోరుకొనుచున్నాను.

ఈ యొక్క న్యూ ఇంగ్లాడ్‌లో దానిని పొందుకొనుటకు ఈ యొక్క సంఘము తప్ప మరి ఏ గుంపు కూడా అట్టి రీతిగా మలచబడలేదు. ఇందు చేతనే నేను నమ్ముచున్నదేమనగా అది ఈ యొక్క కనెక్టికట్‌లో గల కృపా నిబంధన సంఘము (GCC) దేవుని ప్రజల మధ్యకు రాబోవుచున్నదని! ఎందుచేతననగా దాని కొరకు మనము ఎదురు చూస్తున్నాము. మనము తట్టుచూ ఉన్నాము, మనము వెదకుచూ ఉన్నాము, మనము అర్ధించుచూ ఉన్నాము. కొన్నిసార్లు మీరు నిస్సందేహముగా అలసిపోతారు అయితే పరిశుద్ధాత్మ కుమ్మరింపు కొరకు మీ యొక్క హృదయములను నేను ప్రోత్సహిస్తూ అడుగుచూ, వెదకుచూ, తట్టుచూ ఉండవలెనిని నేను చెప్పుచూ ఉన్నాను.

ఈ వర్తమానాలు మీకు సహజాతీతముగా వస్తున్నవి. ఈ వర్తమానములు వివిధ రకాలైనటువంటి ఇతర స్థలములలో కూడా ఉపయోగమని నేను తలస్తున్నాను. ఎంతమందైతే ఈ దర్శనమును గూర్చి వినుచున్నారో మరియు ఈ యొక్క వాగ్దానమును గూర్చి వినుచున్నారో వారందరికీ ఇవి క్షేమాభివృద్ధి కలుగజేయును. ఇవి ఎచ్చట నుండి వస్తున్నవో వారెరుగరు. ఇవి ఎలా వస్తున్నాయో వారెరుగరు. ఎలా సిద్ధపడవలెనో వారికి తెలియదు. పరిశుద్ధాత్మ ను స్వీకరించుటకు వారి హృదయములు ఎటువంటి స్థితిలో ఉండవలెనో వారికి తెలియదు. ఇప్పుడు ఇవన్నియూ మనకు ఇచ్చట పాఠములుగా ఉన్నవి. నేను మాట్లాడుచుండగా ప్రభువు నన్ను ఆ మార్గములోనికి నడిపించాడు మరియు ఇతరులు కూడా అలాగు పొందగలరు. ప్రభువు నాకు ఇంకా బయటకు వెళ్లి సువార్త చేయమని గ్రీన్ లైట్ ఇవ్వలేదు. మరియు అనేకమంది నన్ను అడుగుచున్నదేమనగా, "సహో॥ బ్రూస్ గారు మీరు మా సంఘాలకు రానిచో కనీసం పాస్టర్ మఫీ గారిని గానీ, పాస్టర్ రెన్నర్ గారిని గానీ లేక మీ వద్ద నున్న కరేబియన్ దీవుల నుండి ఒక వ్యక్తిని గానీ పంపించండి". అయితే నేను చెప్పాను, "మేము క్రీస్తుకు ఖైదీలుగానున్నాము, ఆయన వెళ్లమని మాకు చెప్పేంతవరకు మేము బయటకు వెళ్లలేము". నా సహోదరుడా, మేము ఒకదానికొరకు ఎదురుచూస్తూ ఉన్నాము.

***లూకా 24:49 "...మీరు పై నుండి శక్తి పొందువరకు పట్టణములో నిలిచియుండుడని వారితో చెప్పెను".***

***అపొ॥ కా॥ 1:8, "... పరిశుద్ధాత్మ మీ మీదకి వచ్చినపుడు మీరు శక్తినొందెదరు గనుక... నాకు సాక్షులైయుందురని వారితో చెప్పెను".***

మనము ఒకదానికొరకు ఎదురుచూస్తున్నాము. ఓ, మై, ప్రభువా! మీ యొక్క శక్తిని త్వరగా పంపించండి ప్రభువా! కావున ప్రభువు ఆ యొక్క ఉపమానములో చెప్పిన నిజమైన భావమేమనగా (లూకా 11:5-13) పరిశుద్ధాత్మ యొక్క కుమ్మరింపుతో సంబంధం కలిగి ఉన్నది. అందుకే ఆయన, అడుగుడి, వెదకుడి మరియు తట్టుడి అనే ఈ పదాలను ఉపయోగించాడు. ఆయన వారికి చెప్పుచున్నదేమనగా, పరిశుద్ధాత్మ కుమ్మరింపు కొరకు అడుగుడి, వెదకుడి, తట్టుడి అని.

***"నీ రాజ్యం వచ్చుగాక, భూమియందు నీ చిత్తం నెరవేరుగాక"... (మత్తయి 6:10)***

ఇప్పుడు ఇది నేరుగా పరిశుద్ధాత్మ కుమ్మరింపుతో సంబంధం కలిగియున్నది. అనేకమంది ప్రజలు ఎత్తబాటు కొరకు ఎదురుచూస్తున్నారు. మూడవ లాగుడు పరిచర్యను చూడవలెనని వారు ఎదురుచూస్తున్నారు; సూచనల కొరకు వారు ఎదురుచూస్తున్నారు, అద్భుతముల కొరకు వారు ఎదురుచూస్తున్నారు. అయితే నేను గట్టిగా చెప్పుచున్నదేమనగా యేసుక్రీస్తు యొక్క వధువుకు జరగబోవు అనేక విషయములన్నియూ పరిశుద్ధాత్మ కుమ్మరింపులో తాళం వేయబడియున్నవి. స్నేహితుడా, కుమ్మరింపు రానిచో వధువు కొరకు ఉజ్జీవము లేదు. మాట పలుకుట ద్వారా పలుకబడిన మాట యొక్క పరిచర్యను కలిగి ఉండలేవు. సమాధిలో నుండి మృతులను లేపే శక్తిని కలిగి వుండలేవు. పిమ్మట ఎత్తబాటులో వెళ్లుటకు ఈ శరీర మార్పునకు కావలసిన శక్తి నీకు ఉండదు. అది ఎంత ప్రాముఖ్యమైనదో మీరు గ్రహించారా? ఇవన్నియూ జరుగుటకు మనకు శక్తి అవసరమైయున్నది.

# కుమ్మరింపు కొరకు నిరాశ లేక నిస్పృహ

ప్రజలతో వచ్చిన సమస్య ఏమిటి? ఎత్తబాటులోనికి వెళ్లుటకు ప్రజలు ఎలా ఆశిస్తున్నారు? సంఘకాలముల వివరణ గ్రంథములో 376-380 పేజీలలో సహో॥ బ్రాన్‌హాం గారు చెప్పినదేమనగా ఈ యొక్క విషయమును కదిలించుటకు పెంతెకోస్తు దినము లాంటి మరియొక చలన శక్తి (Dinamic Power) రావలసిన అవసరమున్నది.

మలాకీ 4 కు సంబంధించిన సర్వ ప్రపంచవ్యాప్తముగానున్న అనుచరులు చచ్చినవారివలే ఉన్నారు. మనకు ఇప్పుడు శక్తి అవసరం. ఈ విషయములు మనము ఎలా చేయబోవుచున్నాము? మనకు శక్తి కావాలి. సమస్తమును గురుతులో తాళం

వేయబడియున్నవి.

పరిశుద్ధాత్మను గూర్చి యేసు ఇచ్చట స్థానములో ఉంచిన విషయము మరియు గట్టిగా చెప్పుచున్న విషయము మీరు గమనించారా? ఆయన చెప్పినదేమనగా, దానికొరకు అడుగుడి, వెదకుడి, తట్టుడి అని. ఆయన అచ్చట ఒక వ్యక్తి యొక్క పదే పదే తొందరపెట్టి అడుగుట గూర్చి ఉపమానము చెప్పియున్నాడు. మీరు ఆ యొక్క ఉపమానము చదివినచో ఆ యొక్క స్నేహితుడు అతనితో ఉన్న స్నేహం మూలముగా ఆ యొక్క రొట్టెలను నిద్రిస్తూ ఉన్నప్పుడు పొందుకొన్నట్లుగా యేసు చెప్పలేదు. యేసు చెప్పెను, "ఆ యొక్క మనుష్యుడు అతని యొక్క స్నేహితుడైనప్పటికీ, అతడు లేచి రొట్టెలు ఇవ్వలేదు గానీ ఆ స్నేహితుడు అతనిని మాటిమాటికి తొందర పెట్టడం మూలంగానే రొట్టెలు ఇచ్చాడు". అదియే అతనిలో ఉన్న నిరాశ లేక నిస్పృహ మరియు వీడని పట్టుదల. కావున స్నేహం ఆయనకు రొట్టెలను ఇవ్వలేదండి. ఆ స్నేహితుడు అచ్చట నిలువబడి రొట్టెలు ఇచ్చువరకు అతనిని విడిచిపెట్టలేదు. ఆ సమయములో అవతలి స్నేహితుడు నిద్రమైకములో ఉన్నాడు. అయితే ఈ స్నేహితుడు నాకు రొట్టెలు కావాలి అని అడుగుతూనే వచ్చాడు. అప్పుడు నిద్ర చేస్తున్న ఆ స్నేహితుడు తనలోతాను ఇలా అనుకున్నాడు, " నా దుప్పటి తీసుకొని, అచ్చటికి వెళ్లి, అతనికి రొట్టెలు ఇచ్చి తెల్లవారే ఒంటిగంట నుండి రెండుగంటల వరకు ఈ మూర్ఖుడు చేసే గొడవ నుండి తప్పించుకుంటాను!" అదియే వీడని పట్టుదల. మీరు చూచారా?

కావున దానిని బయటకు చెప్పవలెనని యేసు ప్రయత్నించుచున్నాడు అనగా యేసు నా యొక్క స్నేహితుడు గదా, మరియు నేను యేసు యొక్క స్నేహితుడను గదా నేను యేసుతో కూర్చున్నాను గదా మరియు గురుతు కొరకు ఎదురుచూస్తున్నాను గదా మరియు దానిని నేను పొందుకొంటాను గదా అని కాదండి. అయితే అది మాటిమాటికి తొందరపెట్టి అడగటం మూలంగానే నీవు పొందుకుంటావు. అది నిరాశ లేక నిస్పృహతోనే సాధ్యం. ప్రభువును నీవు సమస్యలో పెట్టడం ద్వారానే పొందుకుంటావు.

ప్రభువును నీవు అంతరాయంలో పెట్టాలని ప్రభువు నీ నుండి కోరుచున్నాడు. నీవు అనారోగ్యముగా ఉన్నచో ప్రభువును నీవు సమస్యలో పెట్టాలని ఆయన కోరుచున్నాడు. ఉదయాన, మధ్యాహ్నాన మరియు రాత్రి కాలమున, ప్రభువా నేను ప్రార్థించాను మరియు స్వస్థత కొరకు ఎదురుచూస్తున్నాను అని చెప్పు. ప్రభువా నీవు నన్ను స్వస్థపరచవలెనని నీ నుండి నేను ఆశిస్తున్నాను.

తొందరపెట్టి అడగటాన్ని గూర్చి మరియొక ఉదాహరణ ఒక స్త్రీ తన కుమార్తె దయ్యము చేత బాధించబడినపుడు ప్రభువు వద్దకు రావటం అనేది గ్రీసు దేశమునకు సంబంధించిన సురోఫినిక స్త్రీ. ఆమె దీవెన పొందుకొనుటకు కూడా అర్హురాలు కాదు. సహోదరుడా, నేను నీకు చెప్పుచున్నదేమనగా అది ఒక వీడని పట్టుదల. ఆమె అచ్చటకు వచ్చి ఇలా చెప్పెను, "ప్రభువా, నా కుమార్తె దయ్యము పట్టినదై బహుగా బాధపడుచున్నది కావున దయచేసి ఆమెను బాగుచేయండి". ప్రభువు చెప్పెను, "పిల్లల రొట్టె ముక్కలు తీసుకొని కుక్కలకు అనగా నీలాంటి గ్రీసు దేశం నుండి వచ్చిన అన్య కుక్కలకు వేయుట తగదు".

నేడు ఒక వ్యక్తి ఏమిచేశాడు? సహోదరుడా, నీ యొక్క వైఖరి ఎంత ప్రాముఖ్యమైనదో చూశావా? ప్రభువు మన యొక్క వైఖరిని దినములో ప్రతి ఘడియ పరీక్షిస్తూ ఉంటాడు. ఆ యొక్క స్త్రీ మరలా ఎంత దీనముగా అతనిని సంబోధించింది, "అవును ప్రభువా..." ఓ, మై, మై, మై! ఆమె ఎంతో నిరాశతో ఉన్నది, ఆమె తక్కువ చేసే మాటలకు ఆమె చెవి పెట్టలేదు. ప్రియులారా, ఆమె తన యొక్క కుమార్తె నోటి నుండి కక్కుచున్న నురుగును, తన ముఖమును బాదుకోవటాన్ని, అగ్నిలో దూకడాన్ని, గోడకి గుద్దుకోవడాన్ని చూచినది, ఆమె కుమార్తెను విడిపించుటకు ఆమె మిగతా విషయములను పట్టించుకోలేదు. మరియు ఆమె అవమానమును కూడా ధరించినది. ఆమె చెప్పినది, "నిజమే ప్రభువా".

సహోదరులారా చూడండి, వాక్యము నీకు వ్యతిరేకముగా చెప్పబడినప్పుడు మరియు వాక్యము నిన్ను నరుకుచున్నప్పుడు నీవు అదే రకమైన వైఖరిని ప్రదర్శించవలసియున్నావు. అవును ప్రభువా అది నిజమే. దానిని చేయవద్దని నీ పరిశుద్ధ గ్రంథము సెలవిస్తున్నది. నన్ను ఈ యొక్క పాపము నుండి విడిపించండి. ఈ యొక్క బలహీనత నుండి నన్ను విడిపించండి అని చెప్పండి, గానీ వాక్యముతోను, దేవుని సేవకుని తోను తగువుపడవద్దు. ఆమె చెప్పెను...

మార్కు 7:28 "అందుకామె నిజమే ప్రభువా, అయితే కుక్క పిల్లలు కూడా బల్ల క్రింద ఉండి, పిల్లలు పడవేయు రొట్టెముక్కలు తినునుగదా అని ఆయనతో చెప్పెను".

యేసు ప్రక్కకు తిరిగియున్నాడు. అదియే వీడని పట్టుదల అదియే తొందరపెట్టుట, ప్రియులారా, ఆమె దేనికీ

హక్కు కలిగిలేదు. దాని గూర్చి ఒకసారి ఆలోచించండి, దేనికీ హక్కులేని ఒక వ్యక్తి మరియు ఓ కుక్కా నీవు వెళ్లిపో అని అవమానించబడిన వ్యక్తి.. నిజమే ప్రభువా నీవు చెప్పుచున్నది సత్యమే అయినప్పటికీ బల్ల మీద నుండి పడు రొట్టె ముక్కలను కుక్క పిల్లలు కూడా తింటాయి కదా. అనగా నేను ఆ యొక్క పడిపోయిన ముక్కయే తిని సంతృప్తి చెందెదను. అది ప్రభువును ఆకర్షించినది, అది ప్రభువును ముట్టినది. ఆమె విశ్వాసము ప్రభువును ముట్టినది. ఆ పరిస్థితిలో ప్రభువును ఆమె యొక్క ప్రాణము ముట్టినది. ప్రభువు చెప్పియున్నాడు "ఈ మాట చెప్పినందున వెళ్లుము" (దానిని చూచారా? నీ యొక్క ప్రదర్శన) నీవు ఈ మాట చెప్పినందున వెళ్లుము అని ఆయన చెప్పెను. దయ్యము నీ కుమార్తెను వదిలిపోయినదని ఆమెతో చెప్పెను. పలుకబడిన మాట బయటకు వెళ్లినది. పరిశుద్ధ గ్రంథము చెప్పుచున్నదేమనగా ఆమె ఇంటికి వెళ్లినప్పటికీ, తన కుమార్తె మంచము మీద పడుకొని ఉండుటయే దయ్యము వదలిపోయి ఉండుటయు చూచెను.

ఓ చూచారా, ఆ కుమార్తె బాధించబడిన స్థితిని ఊహించుకొనండి! తన తలను బాదుకొనుట, రాత్రి పగలు కేకలు వేయుట, ఆ తల్లి, తన కుమార్తెను మంచము మీద పరుండబెట్టి నిశ్శబ్దముగా ఉంచుటకు ప్రయత్నము చేసినది. దేవుని యొక్క కృప అన్యులకు వచ్చినపుడు ఆ అన్య స్త్రీ కూడా రక్షించబడియున్నదని నేను నమ్ముచున్నాను. ఆమె ప్రభువును జ్ఞాపకము చేసుకొని పిమ్మట ఆయన తనకేమి చేశాడో తలంచుకొని దేవుని కృపను కౌగిలించుకొని క్రైస్తవ సంఘములో ఒక సహోదరిగా మారినదని నేను నమ్ముచున్నాను. ఎందుకనగా ఆమె వైఖరి సరైనదిగా ఉన్నది గనుక ఆ యొక్క నిబంధన ఇంకా ప్రభావితములో లేదు మరియు పరిశుద్ధాత్మ యొక్క కుమ్మరింపు ఇంకా రాలేదు కదా అని నీవు నేడు తలంచవచ్చు మరియు నేను ఈ యొక్క రోగము క్రిందనే అలా బాధపడుచూ ఉండవలసియున్నది అని నీవు తలంచవచ్చు. అయితే అది అలా కాదు సహోదరుడా! నిబంధనలేనప్పటికీ ఆమె స్వస్థత పొందుకున్నది. ఆమె నిబంధనలో కూడా లేదు, ఆమె ఒక అన్య కుక్క అయితే ఆమె యొక్క విశ్వాస మూలముగా, వైఖరి మూలముగా మరియు గౌరవం మూలముగా ఆ బిడ్డ స్వస్థపరచబడినది! అవునండి, పరిశుద్ధాత్మ కుమ్మరింపు వచ్చినపుడు, మనము అద్భుతములు, సూచనలు మరియు ఆశ్చర్య కార్యములు మరియు సమస్తమును కలిగియుంటాము. అయితే దానికి ముందుగా ఇప్పుడే పిల్లల యొక్క రొట్టెని (స్వస్థతని) కూడా తినవచ్చు. ప్రార్థించు వారంతా పిల్లల యొక్క రొట్టెను తినగలరు.

పిల్లల యొక్క రొట్టె అనగా ఏమిటో మీకు తెలియునా? స్వస్థతయే పిల్లల యొక్క రొట్టె. ఆయన చెప్పెను పిల్లల యొక్క రొట్టెను తీసుకొని కుక్క పిల్లలకు వేయుట యుక్తం కాదనెను. ఈ రొట్టె ఇచ్చుటనున్న పిల్లలకు మాత్రమే అని అర్థం.

ఓ, మీరు కొన్నిసార్లు ఆ కథలు చదివి మిగతా సువార్తలోను చూడండి. అవి అచ్చట చిన్న చిన్న బేధములతో ఉంటాయి. అచ్చట వ్రాయబడిన ఆ పదాలు మీ హృదయములను దీవిస్తుంటాయి మరియు ఈ యొక్క విషయములన్నీ కలసికట్టుగా గొలుసుకట్టి చూడండి. బైబిల్ మీద మనము పాండిత్యం సంపాదిద్దాం. ఓ యౌవ్వనస్తులారా EODH పుస్తకముల మీద పాండిత్యం సంపాదించండి. కాల వర్తమానం మీద పాండిత్యం సంపాదించండి (బాగా నేర్చుకొనండి అని అర్థం). ఈ దినాలలో ఏదోఒక దినాన మీరు వీటిని ప్రసంగించుటకు పిలువబడతారు.

ప్రభువు అచ్చట చెప్పుచున్నదేమనగా రొట్టెను గూర్చి తొందరపెట్టే దానిని గూర్చి. పరిశుద్ధాత్మ కొరకు ప్రజల హృదయాలు ఎంతో తొందరతో ఉండవలెనని ఆయన ఉజ్జీవపు మాటలు చెప్పాడు. తొందర (Anxious) అనే మాటను నేను ఇష్టపడతాను. ఒకసారి మార్త వంటను గూర్చి మరియు బట్టలు ఉతుకుట గూర్చి చింత కలిగి ఉన్నప్పుడు ఆయన చెప్పెను,

***లూకా 10:41-42 "మార్తా, మార్తా, నీవనేకమైన పనులను గూర్చి విచారము కలిగి తొందరపడుచున్నావు గానీ అవసరమైనది ఒక్కటే... మరియ ఉత్తమమైన దానిని ఏర్పరచుకొనెను".***

ఇంకోమాటలో చెప్పాలంటే సరియైన విషయంను గూర్చి మరియ తొందరపడియున్నది దేవుని వాక్యము వినుట గూర్చి ఆమె తొందరపడియున్నది. గొప్ప పరిశుద్ధాత్మ కుమ్మరింపు కొరకు ఆమె సిద్ధపడుచున్నది.

స్నేహితులారా, ఈ సందేశములో నేను చెప్పదలచుకున్నదేమనగా మనము నిద్రలోనికి వెళ్లకన్నా మన మనసులను ప్రశాంతపరచుకొని, మన జీవితాలను ప్రశాంతపరచుకొని మనకు చేయబడిన వాగ్దానమును గూర్చి ఆరాధనలో ధ్యానిస్తుండాలి. ఆయనను మనము ఎల్లప్పుడూ గుర్తుచేసుకుంటూ ఉండాలి. దానికొరకు మనము తొందరపడుతూ ఉండాలి. ఆ యొక్క దేవుని వాగ్దానము కొరకు మనము తొందరపడవలెను. ఈ లోకములో దేనికన్ననూ ఎక్కువగా దానికొరకే. ఆ వాగ్దానము కొరకే మన పిల్లలు తొందరపాటు కలిగియుండవలెనని వారికి మనము బోధించాలి. ఎందుకనగా అన్ని విషయములు ఆ వాగ్దానములోనే ముడివేయబడియున్నవి.

మీరు దానికొరకు తొందరపాటు కలిగి ఉండవలెను. గురుతు వస్తూ ఉన్నది అని కేవలం మీరు చెప్పటము కాదు. అవును ఈ దినాలలో ఏదో ఒక దినాన గురుతు వస్తుందని చెప్పడం కాదు. స్నేహితులారా, యేసు అలా చెప్పలేదు. యేసు చెప్పినదేమనగా దానికొరకు మీరు అడుగవలెను, వెదకవలెను, తట్టవలెను.

ఆ యొక్క దేవుని వాగ్దానమును నీవు వినిన సమయము నుండి నీ యొక్క సమస్త మనసు మరియు ప్రాణము ఆ వాగ్దానము మీదే ఉండవలసియున్నది. మరియు దానిని నీవు మర్చిపోరాదు నీ దర్శనాన్ని నీవు కోల్పోయే స్థితికి నీవు రాకూడదు. ఆ యొక్క వాగ్దానము రంగము మీదికి వచ్చుచున్నదనే నీ కోరికను మరియు ఉత్సుకతను కోల్పోరాదు. ఎన్నడైనను ఒక సంఘము అట్టి స్థితిలోనికి జారినచో, లవొదికయ అనే నులివెచ్చని ఆత్మలోనికి జారిపోతారు.

ఆ వాగ్దానమును గూర్చి మేము నులివెచ్చగా ఉండాలనుకొనుట లేదు. నేడు మీరు అగ్నివలె మండుచుండాలి. ప్రతి దినము దానికొరకు మీరు ఎదురుచూడాలి. దాని కొరకు నీవు తొందరపడాలి. "ప్రభువా, అది నెరవేరవలెనని నేను కోరుచున్నాను, ప్రభువా, ఇది చాలా ఆలస్యము కాబోతుందని నేను కనుగొన్నప్పటికీ, ఓ ప్రభువా, ఆ దినము కొరకు మరియు ఆ ఘడియ కొరకు తొందరపెట్టుచున్నాను. ప్రభువా, ఆరాధనకు వచ్చు ప్రతీసారి, నేను దానిని ఆశిస్తున్నాను. ఆ వాగ్దానమును మీరు పంపవలెనని నేను మిమ్మును కోరుకొనుచున్నాను. ప్రభువా, ఆ యొక్క రుగ్మతలను నేను చూచినప్పుడు, ఆ యొక్క దు:ఖమును నేను చూచినప్పుడు భూమి మీద జరుగుచున్న సంభవాలను నేను వినినప్పుడు నీ వాగ్దానమును పంపమని నేను అడుగుచున్నాను. ప్రభువా నాకు ఆ వాగ్దానము కావాలి ప్రభువా దానిని పంపించండి.

ప్రతీ ఒక్క హృదయము అదే రీతిగా క్రమపర్చబడాలి. అదియే యేసు ఇచ్చట తీసుకువస్తున్నాడు. వాగ్దానమును గూర్చి నీవు ప్రార్థించుట మాత్రమే కాదు గానీ దానికొరకు తొందరపాటు కూడా కలిగి ఉండాలి. ఆ వాగ్దానము కొరకు నీవు తొందరపడుచుండగా నీ యొక్క హృదయం మరియు నీ యొక్క ఆత్మ మంట కలిగి ఉండాలి. లవొదికయ యొక్క స్థితికి భిన్నముగా నీవు అగ్ని వలె కాంతివంతముగా ఉండాలి. ఆ యొక్క దేవుని వాగ్దానము కొరకు నీవు అగ్ని వలె మండుచున్నప్పుడు నీ మార్గమధ్యంలో వచ్చే ఆటంకములు ద్వితీయమైనవి. వాటిలో కొన్ని నిన్ను బాధిస్తాయి గానీ వాటిని నీవు సుళువుగా జయించగలవు. ఎందుకనగా దేవుని వాగ్దానం కావాలి గనుక.

ఈ యొక్క అడుగుట మరియు వెదకుట మరియు తట్టుట అనేది పరిశుద్ధాత్మ కుమ్మరింపుతో సంబంధం కలిగి ఉన్నది. స్నేహితులారా మీరు ఈ యొక్క దర్శనమును పొందుకొన్న పిమ్మట మరియు ఈ వాగ్దానము యొక్క విలువను గ్రహించిన పిమ్మట మీరు నిజముగా అడుగుతూ, వెదకుతూ, తట్టుచూ ఉన్నచో అప్పుడు మీరు మీ యొక్క జీవితాన్ని క్రమములో పెట్టినవారు అవుతారు. ఈ వాగ్దానమును గూర్చి మొట్టమొదటి సారిగా విదేశాలలో ఉండి వినుచున్నవారికి నేను చెప్పుచున్నదేమనగా దీనిని గూర్చి మేము ఇచ్చటున్న ప్రజలకు అనేక సంవత్సరాలుగా సూచనలిస్తున్నాము మరియు దేవుని యొక్క ఆ వాగ్దానమును గూర్చి మీరు వినినపుడు, మీరు మీ యొక్క జీవితాన్ని క్రమములో పెట్టుకొనుటకు ప్రయత్నించవలసియున్నది.

నేడు ఇచ్చటనున్న కొన్ని కుటుంబాలు అమెరికాలో గల ఇతర రాష్ట్రముల నుండి ఇచ్చటకు కదిలి వలస వచ్చినవి ఎందుకనగా దేవుని వాగ్దానమును పొందుకొనుటకు మరియు వారి జీవితాలను క్రమములో పెట్టుకొనుటకు వారు యౌవ్వనస్తులుగా ఉన్నప్పుడే ఇచ్చటకు వచ్చారు. అయితే ఇప్పుడు వారు వృద్ధులయ్యారు. అమెరికా సంయుక్త రాష్ట్రములలలో గల అనేక రాష్ట్రముల నుండి అనగా Florida, Pennsylvania మొదలగు వాటిని విడిచి ఇచ్చటకు వచ్చారు. **దేవుని వాక్యము ఎచ్చటనుందో అచ్చటకు మీరు కదిలిపోండి అయితే దేవుని వాక్యము నుండి మాత్రం మీరు దూరముగా కదలిపోవద్దు.**

ప్రభువును నీవు వెదకుచున్నానని చెప్పుకొనుచూ మరియు నీవు దేవుని వాక్యము నుండి ఎలా దూరముగా పోగలవు? వేరే దేశమునకు నీవు వెళ్లిపోయి అచ్చట ఒక సంవత్సరముండి పిమ్మట మరలా ఎలా తిరిగిరాగలవు? నీవు వాక్యములేని ఒక దేశానికి వెళ్లిపోయి అచ్చట ఎలా దేవునిని సేవించగలవు? అలా చేయజాలవు! NO, నీవు దేవుని వాక్యము చుట్టే ఉండాలి; నీవు సిద్ధపడాలి. ఇచ్చటనున్న ఈ ప్రజలు, ఒక సాధారణ, ప్రత్యేకమైన గమ్యము నిమిత్తము ఈ దేశములో గల అనేక భాగాల నుండి ఇచ్చటకి వలస వచ్చేశారు. ఎందుకనగా ఆ యొక్క గురుతును పొందుకొనుటకు.

# గురుతు కొరకు గృహమును మరియు సంఘమును క్రమములో పెట్టుకొనుము

కావున మీరు మీ జీవితమును క్రమములో పెట్టుకోవాలి. ఇంటికి పెద్దవానిగా నీ యొక్క జీవితమును క్రమములో పెట్టుకొని పిదప నీ గృహమంతటినీ క్రమములో పెట్టుము. నీ యొక్క జీవితమును నీవు క్రమములో పెట్టనిచో, అనగా మీ ఇంట్లో టి.వి. ని దుప్పటితో కప్పివేసి, మధ్యరాత్రిలో లేచి చూచినచో నీవొక చచ్చినంత వేషధారివి. నీ జీవితము క్రమములో పెట్టబడలేదు. నీ యొక్క జీవితము క్రమములో పెట్టబడనిచో నీ కుటుంబములో ఉన్న మిగతా వారి జీవితాలు కూడా క్రమములో పెట్టబడవు-- నీ గృహము క్రమములో ఉండజాలదు.

స్నేహితులారా, అటువంటి వేషధారులున్నారు. వారి పిల్లలు ఏమి చెయ్యాలి ఏమి చెయ్యకూడదు అని ఆజ్ఞాపిస్తారు గానీ టి. వి. లో వారే ఆటలను చూస్తారు. ఈ వర్తమానమును వెంబడించుచున్న ఒక తల్లిని గానీ లేక తండ్రిని గానీ నీవు కలిగియున్నచో టి. వి. లో వారు ఆటలను చూస్తున్నచో అప్పుడు నీవు వేషధారులైన తల్లిదండ్రులను కలిగియున్నావు. అయితే నీవు వారి అడుగుజాడలను వెంబడించకు. ఎందుకనగా వారితో కలిసి నీ జీవితమును నరకములో ముగిస్తావు. అదియే దీని యొక్క సత్యము! ఒక మనిషి నీచమైన విషయాలు చేస్తూ అవకాశాలను వినియోగించుకుంటూ అనగా ఆటలు స్థలానికి వెళ్లి ఆటలాడుతూ, దూరదర్శినిని తిలకిస్తూ, స్త్రీల వెంబడి తిరుగుతూ, ఇంకొక స్త్రీని మోహిస్తూ ఆమె గురుతు కోసం ఇక్కడకు వచ్చానని చెప్పుకొంటూ ఉన్న వ్యక్తి తన గృహమును మరియు తన జీవితాన్ని ఎలా క్రమములో పెట్టుకొనగలడు? ఆయన యొక్క హృదయము సరిగ్గా లేదు!

కావున మొట్టమొదటగా నీ జీవితాన్ని క్రమములో పెట్టుకో; పిమ్మట నీ గృహాన్ని క్రమములో పెట్టుకో ఒకవేళ నీవు దేవుని సేవకునివైతే నీ సంఘమును క్రమములో పెట్టుకొనుట ప్రారంభించు! అదియే ఈ సంఘమును క్రమములో పెట్టినది అది దేవుని యొక్క వాగ్దానము. అదియే బేతేలు సంఘమును, సెయింట్ విన్‌సెంట్ సంఘమును మరియు గయానా సంఘమును క్రమములో పెట్టినది. ఆ వాగ్దానమే ఇప్పుడు విదేశాలలో ఉన్న సంఘాలను కూడా క్రమములో పెట్టుచున్నది. వారు దేవుని వాగ్దానము విన్నారు. మన సంఘములు మరియు గృహములు క్రమములో ఉండాలని మనకెన్నడూ తెలియదు. అయితే ఇప్పుడది క్రమములో ఉండాలి. మన గమ్యం పరిశుద్ధాత్మ.

సంఘమును క్రమములో పెట్టుకొనండి! భారతదేశంలో ఉన్న మీరు, ఆఫ్రికాలో ఉన్న మీరు మీ సంఘాలను క్రమములో పెట్టుకొనండి. నా భావమేమనగా మీరు దూరదర్శిని చూస్తూ ఉండగా మరియు మీరు ఆ వాగ్దానమును పొందుకొనలేరు. వారు ఆటలాడు స్థలములో ఉంటుండగా వాగ్దానము పొందుకొనలేరు. సహో॥ బ్రాన్‌హాం గారి యొక్క ABC వర్తమానము వద్దకు మరలండి. ఆ యొక్క Golden Nuggets పుస్తకము మీద బాగా నేర్చండి. పిమ్మట సంఘముల నుండి ఆ యొక్క ప్రాచీన లోకపు ఆత్మను తరిమివేయండి! అవును, సొదొమ గొమొఱ్ఱాలను సంఘములోనుండి బయటకు తరిమివేయండి. అట్టి సమయములో మీరు ఒకవేళ వందమంది మాత్రమే మిగిలిపోవచ్చు లేదా యాభైమంది మాత్రమే మిగిలిపోవచ్చు అయితే ఆ యొక్క యాభైమంది కొరకు మాత్రమే ఆ యొక్క గురుతు వస్తుంది. ఓ, ప్రభువుకి స్తోత్రములు!

ఆ యొక్క క్రమమునే "దైవజనుడు" ఇచ్చట పెట్టియున్నాడు. స్నేహితుడా, అతడు కోడిపిల్లలను పోషించే బోధకుడు కాదు. ఆయన అచ్చటికి కూడా వచ్చియున్నాడు. నీ యొక్క కంటిలోనికి నేరుగా చూచి నీ పేరును పిలిచి నీ పాపాన్ని బయలుపరిచేవాడు. ఎవరు విడిచిపెట్టాలనుకుంటున్నారో విడిచిపోనివ్వండి! ఆయన చెప్పినదేమనగా, "నేను 100 మంది వేషధారులను నా పరిచర్యలో కలిగి ఉండుట కంటే ఐదుగురిని మాత్రమే కలిగి, బోధించి పరిశుద్ధాత్మ కుమ్మరింపును పొందుకుంటాను!" నేను కూడా అదే విషయమును నమ్ముచున్నాను.

ఆయన ధైర్యవంతులైన సహోదరులను ఉత్పత్తిచేశాడు. అతడు సేవకులను కూడా అదే విధముగా ఉత్పత్తి చేశాడు. ఆయన అదేరకమైన కోరిక గల, అదేరకమైన ధైర్యము గల ప్రజలను ఉత్పత్తి చేశాడు. ఎందుకనగా అది వాక్యమైయున్నది. చూచారా. ఈ యొక్క దేవుని వాగ్దానమును అనేకమైన విషయములను మార్చినది.

అచ్చట గల సేవకులారా స్త్రీలు సరిగ్గా వస్త్రములను వేసుకునేటట్లు బోధించండి! వారు సరిగ్గా వస్త్రములు ధరించకన్నా మరియు సరిగ్గా జీవించకన్నా వారికొరకు మీరు గురుతును తీసుకొనిరాలేరు. దేవుని వాక్యముతో ప్రతీ ఒక్క పెద్ద నోరు

గలిగిన స్త్రీ యొక్క నాలుకలను కత్తిరించండి! దేవుని గృహములో గల చాడీలు చెప్పుకొనువారిని కట్టడి చేయండి! సంఘములో అందరి విశ్వాసుల కన్నా తాను గొప్పవ్యక్తని భావించే కాపరి యొక్క భార్యను కట్టడి చేయండి. ఆ స్త్రీని నెమ్మదించండి! అవును, మనము గురుతు కొరకు సిద్ధమగుచున్నాము. నేను ఈ యొక్క కుమ్మరింపును నమ్ముచున్నాను అని కేవలం చెప్పవద్దు, నేను ఈ యొక్క EODH ను నమ్ముచున్నాను అని కేవలం చెప్పవద్దు, **మీరు మీ యొక్క సంఘమును క్రమములో పెట్టవలసియున్నారు.**

స్త్రీలు ధరించు బిగుతు వస్త్రములను ఖండించండి. ఆఫ్రికా దేశము నుండి మీరు నాకు పంపించిన స్త్రీల యొక్క దుస్తులు వారు వంగినపుడు చాలా బిగుతుగా ఉన్నవి మరియు వారి యొక్క శరీరము కూడా వాటి ద్వారా ప్రదర్శింపబడుచున్నది. కావున ఆ యొక్క దుస్తులు అనేవి ఎంతో వికారముగా ఉన్నవి! అవి నాకు అవమానముగా ఉన్నవి మా సహోదరీలు GCC మరియు బేతేలులో ఎలా దుస్తులు ధరిస్తున్నారో చూసిన పిమ్మట, అవి అవమానముగా కనిపిస్తున్నవి. వీరి యొక్క చిత్రమును నేను పుస్తకములో ఉంచితిని ఎందుకనగా ఒక క్రైస్తవ స్త్రీలు ఎలా వస్త్రములు ధరించాలో మిగతా వారు అర్థము చేసుకొనవలెనని నేను ఫొటోలు ముద్రించితిని. స్త్రీలు సరిగ్గా దుస్తులు ధరించేటట్లుగా చేయండి. అప్పుడు మనము గురుతును పొందుకొనెదము. ఆ యొక్క టి.వి. ని బయటకు తన్నివేయండి అప్పుడు గురుతును మనము పొందుకొనగలము. ప్రజలను ఆటలాడు స్థలము నుండి లాగివేయండి, అప్పుడు మనము గురుతును పొందుకొనెదము. అవునండీ! మీ గృహమును క్రమములో పెట్టండి, మీ సంఘమును క్రమములో పెట్టండి మరియు అప్పుడు మనము గురుతును పొందుకొనెదము. నా సహోదరుడా, నీ యొక్క హృదయపు స్థితి సరిగ్గా ఉండవలసియున్నది. మేడగదిలో ఉన్నవారి యొక్క హృదయాల స్థితి, అవును, మనము విషయములను శుభ్రపరచవలసియున్నది. ఎందుకనగా దేవుడు కూడా మొట్టమొదటగా పరిశుద్ధ వర్తమానమును పంపించాడు. సహో॥ బ్రాన్‌హాం గారి ద్వారా పరిశుద్ధ వర్తమానమును కుమ్మరింపు పంపించుటకు ముందుగానే పంపించాడు.

పరిశుద్ధ వర్తమాన ప్రమాణముల అనేవి మా యొక్క EODH ఆరవ పుస్తకములో నమోదుచేయబడినవి. అయితే ఇవి సర్వ ప్రపంచ వ్యాప్తముగా గొప్ప సంచలనం రేకెత్తించినవి. విశ్వాసులు టి.వి. చూడగూడదని, ఎత్తుమడాల చెప్పులు వేయకూడదని, జుత్తు కత్తిరించుకోకూడదని చెప్పినపుడు వారిలో కొంతమంది గట్టిగా అరచి ప్రవక్త అవన్నియూ చెప్పాడా అయితే మేమవన్నియూ చేస్తున్నాము కావున ఇప్పుడు మేము వాటికి మారుమనస్సు పొందుచున్నాము! (నా దేవా! దేవుడు కొన్ని విషయములను అలా చేయగలడు).

ఎంతమందైతే అడుగుట, వెదకుట మరియు తట్టుట అనే వాటిని అన్వయించుకున్నారో వారంతా మేడగదిలోనికి వెళ్లాలి. యేసు ఏదైతే చెప్పియున్నాడో దానినే వారు అన్వయించారు. కొర్నేలి యొక్క గృహములో కూడా వారు దానిని అన్వయించారు. ఆయన దానిని పొందుకొన్నాడు. పిమ్మట ఎఫెసులో కూడా వారు దానిని అన్వయించినపుడు, వారు దానిని పొందుకున్నారు. నేను మీకు చెప్పియున్నదేమనగా, మనము కూడా దానిని అన్వయించుకొనినచో మనము కూడా దానిని పొందుకుంటాము! మీరు దానిని భారతదేశంలో అన్వయించినచో, మీరు దానిని పొందుకుంటారు! మీరు దానిని చైనాలో కూడా అన్వయించినచో, మీరు దానిని పొందుకొంటారు! మీరు దానిని ఇండోనేషియా దేశంలో కూడా అన్వయించినచో, మీరు దానిని పొందుకొంటారు!

## కొర్నేలీ & అన్యులు గురుతును పొందుకున్నచో-మనమును పొందుకొనగలము

కొర్నేలీ అనే ఆ గొప్ప వ్యక్తి వైపు చూడండి. అతని యొక్క హృదయపు స్థితి మంచిది; ఆయన అన్యుడైనప్పటికీ ఒక నీతిమంతుడు. ప్రభువు ఆయనకు పేతురును కలుసుకొనుటకు దర్శనమునిచ్చాడు. పిమ్మట అచ్చటికి పేతురు వెళ్లాడు అయితే అచ్చట ప్రజల హృదయాలు అప్పుడు సరిచేయబడినవి. దేనినో ఒకదానిని పొందుకొనుటకు వారు ఆతురతను కలిగియున్నారు. కొర్నేలీ వారికి చెప్పిన ఆ యొక్క అద్భుతాలు చేసే మనిషి రాగానే వారు చూచారు. పేతురు అచ్చట గల ముంగిలిలోనికి రాగానే పరలోకం నుంచి ఒక దూత వచ్చినట్లుగా ప్రజలంతా ఎలా చూచారో ఊహించుకొనండి. వారంతా రోమీయులు గనుక ఆ మనిషిని దేవునిగా చేయటం వారికి కొత్తేమీ కాదు. ఆయన అచ్చట అలా నడుస్తూ ఉండగా ప్రతీ ఒక్కరి యొక్క ఆరాటము పెరగటం ప్రారంభించింది.

అప్పుడు ఆయన యేసుక్రీస్తును గూర్చిన జీవ వాక్యములు మాట్లాడుట ప్రారంభించాడు. బహుశా ఆయన బాప్తిస్మమిచ్చు యోహాను నుండి ప్రారంభించి దేవుని నుండి పంపబడిన ఒక మనుష్యుడున్నాడు, అతని తరువాత మెస్సియా వచ్చాడు, ఆ మెస్సియా కల్వరికి వెళ్లి, చనిపోయి, తిరిగి లేచాడు! మొదలగు విషయాలు బోధించి ఉంటాడు. ప్రజలు నమ్మడం ప్రారంభించారు. పిమ్మట ఆయన ఆనాటి పెంతెకోస్తు దినాన వచ్చిన పరిశుద్ధాత్మ కుమ్మరింపును గూర్చి మాట్లాడి యుంటాడు. పిమ్మట ఆయన ఇలా చెప్పి ఉంటాడు, "ఈ వాగ్దానం మీకును మరియు మీ పిల్లలకును మరియు దేవుడు దానిని నాకు చూపించియున్నాడు".

వారు ఆయన మాటలను విశ్వసించారు. పిమ్మట దేవుని వాగ్దానమును పొందుకొనుటకు కుతూహలపడ్డారు. పేతురు ఇంకా ఆ మాటలు వారితో మాటలాడుచుండగానే, పరిశుద్ధాత్మ వారిమీదికి దిగి వచ్చినది! ప్రారంభములో ఎలా జరిగినదో అచ్చట మరలా అలాగే జరిగినది. కావున పరలోకం నుంచి ఒక పెద్ద ధ్వని వచ్చి అగ్ని స్థంభము వారికి కనిపించి, విభాగింపబడి ప్రజలందరి మీదకి రాలింది. ఆ యొక్క ప్రాచీన సనాతన అన్యులు సువార్తను మొట్టమొదటి సారిగా విన్నారు, అంగీకరించారు, అర్పించుకున్నారు, రోధించారు, అడిగారు, ఆత్మలో తట్టారు మరియు ఆత్మలో వెదికారు, వారు పొందుకొనే వరకూ అలా చేశారు. వారు వెంటనే పొందుకున్నారు. నీటి బాప్తిస్మము పొందుటకు ముందుగానే వారు పరిశుద్ధాత్మ బాప్తిస్మము పొందుకున్నారు! అది ఒక గొప్ప అద్భుతము కాదా? వారి హృదయములను సిద్ధము చేసుకొనుటకు వారు కేవలం మూడు నుండి నాలుగు దినాలు మాత్రమే ఉన్నది. నా సహోదరుడా, నేను చెప్పుచున్నదేమనగా, వారు దానిని పొందుకొనగలిగినచో మనమునూ పొందుకొనగలము! మనము దాని కొరకు ఎంత కాలము నుండి ఎదుచూస్తున్నాము. మరియు (నీటి బాప్తిస్మము) లేకుండగానే వారు ఆ యొక్క పరిశుద్ధాత్మ కుమ్మరింపును పొందుకొనగల్గినపుడు, మనము కూడా పొందుకొనగలము. నా సహోదరుడా, వారు లోపాలతో ఉన్నారు. అపజయాలతో వున్నారు; ప్రభువు వారిని అచ్చటే క్షమించియున్నాడు. కావున వారు పరిశుద్ధాత్మ కుమ్మరింపును పొందుకొనియున్నారు. అట్టిది మరలా జరగబోవుచున్నదని నేను నమ్ముచున్నాను.

అవును, ఈ యొక్క అడుగుట, తట్టుట మరియు వెదకుట అనేది పరిశుద్ధాత్మ కుమ్మరింపుకు సంబంధం కలిగివున్నది. నేను మీకు ఇప్పుడు ఆ లేఖనాలను చూపిస్తాను.

ఎంతమందైతే అడుగుట, వెదకుట, తట్టుట అనే దానికి అవిధేయులౌతారో, వారంతా దానిని పొందుకొనుటలో విఫలమౌతారు. ఆ యొక్క ప్రభువు నేర్పిన ప్రార్థనను వినని ఒక వ్యక్తి ఎవరనగా యూదా ఇస్కరియోతు. ఆ యొక్క గొప్ప పరిశుద్ధాత్మ కుమ్మరింపును పొందుకొనుటకు తనకి గొప్ప సదవకాశం కలిగినప్పటికీ అతడు దానిని పోగొట్టుకున్నాడు.

మనం ఇప్పుడు ఒక ఉపమానంలో విన్నాం, అదేమనగా పెండ్లి వస్త్రములు లేక లోనికి వచ్చిన ఒక వ్యక్తిని గూర్చి. ఆ యొక్క పెండ్లి వస్త్రాలు అనేవి ఆ వ్యక్తి ధరించుకోవలసిన పరిశుద్ధాత్మ కుమ్మరింపు అని అర్థం. ఆయన తన యొక్క స్వంత అనువాదం ద్వారా లోనికి వచ్చుటకు ప్రయత్నించాడు. అప్పుడు ప్రభువు అతనిని అడిగాడు,

***మత్తయి 22:12-13 "...స్నేహితుడా, పెండ్లి వస్త్రము లేక ఇక్కడకేలాగు వచ్చితివని అడుగగా, వాడు మౌనియై వుండెను. అంతట రాజు వీని కాళ్లు చేతులు కట్టి వెలుపటి చీకటిలోనికి త్రోసివేయుడి; అక్కడ ఏడ్పును, పండ్లు కొరుకుటయు ఉండునని పరిచారకులతో చెప్పెను".***

ఆ వ్యక్తి వెలను చెల్లించాలని కోరుకొనలేదు. అతడు కాపరిని కోరుకొనలేదు. అతడు వాక్యం క్రింద కూర్చోవడానికి ఇష్టపడలేదు. దేవుడు తన ప్రవక్త ద్వారా, EODH ద్వారా మరియు మనము ఇచ్చట స్థాపిస్తున్న విషయాల పట్ల, అతడు శ్రద్ధచూపలేదు. అతడు ఎత్తబాటులోనికి వెళ్లుటకు ఎంతో మంచివాడని తలంచాడు. అయితే ప్రభువు వానిని పట్టుకున్నాడు, "ఇప్పుడు నిన్ను, నీవు శ్రమలకాలం గుండా పంపిస్తాను, యూదా ఇస్కరియోతు వలె" అతడు గురుతుకు దగ్గర వరకు వచ్చాడు. అయితే ఇచ్చట నేను చెప్పుచున్నటువంటి, అడుగుడి, వెదకుడి, తట్టుడి అనే దానిని అతడు అన్వయించుకోలేదు. మరియు ఈ విషయమును అతడు తన ఆలోచనలకు కేంద్రంగా చేసుకోలేదు.

భారతదేశములోనూ, ఆఫ్రికాలోనూ వున్న వారలారా నేను చెప్పుచున్నది వినండి. ఈ వర్తమానమును నేడు రెండు గుంపులు వెంబడిస్తున్నవి. ఒక గుంపుయేమో రాబోవుచున్న పరిశుద్ధాత్మ కుమ్మరింపును గూర్చి చాలా ఆతురత కలిగివున్నది, మరియొక గుంపు భావిస్తున్నదేమనగా వారు ఇదివరకే సరిగ్గాయున్నారు, సిద్ధమైపోయారు మరియు ఎత్తబాటుకు వెళ్లిపోతారు అని. మరియు వారున్న అట్టి స్థితిలోనే వారు ఎత్తబాటులోనికి వెళ్లిపోతామని భావిస్తున్నారు. వారినే మనం బుద్ధిలేని కన్యక అని పిలువవచ్చును. బుద్ధిలేని కన్యక చివరి ఘడియ వరకు తలస్తున్నదేమనగా, వారు ఇదివరకే సిద్ధపడియున్నామని.

అయితే మరియొక గుంపు వున్నది. వారు ఇంకా దాని కొరకు సిద్ధపడలేదు అని తలస్తున్నారు. మరియు ఆమె ఆతురత మరియు వ్యాకులత దానికొరకు కలిగియున్నది. వారే బుద్ధిగల కన్యక.

నేడు ఈ వర్తమానమును వెంబడించు రెండు ప్రధాన గుంపుల ప్రజలున్నారు: ఒకరేమో పరిశుద్ధాత్మ కుమ్మరింపు కొరకు వున్న ప్రజలు; మరియొకరేమో దానిని తృణీకరిస్తున్నారు! దేవుని వాగ్దానమును అభినందించు ప్రజలము మనము, మరియు దానిని చూచుటకు ఉత్సాహంతో వున్నాము. మనము ఆ యొక్క గొప్ప బుద్ధిగల కన్యక గుంపునకు చెందినవారమని, మనము నమ్ముచున్నాము, కావున మనమే ఈ యొక్క ఘడియకు సూచించిన వాగ్దానమును పొందుకుంటాము.

ఇప్పుడు మీలో ఎంతమందైతే, దానికొరకు వ్యాకులత కలిగిలేరో, ఆ వాగ్దాన విలువను మీకు చూపించమని ప్రభువును అడుగుడి, అప్పుడు, దానిని గూర్చిన ఆసక్తిని దేవుడు మీకు పెడతాడు. దేవుని గృహంలోనికి రండి; ధ్యానించండి; ప్రార్థించండి, నేను మీకు చెప్పిన రీతిగా వెదకండి మరియు ఆయనను అడుగుట మర్చిపోవద్దు. అతని యొక్క చెవులు పుండు పడేటట్లుగా అరవండి, అతని చెవులు పుండు పడినచో ఆయన ఇలా చెప్పుచున్నాడు,

***యెషయా 59:1, "రక్షింపనేరకయుండునట్లు యెహోవా హస్తము కురుచకాలేదు, విననేరక యుండునట్లు ఆయన చెవులు మందము కాలేదు".***

నీవు ఎంతగా ఆయనను అడుగుచున్నావో అనేది మాత్రం కాదు. ప్రార్థించు మీరంతా, ఆయనను కలవరపరచాలి. మీరు ఆయనను కలవరపరచాలని ప్రభువు మీ నుండి కోరుచున్నాడు. మీరు ప్రతీ రోజూ, "ప్రభువా, నేను స్వస్థత కొరకు ఎదురుచూస్తున్నాను". అని మీరు ఆయనకు చెప్పవలెనని ఆయన మీ నుండి కోరుచున్నాడు. "ఓ, ప్రభువా, నేను మరింతగా అనారోగంతో బాధపడుచున్నాను, అయితే నేనింకా ఎదురుచూస్తున్నాను!" ఆ యొక్క సురోఫినికయ స్త్రీ వలే మీరు ప్రవర్తించండి. దానికొరకు మీరు దీనముగా వుండండి, నేను అలసిపోయాను! అవును సోదరుడా 'మఫీ', ప్రభువా, నేను కొద్దిగా అలసిపోయాను అని చెప్పండి, నా యొక్క గొంతు కూడా బాగా అలసిపోయినది ప్రభువా. అవును, మనకు గురుతు కావాలి! ఓ సంఘమా, మీరు ప్రభువుని కలవరపెట్టండి.

మేము మీ మీద ఆనుకొనియున్నాము. స్నేహితులారా, న్యూ ఇంగ్లాండులో రాబోయే ఈ ఉజ్జీవం కొరకు సర్వ ప్రపంచం ఎదురుచూస్తున్నది. ఈ దేశములో గల తూర్పు ప్రాంతమున రాబోవు కుమ్మరింపును గూర్చి ప్రపంచం ఎదురుచూస్తున్నది. మనం దాని విషయంలో చాలా పని కలిగివుందాం. దేవుని వాగ్దానం కొరకు మనం చింత కలిగి ఉందాము. ఆమేన్.

-క్రీస్తునందు మీ దీనదాసుడు- **డాల్టన్ బ్రూస్**

***Pastor: Dalton Bruce***
**Bethel (The house of God)**
**Calcutta Road No.2, P.O.Box: 238,**
**Freeport, Trinidad, West Indies.**
**Fax: 18686360454/ Tel: +18686793281**
**e-mail: mountainspring_@hotmail.com**
**website: www.bethelthehouseofgod.net**

*****************************************

✶ ***తెలుగులోనికి తర్జుమా చేసినవారు :***

**పాస్టర్: డి. జాషువా ఎబినేజర్**

**ప్రభువైన యేసుక్రీస్తు సంఘం. పాతబొబ్బిలి (PO)**

**విజయనగరం ( జిల్లా), Pin: 535 573**

**Cell : 9848229505 / 9494238357**